తెలుగు సామెతలు మరియు జాతీయములు

తెలుగు సామెతలు

—♦ అ ♦—

అంకపొంకాలు లేనిది శివలింగం

అంకెకు రాని ఆలిని ఆరుగురు బిడ్డల తల్లయినా విడవాలి

అంకెకు రాని ఆలి - కీలెడలిన కాలు

అంగటి వీధిలో అబ్బా అంటే, ఎవరికి పుట్టావురా కొడకా అన్నట్లు

అంగట్లో అన్నీ వున్నాయి అల్లుని నోట్లో శని

అంగట్లో అరువు - తల మీద బరువు

అంగట్లో అష్ట భాగ్యం - అల్లుని నోట్లో అష్ట దరిద్రం

అంగట్లో ఎక్కువైతే ముంగిట్లో కొస్తుంది

అంగడి అమ్మి గొంగళి కొన్నట్లు

అంగడి బియ్యం - తంగేటి కట్టెలు

అంగరక్ష లెన్నివున్నా శ్రీరామరక్ష వుండాలి

అంగిట బెల్లం - ఆత్మలో విషం

అంగిట విషం - మున్నాలిక తియ్యదనం

అంచుడాబేగానీ పంచడాబు లేదన్నట్లు

అంటనప్పుడు ఆముదం రాసుకున్నా అంటదు

అంటుకోను ఆముదం లేకుంటే మీసాలకు సంపెంగ నూనెట

అంటే ఆరడి - అనకుంటే అలుసు

అండలుంటే కొండలు దాటవచ్చు

అండలేని వూళ్ళో వుండ దోషం - ఆశలేని పుట్టింట అడగ దోషం

అండ వున్నవానిదే అందలం

అంత వురిమీ యింతేనా కురిసేది!

అంతకు తగిన గంత, గంతకు తగిన బొంత

అంతనాడు లేదు ఇంతనాడు లేదు సంతనాడు పెట్టింది ముంతంత కొప్పు

అంత నీతే వుంటే ఇంత సంతెందుకు?

అంత పెద్ద పుస్తకం చంకలో వుంది పంచాంగం చెప్పలేవా?

అంతా తెలిసినవాడూ లేడు, ఏమీ తెలియనివాడూ లేడు

అంతా బాపలే, మరి కోడిపెట్ట ఏమైనట్లు?

అంతా మావాళ్ళేగానీ అన్నానికి రమ్మనే వాళ్ళు లేరు

అంత్య నిష్ఠూరం కన్న ఆది నిష్ఠూరం మేలు

అందం చందం నావంతు - ముద్దూ మురిపెం నీవంతు అన్నదట

అందం చందం లేని మొగుడు మంచం నిండా వున్నట్లు

అందని ద్రాక్షపండ్లు పుల్లన
అందముంటే సరా! అదృష్టముండొద్దూ!
అందని మ్రానిపండ్లకు అఱ్ఱులు చాచినట్లు
అందరి కాళ్ళకు మ్రొక్కినా అత్తగారింటికి పోకతప్పదు
అందరికీ శకునం చెప్పే బల్లి తాను బోయి కుడితి తొట్లో పడ్డట్లు
అందరికీ అన్నం పెట్టే వాడు రైతే
అందరికీ నేను లోకువ నాకు నంబి లోకువ
అందరినీ మెప్పించడం అలవి గాని పని
అందరూ అందల మెక్కేవారే, మోసే వారెవరు?
అందరూ ఒక ఎత్తు - అగస్త్యుడు ఒక్కడూ ఒక ఎత్తు
అందరూ శ్రీవైష్ణవులే బుట్టెడు రొయ్యలు ఎగిరిపోయినాయ్
అందానికి పెట్టిన సొమ్ము ఆపదకు అడ్డం వస్తుంది
అందాల గంధాలు, అధరాల మధువులు కౌగిలింతల పాలన్నట్లు
అందాల విందులు, అధరాల మధువులు నీకే అన్నదట
అందాలు నావి - సంబరాలు నీవి అందిట
అందితే జుట్టు అందకపోతే కాళ్ళు
అందితే తియ్యన అందకుంటే పుల్లన
అందీ అందని పరువాలు ఉసికొలిపే కాముని కవ్వింతలు
అంధునికి అద్దం చూపినట్లు
అంబటిలోకి ఉప్పే లేకుంటే పిండి వంటల మీదకు పోయిందట మనసు
అంబలా అంటే ముఖాలే చెప్తాయి అన్నట్లు
అంబలి త్రాగేవాడికి మీసాలెత్తే వాడొకడా?
అంభంలో కుంభం ఆదివారంలో సోమవారం అన్నట్లు
"అ - ఆ" లు రావు గానీ అగ్రతాంబూలం కావాలట
అకట వికటపు రాజుకు అవివేకపు ప్రధాని, చాదస్తపు పరివారము
అక్క ఆరాటమే గానీ బావ బ్రతకడన్నట్లు
అక్క కాపురం అడగక్కర లేదు - చెల్లెలి కాపురం చెప్పక్కర లేదు
అక్కచెల్లెళ్ళకు అన్నం పెట్టి లెక్క వ్రాసినట్లు
అక్క పగ, బావ మంచి
అక్క మనదైతే బావ మన వాడవుతాడా?
అక్క మొగుడు కుక్క
అక్కర వున్నంతవరకూ ఆదినారాయణ - అక్కఱ తీరిన తర్వాత గూదనారాయణ
అక్కరకురాని చుట్ట మెందుకు?

అక్కరకు వచ్చినవాడే మనవాడు

అక్కర తీరితే అల్లుడు అశుద్ధంతో సమానమన్నట్లు

అక్కరకు రానిది అవనిలో లేదు

అగడ్తలో పడ్డ కప్పకు అదే వైకుంఠం

అగసాలిని, వెలయాలిని నమ్మరాదు

అగసాలి పొందు, వెలమల చెలిమి నమ్మరాదు

అగ్గి చూపితే వెన్న అడక్కుండా కరుగుతుంది

అగ్గిమీద గుగ్గిలం లాగా

అగ్గువ అయితే అంగడికి వస్తుంది

అగ్గువ కొననీయదు ప్రియం అమ్మనీయదు

అగ్నికి వాయువు తోడైనట్లు

అగ్నిచెంత వెన్న ఎంత తడవాగో ఆడవారి కోపము అంత తడవాగు

అగ్నిదేవుడు చలికాలంలో చిన్నవాడు ఎండాకాలంలో ఎదిగినవాడు

అగ్నిలో ఆజ్యం పోసినట్లు

అగ్నిలో మిడత పడ్డట్లు

అగ్నిశేషం, ఋణశేషం, శత్రుశేషం ఉంచరాదు

అగ్రహారం పోతే పోయింది గానీ చట్టం మొత్తం తెలిసింది

అచ్చట్లు - ముచ్చట్లు - ఎదనిండా వెన్నెల్లు అన్నట్టు

అచ్చట్లు, ముచ్చట్లు దుప్పట్ల ముసుగులో అన్నదట

అచ్చమ్మ పెళ్ళిలో బుచ్చమ్మ శోభనం అన్నట్లు

అచ్చివచ్చిన భూమి అడుగైనా చాలు

అచ్చివచ్చే కాలానికి నడిచివచ్చే కొడుకు

అచ్చు పోసిన ఆఁబోతువలె

అజీర్ణానికి లంఖణం మందు

అట్టైతే కందిపప్పు - యిట్టైతే పెసరపప్పు

అట్టైతే వైద్యకట్నం - యిట్టైతే వైతరిణీ గోదానం

అట్టే చూస్తే అయ్యవారు కోతిలా కనబడతారు

అట్లు వండినమ్మకు ఆరుగురు అమర్చాలి

అట్లు వండే అత్తకు అరవైఆరు ఎత్తులు పెట్టినట్లు

అడకత్తెరలో పోకచెక్కవలె

అడక్కుండా చెప్పులిచ్చాడు అడిగితే గుర్రం యిస్తాడన్నట్లు

అడక్కుంటే జోలె అడుక్కుపోతోంది

అడగనిదే అమ్మయినా పెట్టదు

అడవి ఉసిరికాయకు, సముద్రపు ఉప్పుకు జత కలసినట్లు
అడవి పత్రి - వాన నీరు
అడవి గాచిన వెన్నెల - ముదిమిన చేసిన పెళ్ళి ఒక్కటే
అడవిలో తిని ఆకుతో తుడుచుకున్నట్లు
అడిగిందే పాపం - అనుగ్రహించటం తన స్వభావం అన్నట్లు
అడిగింది రొట్టె - యిచ్చింది రాయి
అడిగితే చిరాకు - అడగకపోతే పరాకు
అడిగేటంత అన్యాయానికి లోబడతానా?
అడిగేవాడికి చెప్పేవాడు లోకువ
అడవిలో పడ్డట్లుగా
అడుక్కుతినేవాడికి ఆలయ్యేకంటే ధనవంతుడికి దాసి అయ్యేది మేలు
అడుక్కుతినేవాడికి అరవై ఆరు కూరలు
అడుక్కుతినేవాడికి అరవై వూళ్ళు
అడుక్కోవటానికి ఈ గడప కాకపోతే యింకో గడప
అడుగు తప్పితే పిడుగు తప్పుతుంది
అడుగు దాటితే అక్కర దాటుతుంది
అడుగున ఎరువుకొద్దీ పైన పంట బంగారం
అడుగు పెట్టగానే పిడుగు పడ్డట్లు
అడుసు త్రొక్కనేల - కాలుకడగనేల?
అడ్డాలనాడు బిడ్డలు గానీ గడ్డాలనాడు బిడ్డలా?
అడ్డం దిడ్డం తిరిగే తెడ్డుకు రుచేం తెలుసు?
అడ్డెడు తినేవాడికి ఆలెందుకు? యిద్దుము మోసేవానికి ఎద్దెందుకు?
అడ్డెడు వడ్ల ఆశకు పోతే తూమెడు వడ్లు గొడ్డు తినిపోయిందిట
అడ్డేటు మీద గుడ్డేటు
అతడెంత ఘనుడైనా అడుగక తప్పదు
అతనికంటే ఘనుడు ఆచంట మల్లన్న
అత్యాశ నిత్య దరిద్రం
అతికించిన కోరమీసం ఎంతసేపు నిలుస్తుంది?
అతి చేస్తే మతి చెడుతుంది
అతితెలివికి ఆకలెక్కువ
అతితెలివికి మగబుద్ధి అన్నట్లు
అతిరహస్యం బట్టబయలు
అతివినయం ధూర్త లక్షణం

అతివృష్టి - అనావృష్టి
అతివృష్టయినా అనావృష్టయినా ఆకలిబాధ తప్పదు
అతి సర్వత్ర వర్జయేత్
అతి సుకుమారం - కటిక దరిద్రం
అతుకుల కాపురం - చితుకుల మంట
అతుకుల బొంత - గతుకుల బాట
అత్త అడుక్కొని తింటుంటే అల్లునికి మనుగుడుపా?
అత్త అప్పుతీరే - అల్లునికి భ్రమతీరే
అత్త కాలము కొన్నాళ్ళు - కోడలి కాలము కొన్నాళ్ళు
అత్తకు అల్లుడాశ - అల్లుడికి అత్తాశ
అత్తకు మంచి లేదు - చింతకు పచ్చి లేదు
అత్తకు మొగుడు అల్లుడు
అత్తకు లేక చస్తుంటే అల్లుడు వచ్చి దీపావళి పండగన్నాడట
అత్త కొట్టిన కుండ అడుగోటికుండ, కోడలు కొట్టిన కుండ క్రొత్తకుండ
అత్త చేసిన పనికి ఆరళ్ళు లేవు
అత్తను ఉంచుకున్నవాడు ఆయుష్మంతుడు
అత్తను కొట్టి అటకెక్కింది - మొగుణ్ణి కొట్టి మొగసాల కెక్కింది
అత్త పెట్టే ఆరళ్ళు కనబడతాయిగానీ, కోడలి కొంటె పనులు కనబడవు
అత్త పేరు పెట్టి కూతుర్ని కొట్టినట్లు
అత్త మంచీలేదు - వేప తీపీలేదు
అత్త మీద కోపం దుత్త మీద చూపినట్లు
అత్తముండ కన్న ఉత్తముండ మేలు
అత్త మెత్తన, కత్తి మెత్తన ఉండవు
అత్త రంకుకు పోతూ కోడలికి బుద్ధి చెప్పిందట
అత్త లేని కోడలుత్తమురాలు - కోడలు లేనత్త గుణవంతురాలు
అత్తవల్ల దొంగతనము, మొగుడి వల్ల రంకుతనం నేర్చుకున్నట్లు
అత్తవారింటి అల్లుణ్ణీ ఆముదాల చేలో ఆబోతునూ చూడాలి
అత్తవారింటి ఐశ్వర్యంకన్న పుట్టింటి గంజి మేలు
అత్తవారింటి లేమి అల్లుడెరుగు
అత్తవారింటి సుఖం మోచేతి దెబ్బ వంటిది
అత్త సొమ్ము అల్లుడు దానం చేసినట్లు
అత్తా ఒకింటి కోడలే - మామా ఒకింటి అల్లుడే
అత్తా! నీ కొంగు తొలిగిందన్నా తప్పే, లేదన్నా తప్పే

అత్తింటి కాపురం కత్తి మీద సాములాంటిది
అతి తెలివి అరవై రకాలు
అతిథి కోసమే తిథులు వున్నట్లు
అదును లేని పైరు - ముదిమిలోని బిడ్డ ఒక్కటే
అదుగో అంటే ఆరునెలలు
అదుగో పులి అంటే యిదిగో తోక అన్నట్లు
అదును గాని పదును
అదును చూచి పొదలో చల్లినా పండుతుంది
అదునెరిగి సేద్యం, పదునెరిగి పైరు వేయాలి
అదుపుకురాని ఆలిని, అందిరాని చెప్పును విడవాలి
అదుపులేని గుర్రాలు అగడ్తలు దాటుతాయా?
అదృష్టం వుంటే పోయిందికూడా చేతికి వస్తుంది
అదృష్టం చెప్పిరాదు - దురదృష్టం చెప్పిపోదు
అదృష్టం పండితే ఆరు నూరవుతాయి
అదృష్టవంతుడ్ని చెరిపేవారూ, దురదృష్టవంతుడ్ని బాగుచేసేవారూ లేరు
అద్దం మీద అలిగి ముక్కు కోసుకున్నట్లు
అద్దం మీద ఆవగింజ పడ్డట్టు
అద్దంలో చూసుకుంటూ అందం అడిగినట్లు
అద్దంలోని మూట అందిరాదు
అద్దెకు వచ్చిన గుర్రాలు అగడ్తలు దాటుతాయా?
అధమునికి భార్య అయ్యేదానికన్నా బలవంతునికి బానిసయ్యేది మేలు
అధికారం ఆరుపాళ్ళు - అహంకారం అరవై పాళ్ళు
అధికారం బంగారు గొలుసుల పంజరం
అధికారాంతమునందు చూడవలె ఆ అయ్య సౌభాగ్యముల్
అధికారి మూరెడు - బంటు బారెడు
అధికాశ లోక దరిద్రం
అనంతయ్య చేతిమాత్ర వైకుంఠయాత్ర అన్నట్లు
అనగా అనగా రాగం - తినగా తినగా రోగం
అని అనిపించుకోవలెనా అత్తగారూ!
అనుకున్న పని అంగవస్త్రంలో అయినట్లు
అనుభవం ఒకరిది - ఆర్భాటం, ఆయాసం ఇంకొకరివి
అనుమానం ప్రాణ సంకటం / అనుమానం పెనుభూతం
అనుమానం ముందుపుట్టి ఆడది తర్వాత పుట్టింది

అనువు గాని చోట అధికుల మనరాదు
అనువుగాని చోట పుండు - అల్లుడి వైద్యం
అనూరాధ కార్తెలో అనాధ కర్రయినా ఈనుతుంది
అనూరాధకు తడిస్తే మనోరోగాలు పోతాయి
అనూరాధలో అడిగినంత పంట
అనూరాధలో తడిస్తే ఆడది మగాడౌతుంది
అన్నం అరిగిపోతుంది - ఆదరణ శాశ్వతంగా వుంటుంది
అన్నం కన్నా ఆదరణ ముఖ్యం
అన్నం వుడికిందో లేదో చూడాలంటే అంతా పట్టి చూడక్కరలేదు
అన్నం కోసం వచ్చి కంచం కోసం పోట్లాడుకున్నట్లు
అన్నం వండని ఆడదీ, మంచం నేయని మగవాడూ వుండడు
అన్నం తిన్నవాడూ, తన్నులు తిన్నవాడూ మరచిపోరు
అన్నం పెట్టిన చెయ్యిని నరికినట్లు
అన్నదమ్ముల పొత్తు చిన్నప్పుడు, అప్పచెల్లెళ్ళ పొత్తు పెద్దప్పుడు
అన్నదీక్షే కానీ అక్షర దీక్ష లేదు
అన్న ద్వేషం, బ్రహ్మ ద్వేషం పనికిరావు
అన్నప్రాశన నాడే ఆవకాయా?
అన్న వస్త్రాలకు పోతే ఉన్న వస్త్రం ఊడిపోయిందట
అన్నవారూ, పడినవారూ బాగున్నారు, మధ్యవారు పడిచచ్చారు
అన్నానికి పదును తప్పినా - భూమికి అదును తప్పినా పనికిరావు
అన్ని కార్తెలు తప్పినా హస్త కార్తె తప్పదు
అన్ని దానాలలో అన్నదానం మిన్న
అన్ని పైర్లకూ ఆషాఢం
అన్ని రోగాలకు వాతలు పెట్టే వైద్యుణ్ణి దూరంగావుంచాలి
అన్నీ అమర్చిన తర్వాత అత్తగారు వేలు పెట్టినట్లు
అన్నీ అయిన తర్వాత అగ్ని వైద్యం
అన్నీ వున్న విస్తరి అణిగి వుంటే ఏమీ లేని విస్తరి ఎగిరెగిరి పడిందిట
అన్నీ ఉన్నా అయిదవతనం లేదు
అన్నీతెలిసినవాడు అమావాస్యనాడు చస్తే ఏమీ తెలియనివాడు ఏకాదశినాడు చచ్చాడు
అన్నీ పండించిన రైతుకు అన్నమే కరువు
అన్నీ సాగితే రోగమంత సుఖం లేదు
అన్యాయపు వూరిలో ఆలూ మగలకే రంకు
అన్యాయపు సంపాదన ఆవిరై పోతుంది

అపనింద అవతలకిపోతే, నింద వచ్చి తలమిద పడిదట
అపుత్రుడికి గతి లేదు
అప్పచెల్లెలు బ్రతక గోరితే తోడికోడలు చావు కోరుతుంది
అప్ప సిరి చూసుకుని చెల్లెలు మడమలు విరగ త్రొక్కుకుందట
అప్పటి కోపం అన్యాయ మెరుగదు
అప్ప సంపాదించిన ఆస్థి మనుమడితో మట్టిపాలు
అప్పిచ్చే నాకొడుకుంటే దొంగతనం ఎందుకు?
అప్పు అదనుకు, ఆకటికీ రాదు
అప్పు ఆదా కాదు - వాపు బలుపూ కాదు
అప్పు ఆరు తెన్నులు - ముప్పు మూడు తెన్నులు
అప్పు యిచ్చి చూడు - పిల్ల నిచ్చి చూడు
అప్పు ఇచ్చినవాడు బాగు కోరితే తీసుకున్నవాడు చెడు కోరతాడు
అప్పు చేసి కొప్పు తీర్చినట్లు
అప్పు చేసి పప్పుకూడు
అప్పుడనే మాటను ఆర్నెల్లు ఆగి అనాలి
అప్పులున్నవాడి వెంట, చెప్పులున్నవాడి వెంట వెళ్ళరాదు
అప్పులెందుకు మిగిలాయిరా అంటే ఎగ్గొట్టటం చేతకాక అన్నాడట
అప్పు లేని గంజి గరిటడే చాలు
అప్పులేనిదే ఒక సంపద / ఐశ్వర్యం
అప్పులేని మనిషి - పిప్పిలేని పగడం ఉంటాయా?
అప్పు లేనివాడే అధిక బలుడు / పుణ్యాత్ముడు
అబద్ధం అంటే అతుకుల మాట
అబద్ధం చెబితే అన్నం పుట్టదు - నిజం చెబితే నీళ్ళు పుట్టవు
అబద్ధమాడితే గోడ కట్టినట్లుండాలి
అబద్ధానికి అంతు లేదు
అబద్ధాల మనిషికి అరవై నాలుగు అసత్య ప్రమాణాలు
అబద్ధాలాడితే ఆడపిల్లలు పుడతారట
అబ్బ నుయ్యి త్రవ్విస్తే అబ్బాయి పూడ్పించినట్లు
అబ్బాయి ఆర్భాటం, ఆయాసమే గానీ కడుపు పండేది లేదు
అబ్బలేని బిడ్డ - గట్టులేని చేను
అబ్బురాన బిడ్డ పుట్టింది - గడ్డపలుగు తేరా చెవులు కుడదాం అన్నట్లు
అభాగ్యునికి ఆకలెక్కువ - నిర్భాగ్యునికి నిద్రెక్కువ
అభ్యాసం కూసు విద్య

అభిరుచులా మస్తు - అంగస్తంభన నాస్తి
అమరితే ఆడది - అమరకుంటే గాడిద
అమావాస్యకు అట్లు - పున్నానికి బూరెలు
అమ్మ కడుపు చూస్తుంది - భార్య జేబు చూస్తుంది
అమ్మ కళ గుమ్మంలోనే తెలుస్తుంది
అమ్మకు నోటి వాడి - అయ్యకు చెయ్యి వాడి
అమ్మ గూటికి - అయ్య కాటికి
అమ్మ గృహ ప్రవేశం - అయ్య అగ్ని ప్రవేశం
అమ్మ దగ్గర క్రింద పడుకున్నా - అయ్య దగ్గర నేల పడుకున్నా ఒక్కటే
అమ్మ తాను పెట్టా పెట్టదు అడుక్కు తిననివ్వదన్నట్లు
అమ్మ దీవెన ఆకాశమంత - దేవుడి దీవెన దీపమంత
అమ్మన్న అమ్మకు మొగుడు - తిమ్మన్న తల్లికి మొగుడు
అమ్మ పుట్టిల్లు మేనమామ కెరుక
అమ్మ పుట్టిల్లు - మేనమామ దగ్గరా?
అమ్మ పెంచిన బిడ్డా? అయ్య పెంచిన బిడ్డా?
అమ్మ పెట్టేవి నాలుగూ పెడితే గానీ కుదరదు
అమ్మబోతే అడవి - కొనబోతే కొరివి
అమ్మ మంచిదే - తెడ్డే మంచిది కాదు
అమ్మవారి మొక్కు, ఆడబిడ్డ అప్పు తీరవు
అమ్మా నాన్నా ఆర్భాటమే కానీ నాకు చదువొస్తుందా?
అమ్మాయి పరువాలు అబ్బాయికి పండుగ అన్నట్లు
అమ్మాయి పుట్టిందంటే ఆయువు సగం క్రుంగిందన్నమాటే
అయ్యకు రెండు గుణాలే తక్కువ - తనకు తోచదు, చెబితే వినడు
అయ్యకు వణుకు ప్రాయం - అమ్మకు కులుకు ప్రాయం
అయ్యగారికి ఆరు ఎడ్లు, మూడు దొడ్లు
అయ్యగారు వచ్చేదాకా అమావాస్య ఆగుతుందా?
అయ్య దాసర్లకు పెడితే అమ్మ జంగాలకు పెట్టిందట
అయ్య దేశ సంచారం - అమ్మ గ్రామ సంచారం
అయ్య వాత పెట్టనూ బర్రె బ్రతుకనూనా?
అయ్యవా రంతంత - అయ్యవారి పెళ్ళాం ముంతంత
అయ్యవా రటికంత - అయ్యవారి పెళ్ళాం పుటికంత
అయ్యవారిని చేయబోతే కోతి అయినట్లు
అయ్యవారు తప్పులు చేసి దిద్దుకుంటుంటే, అమ్మగారు పారపోయనూ ఎత్తనూనట

అయ్యిందమ్మా పెళ్ళి అణిగిందమ్మా రంధి
అయితంపూడి ఉద్యోగం అయితే గియితే,
ఆరావుల పాడి చేస్తే గీస్తే పెరుగు,
పాలు మా వాళ్ళకి పోస్తావా? మీవాళ్ళకి పోస్తావా?
అంటూ పెళ్ళాన్నడిగాడట
అయితే అవతల ఒడ్డు లేకపోతే ఇవతల ఒడ్డు
అయితే ఆడబిడ్డ లేకపోతే మొగబిడ్డ
అయితే ఆదివారం లేకపోతే సోమవారం
అయితే అమీరు లేకపోతే ఫకీరు
అయిదవతనం లేని అందం అడుక్కు తిననా?
అయిదు శిఖలున్నా యిబ్బందిలేదు కానీ మూడుకొప్పులు చేరాయంటే ముదనష్టమే
అయినకాడికి జమాబందీ
అయినవాణ్ణి అడిగేకంటే కానివాడి కాళ్ళు పట్టుకోవడం మంచిది
అయిన పెళ్ళికి మేళాలా?
అయినవాడని ఇంటికి రానిస్తే ఇంటి దానికి కన్ను కొట్టాడట
అయినవారు లోపలకు తోస్తే కానివారు బయటకు తోస్తారు
అయినవాళ్ళకు ఆకుల్లోనూ కానివాళ్ళకి కంచాల్లోనూ
అయోమయం అడవి మొద్దు
అయ్యోపాపం అంటే ఆరు నెలల పాపం పైన పడ్తుంది
అరకాసు పనికి ముప్పాతిక బాడుగ ఖర్చు
అరగదీస్తే గంధపు చెక్కకు వాసన పోతుందా?
అరగని కూడు - జరగని మాట
అరఘడియ భోగం - ఆరు నెలల రోగం
అరిచే కుక్క కరవదు
అరచేత వెన్న పట్టుకొని నేతి కోసం ఏడ్చినట్లు
అరచేతిలో బెల్లం పెట్టి మోచేతి వరకూ నాకించినట్లు
అరచేతిలో వైకుంఠం చూపినట్లు
అరచేవాడి పంచన చేరవచ్చు గానీ, నాలిముచ్చు గడప త్రొక్కరాదు
అర్ధరాత్రి యుద్ధం ఎక్కడంటే మల్లెల మంచం మీద అన్నదట
అరటి కట్టు - జ్ఞాతి గుట్టు పోవు
అరటికాయ ఆరు నెలల రోగం
అరటిపండు ఒలిచి చేతిలో పెట్టినట్లు
అరణం కంటే మరణమే మేలు మగాడికి

ఆరణ్య రోదనం లాగ
అరనిమిషం తీరికలేదు - దమ్మిడీ ఆదా లేదు
అరమనిషి సత్తువ - ఆరుగురి కోపం
అరవ లేని దేశం - కాకి లేని వూరు లేదు
అరవై ఆరు పిండివంటలూ ఆవు చంటిలోనే వున్నాయి
అరవై వూళ్ళ అమలుదారు ఆలికి దాసుడు
అరవైఏళ్ళునిండినవాని ఆలోచన అడక్కు - ఇరవైఏళ్ళు నిండనివానికి పెత్తనం ఈయకు
అరవైఏళ్ళ అన్నంభొట్లు అద్దాన్ని చూచి బిద్దం అంటే వాళ్ళమ్మకు ఆశ్చర్యం వేసిందట
అరవై వరహాలిచ్చినా అత్తవంటి బానిస దొరకదు
అరిశె ఆరు నెలల రోగం బయట పెడ్తుంది
అరిశెల పాకం - అత్త పాకం తెలుసుకు మసలాలి
అరుంధతీ, గిరుంధతీ కనపడ్డంలేదు గానీ అప్పు మాత్రం కనబడుతోంది అన్నాడట
అరువు సొమ్ము బరువు చేటు
అరువుగా యిస్తానంటే ఆరు ఏనుగులు పంపమన్నట్లు
అర్థంకాని మాట - అల్లిబిల్లి మాట
అర్థబలం కంటే - అంగబలం ముఖ్యం
అర్థరాత్రివేళ అంకమ్మ శివాలు
అర్థరాత్రివేళ మద్దెల దరువులు అన్నట్లు
అర్జీలకు పనులూ కావు - ఆశీర్వచనాలకు బిడ్డలూ పుట్టరు
అలంకారం కంటే అయిదవతనం మేలు
అలకపాన్పు మీద అల్లుడలిగితే అత్తగారు కంగారు పడినట్లు
అలకాపురం కొల్లగొట్టినా అదృష్టహీనునికి దక్కేదేమీ వుండదు
అలలు నిల్చేదెప్పుడు? స్నానం చేసేదెప్పుడు?
అలక మీరితే అమృతమైనా విషమే
అలికిన యింట ఒలికినా అందమే
అలిగే బిడ్డతోనూ - పొడిచే గొడ్డుతోనూ కష్టం
అలిగి అత్తవారింటికి - చెడి చెల్లెలింటికి పోరాదు
అలుపుల మాటే లేదు గెలుపుల వూసేలేదు రసరాజ్య జాతరలో అన్నట్లు
అల్పవిద్యా మహాగర్వీ
అల్ప విద్వాంసుడు ఆక్షేపణలకు పెద్ద
అల్పుడికి ఐశ్వర్యం వస్తే అర్థరాత్రి గొడుగు పట్టమన్నాడట
అల్పుని చేరదీస్తే అధిక ప్రసంగం - కుక్కను చేరదీస్తే మూతి నాకుడు
అల్లుడని పేరుపెట్టి పుల్ల విరిచి వేస్తే ఎగిరి పడుతుంది

అల్లుడా ఎప్పుడొచ్చావని అడిగితే రాత్రి వండిన గారెల సంగతి చెప్పనా అన్నాడట
అల్లుడి కత్తికి రెండు వైపులా పదునే
అల్లుడికి చేసినవంట అతిథికి కూడా వచ్చినట్టు
అల్లుడికి నెయ్యి లేదు అల్లుని వెంట వచ్చిన వానికి నూనె లేదు
అల్లుడికి పెట్టినట్లు కొడుక్కి పెడితే యిల్లు గుల్లవుతుంది
అల్లుడి గుణం అనుభవంలో గానీ తెలీదు
అల్లుడితో గిల్లుడన్నట్లు
అల్లుడితో భోజనం, కొడుకుతో చదువు
అల్లుడంటే చాలు - వంకర తాడి కూడా నిటారుగా నుంచుంటుందట
అల్లుడలిగితే కూతుర్ని తీసుకుపోతాడు అంతేగా?
అల్లుడికి బెట్టు - యిల్లాలికి గుట్టు వుండాలన్నట్లు
అల్లుడు చుట్టమూ గాదు - ఆముదపు చెట్టు చెట్టూకాదు
అల్లుడు దశమగ్రహం
అల్లుని గుడ్డి తెల్లవారితే తెలుస్తుంది
అవలక్షునికి అక్షింతలిస్తే అవతలికెల్లి నోట్లో పోసుకున్నాడట
అవతార పురుషుడు అమ్మల్లుడు - అంతకంటే చక్కని వాడు పిన్నల్లుడు
అవివేకితో చెలిమికంటే - వివేకితో విరోధం మేలు
అవ్వకు ఆవలింతలు నేర్పినట్లు
అవ్వను పట్టుకొని వసంతాలాడినట్లు
అవ్వా కావాలి - బువ్వా కావాలి
అశుద్ధం మీద రాయి వేస్తే ముఖమంతా చిందుతుంది
అశ్వత్థ ప్రదక్షిణం చేసి కడుపు తడిమి చూసుకున్నట్లు
అశ్వమేధ యాగం చేయవచ్చుగానీ ఆడపిల్ల పెళ్ళి చేయలేం
అశ్వని కురిస్తే అంతా నష్టం
అశ్వని కురిస్తే ఆరు కార్తెలు విడుపు
అష్ట భాగ్యాలున్నా అత్తగారిల్లే - పురిటి కూర తిన్నా పుట్టిల్లే
అసత్యం సంపాదించిన పలుకుబడి సత్యం బయటపడే వరకే
అసత్యం చెప్పటం పిరికి లక్షణం
అసలు కంటే వడ్డీ ముద్దు
అసలుకు గతిలేకుంటే కొసరడిగినట్లు
అసలు పిసలయ్యే, గొంగళి భారమయ్యె
అసలు మూడు పాళ్ళు, వడ్డీ ఆరుపాళ్ళు
అసలే అయోమయం అందులో అంధకారం

అసలే కోతి, దానికి తోడు కల్లు త్రాగింది ఆ పైన తేలు కుట్టింది
అసిమిలో దొకటి, అమ్మేదొకటి
అసూయ ముందు - ఆడది వెనకాల

—♦ ఆ ♦—

ఆఁ అంటే అపరాధం - కోఁ అంటే బూతుమాట
ఆఁ అంటే ఆరు నెలలు
ఆ యింటికి ఈ ఇల్లెంత దూరమో ఈ యింటికాయిల్లూ అంతే దూరం
ఆ యింటికి తలుపూ లేదు, ఈ యింటికి ద్వారబంధమూ లేదు
ఆ ఉరుముకు ఈ చినుకులేనా?
ఆకతాయి కోరికల ఆకలి కేకలే సోయగాల విహారాలన్నట్లు
ఆకలి అవుతోంది అత్తగారూ అంటే రోకలి మింగవే కోడలా అన్నదట
అకలి ఆకాశమంత - నోరు సూది బెజ్జమంత
ఆకలిగొన్న కరణం పాత కవిలి బయటకు తీసాడట
ఆకలిగొన్నమ్మ ఎంగిలికి రోయదు
ఆకలి తీరేందుకు అర్ధగంట పోరు చాలు అన్నదట
ఆకలి రుచి ఎరుగదు - నిద్ర సుఖ మెరుగదు
ఆకలిలేనివానికి అజీర్ణం సంగతి ఏమి తెలుస్తుంది?
ఆకారం వుంటే శ్రీకారం ఉండొద్దూ!
ఆకారం చూసి ఆశ పడటమేగానీ, 'అందులో' పసలేదు అయ్యకు అందట
ఆకారం వికారంగా వున్నా బుద్ధి సూరేకారంగా వుంది
ఆకార పుష్టి - నైవేద్యనష్టి
ఆకాశమంత ఎత్తు ఎదిగినట్లు
ఆకాశమంత గొప్ప అన్నట్లు
ఆకాశానికి నిచ్చెనలు వేసినట్లు
ఆకు యిస్తే అన్నం పెట్టినంత పుణ్యం
ఆకుకు అందక - పోకకు పొందక
ఆకు చుట్టను - ఆడదానిని నమ్మరాదు
ఆకుతోట సేద్యం అన్ని అవసరాలనూ తీరుస్తుంది
ఆకులు ఎత్తరా అంటే విస్తళ్ళు లెక్క పెట్టినట్లు
ఆకులు నాకే వాళ్ళింటికి మూతులు నాకే వాళ్ళు వచ్చినట్లు
ఆకులో అంతా పెట్టి అంచున పెంట పెట్టినట్లు
ఆకూ పోకా అందిస్తే అందాలన్నీ వడ్డిస్తా అందట

ఆగభోగాలు - అంకమ్మ శివాలు
ఆగభోగాలు అంకమ్మవి, పొలికేకలు పోలేరమ్మవి
ఆ గొడ్డు మంచిదయితే ఆ వూళ్ళోనే అమ్ముడయ్యేదిగా
ఆచారం అన్నంభొట్లూ అంటే పెద్ద చెరువును కుక్క ముట్టుకుపోయిందన్నాడట
ఆచారం ఆరుబారులు - గోచీపాత మూడుబారలు
ఆచారం ముందు - అనాచారం వెనుక
ఆచారానికి అంతం - అనాచారానికి ఆది లేవు
ఆచారాలు నిలుస్తాయి - అర్థాలు పోతాయి
ఆటా పాటా మా యింట - మాపటి భోజనం మీ యింట
ఆడంగులలో పెదబావ
ఆడంబరానికి అంటకత్తెర వేసినట్లు
ఆడ చెత్త - మగ బంగారం
ఆడదానికి అలుసిస్తే తలకెక్కి కూర్చుంటుంది
ఆడదాని కౌగిలి సుఖాల లోగిలి
ఆడదానిచేతి అర్థం - మగవాడిచేతి బిడ్డ మనవు
ఆడదాని నోటిలో నువ్వు గింజ నానదు
ఆడదాని బుద్ధి అపరబుద్ధి
ఆడదాని బ్రతుకూ - అరిటాకు బ్రతుకూ ఒక్కటే
ఆడదాని మాట ఆపదలకు మూలం
ఆడదాని మాట నీటి మూట
ఆడదాన్ని చూచినా, అర్థాన్ని చూచినా బ్రహ్మకైనా పుట్టు రిమ్మతెగులు
ఆడది తిరిగి - మగాడు తిరక్క చెడతారు
ఆడది అబద్ధమాడితే గోడపెట్టినట్లు, మగాడు అబద్ధమాడితే తడికె పెట్టినట్లు
ఆడది లేనిది అడవి - మగాడు లేనిది మఠం
ఆడదే అమృతమూ, హాలాహలమూ
ఆడదై పుట్టేకంటే అడవిలో మ్రానై పుట్టేది మేలు
ఆడపిల్ల పరువాలు సంబరాల జాతరలు అన్నట్లు
ఆడపడచు ఉసూరుమంటే ఆరు తరాలు అరిష్టం
ఆడపిల్ల పుట్టిందంటే, ఆయువు సగం క్రుంగిందన్నమాటే
ఆడపిల్ల పెళ్ళి - అడుగు దొరకని బావి ఒకటే
ఆడ పెత్తనం - తంబళ్ళ దొరతనం
ఆడ బిడ్డ అర్థమొగుడు
ఆడబిడ్డ కత్తికి ఇరువైపులా పదునే

ఆడబోతే చూడబుద్ధి - చూడబోతే ఆడ బుద్ధి
ఆడబోయిన తీర్థం ఎదురైనట్లు
ఆడలేక మద్దెల ఓడన్నట్లు
ఆడశోకం - మగ రాగం ఒక్కటే
ఆడి తప్పితే అపకీర్తి
ఆడిది ఆట - పాడింది పాట
ఆడది నీతి తప్పిన తర్వాత అంతేమిటి? ఇంతేమిటి?
ఆడబుద్ధి కంటే అపర బుద్ధి లేదు
ఆడే కాలూ - పాడే నోరూ వూరుకోవు
ఆ తండ్రికి కొడుకు కాడా!
ఆ తుష్టికీ, ఈ నష్టికీ సరి
అత్రగాడు ఒళ్ళో పెట్టనా దళ్ళో పెట్టనా అన్నాట్ట
ఆత్రగాడికి బుద్ధి తక్కువ
ఆత్రానికి పోతే ఆడపిల్ల పుట్టినట్లు
ఆదర్శాలు శిఖరమెక్కితే, అవసరాలు అగాధంలోకి తోస్తాయి
ఆదాయంలేని శెట్టి వరదకు పోడు
ఆదిలోనే హంసపాదన్నట్లు
ఆ పడుగులోనిదే ఈ పీలికా
ఆపదకు పాపం లేదు
ఆపద మ్రొక్కులు - సంపద మరపులు
ఆపదలైనా, సంపదలైనా ఒంటరిగా రావు
ఆపదలో అడ్డుపడే వాడే చుట్టము
ఆపదలో ఆదుకోవాలి, ఆస్థిలో పంచుకోవాలి
ఆమడ నడిచినా ఆరిక కూడు తప్పలేదు
ఆమని సోయగాలు అందాలు విందులు అన్నట్లు
ఆ మాటా ఈ మాటా యింటి పెద్దకు
ఆమాటకూ, ఈ మాటకూ పెద్దకోడలు - ఆచేతి తుడుపుకూ, ఈచేతితుడుపుకూఅడ్డుగోడ
ఆముదాల బేరం - కామెర్ల రోగం నమ్మరానివి
ఆయ మెరిగి వ్యయం చేయాలి
ఆయాసాల మొగుడికి రేసు గుర్రంలాటి భార్య అన్నట్లు
ఆయుర్దాయం గట్టిగా వుంటే అడవిలో వున్నా బ్రతకవచ్చు
ఆయుర్దాయం వున్న రోగి హస్తవాసి వున్నా వైద్యుడి దగ్గరికే పోతాడు
ఆయువు గట్టిదయితే చాలు అన్ని రోగాలు పోతాయి

ఆయుష్యం ఆరుపాళ్ళు - యాతన ఏడు పాళ్ళు
ఆయుష్షు లేక చచ్చాడు గానీ వైద్యం లేక కాదు
ఆయెనమ్మా పెండ్లి - అణిగెనమ్మా రంధి
ఆరంభ శూరుడికి ఆర్భాటాలెక్కువ
ఆరగించగా లేనిది అడిగితే వచ్చిందా!
ఆరాటపు పెళ్ళి కొడుకు పేరంటాళ్ళ వెంట పడ్డాడట
ఆరాటమేగానీ పసలేదన్నట్లు
ఆరాటాల పెళ్ళాం - ఆయాసాల మొగుడు
ఆరికకు చిత్త గండం - ఆడదానికి పిల్ల గండం
ఆరిపోయే దీపానికి వెలుగెక్కువ
ఆరు కార్తెలకు పోతు ఆరుద్ర కార్తె
ఆరుద్ర కార్తె విత్తనానికీ - అన్నం పెట్టిన యింటికీ చెరుపు లేదు
ఆరుద్ర కురిస్తే ఆరు కార్తెలు కురుస్తాయి
ఆరుద్ర కురిస్తే దారిద్ర్యం లేదు
ఆరుద్ర చిందిస్తే అరవై దినాల వరపు
ఆరుద్ర మొదటి పాదాన ఎత్తితే ఆరంభాలు చెడతాయి
ఆరుద్రతో అదను సరి
ఆరుద్రలో అడ్డెడు చల్లితే, సులువుగా పుట్టెడు పండుతుంది
ఆరుద్ర వాన అదను వాన
ఆరుద్రకు ఆష్లాలు కూడా పండుతాయి
ఆరు నెలలకు చచ్చేవాడికి అరుంధతి కనపడదు
ఆరునెలల సహవాసం చేస్తే వారు వీరవుతారు
ఆరు నెలలు సాము చేసి మూలనున్న ముసలమ్మతో యుద్ధం చేసినట్లు
ఆరు రాజ్యాలను జయించవచ్చు కానీ అల్లుడిని జయించలేం
ఆర్భాటపు ఆడదానికి ఆరుగురు మొగుళ్ళు
ఆర్చేవారే గానీ తీర్చేవారే లేరు
ఆరోగ్యమే మహాభాగ్యం
ఆలిఅలుక అరవైఏండ్లు, మగనిఅలుక ముప్పై ఏండ్లు, బాలప్రాయం పదేళ్ళు
ఆలికి అదుపు - ఇంటికి పొదుపు
ఆలికి అన్నం పెట్టడం ఊరికి ఉపకారమా?
ఆలికి లొంగినవాడూ, అరగాణిలో పడినవాడూ ఉక్కిరి బిక్కిరి అవుతాడు
ఆలిని అదుపులో పెట్టలేడు గానీ, మందిని అదుపులో పెడతాడట
ఆలిని విడిస్తే హరిదాసు - సంసారం విడిస్తే సన్యాసి

ఆలి మాట విన్నవాడూ - అడవిలో పడ్డవాడూ ఒక్కడే
ఆలి వంక వారు ఆత్మ బంధువులు
ఆలి శుచి ఇల్లు చెబుతుంది
ఆలి ఏడ్చిన ఇల్లు - ఎద్దు ఏడ్చిన సేద్యం కలసిరావు
ఆలి చచ్చిన వారికి ఆలి బంగారం
ఆలి బెల్లం - తల్లి విషం
ఆలుమగల కలహం అద్దం మీద ఆవగింజ వేసినంతసేపే
ఆలుమగల కలహం అన్నం తినేదాకానే
ఆలుమగల కలహం కౌగిళ్ళలోకి చేరే వరకే
ఆలు లేత - నారుముదురు
ఆలూ లేదు చూలూ లేదు కొడుకు పేరు సోమలింగం అన్నట్లు
ఆవగింజంత సందు వుంటే అరవై గారెలు తిననా? అన్నాడట
ఆవాలు ముద్ద చేసినట్లు
ఆవాహనా లేదు, విసర్జనా లేదు
ఆవు చేలో మేస్తే దూడ గట్టుమీద మేస్తుందా?
ఆవు తొలి చూలు - గేదె మలిచూలు మంచిది
ఆవునిచ్చి పలుపు దాచుకున్నట్లు
ఆవును చంపి చెప్పులు దానం చేసినట్లు
ఆవు పాడి ఎన్నాళ్ళు? ఐశ్వర్య మెన్నాళ్ళు?
ఆవులను మళ్ళించినవాడే అర్జునుడు
ఆవులలో ఆబోతై తినాలి - అత్తవారింట అల్లుడై తినాలి
ఆవులిస్తే ప్రేగులు లెక్కబెట్టినట్లు
ఆవులూ ఆవులూ పోట్లాడుకుంటూ లేగల కాళ్ళు విరగత్రొక్కినట్లు
ఆవు లేని యింట అన్నమే తినరాదు
ఆవేశం ఆకాశమంత - ఆలోచన ఆవగింజంత
ఆశకు అంతు లేదు - గోచీకి దరిద్రం లేదు
ఆశకు అంతం లేదు - నిరాశకు చింత లేదు
ఆశకు పోతే గోచీ వూడిందట
ఆశకు మించిన దూరం - వడ్డీకి మించిన వేగం లేవు
ఆశకు ముదిమి - అర్థికి సౌఖ్యం లేవు
ఆశ గలమ్మ దోష మెరుగదు - పూటకూళ్ళమ్మ పుణ్యా మెరుగదు
ఆశ బోధిస్తున్నది - అవమానం బాధిస్తున్నది
ఆశబోతు బాపనికి గోచీపాతే సంచి

ఆశలు తగ్గించుకుంటే అశాంతికి తావులేదు
ఆశ సిగ్గెరుగదు - నిద్ర సుఖ మెరుగదు
ఆశ్లేష కురిస్తే ఆరోగ్యమంటారు
ఆశ్లేష వర్షం అందరికీ లాభం
ఆశ్లేషలో ముసలి ఎద్దు కూడా రంకె వేస్తుంది
ఆశ్లేష ముసలి కార్తె - ఆగి ఆగి తుంపర తుంపరగా కురుస్తుంది
ఆశ్లేషలో అడుగుకొక చినుకు పడినా అడిగినన్ని వడ్లు
ఆశ్లేషలో అడ్డెడు చల్లటం మేలు
ఆశ్లేషలో ఊడ్చినట్లయితే అడిగినంత పంట
ఆశ్లేషలో తడిస్తే ఆడది మగవాడౌతుంది
ఆశ్లేషలో పూస్తే అంతులేని పంట
ఆషాఢమాసంలో అరిశెలు వండను ప్రొద్దు వుండదు
ఆషాఢానికి ఆకుపోతలు
ఆసక్తి మారకం - అనాసక్తి తారకం
ఆసనంలో పుండు - అల్లుడి వైద్యం
ఆసులో పుల్లలా తిరిగినట్లు
ఆస్థికొక కొడుకు - ప్రేమకొక కూతురు
ఆహారం పట్ల వ్యవహారం పట్ల మొగమాటం పనికిరాదు

—♦ ఇ ♦—

ఇంకెందుకాలస్యం ఇచ్చేయ్ సొగసుల తాంబూలం అన్నాడట
ఇంగువ కట్టిన గుడ్డ లాగా
ఇంట ఆచారం - బయట అనాచారం
ఇంట గెల్చి - రచ్చ గెలువు
ఇంటాయనకు మగతనమేవుంటే పొరుగింటాయన పొందెందుకు? అందట
ఇంటింటా ఒక పొయ్యి - మా యింట మరో పొయ్యి
ఇంటి ఎద్దుకు బాడుగ ఏమిటి?
ఇంటికన్న గుడి పదిలం
ఇంటి కళ ఇల్లాలే చెబుతుంది
ఇంటికి అవ్వ - కొలతకు తవ్వ కావాలి
ఇంటికి ఈల కత్తి - పొరుగుకు బంగారు కత్తి
ఇంటికి ఏబ్రాసి - పొరుగింటికి శ్రీమహాలక్ష్మి
ఇంటికి ఒక పువ్వు - ఈశ్వరుడికి ఒక మాల

ఇంటికి గుట్టు - మడికి గట్టు
ఇంటికి జ్యేష్ఠాదేవి - పొరుగింటికి శ్రీమహాలక్ష్మి
ఇంటికి పెద్ద కొడుకు, పెద్ద అల్లుడే లెక్కపడేది
ఇంటికి పెద్దకొడుకై పుట్టటం కంటే చాకలివాడి గాడిదగా పుట్టటం మేలు
ఇంటికి ముసలి - మడుగుకు మొసలి కీడు
ఇంటి కుక్కకు యింటి కుక్క పనికి రాదు
ఇంటి కూటికీ, బంతి కూటికీ రెంటికీ చెడినట్లు
ఇంటి గుట్టు పెరుమాళ్ళ కెరుక
ఇంటి గుట్టు లంకకు చేటు
ఇంటి దీపమని ముద్దు పెట్టుకుంటే మీసాలన్నీ తెగ కాలినాయట
ఇంటి దొంగను ఈశ్వరుడైనా పట్టలేడు
ఇంటి పేరు కస్తూరివారు - ఇంట్లో గబ్బిలాల కంపు
ఇంటి పేరు పుణ్యాల వారు - చేసేవేమో పాపపు పనులు
ఇంటి మొగుడు చెమటకంపు - పొరుగింటి మొగుడు పూలవాసన
ఇంటి లక్ష్మిని వాకిలే చెబుతుంది
ఇంటివాడివలె చేసేవాడూ లేడు - బయటివాడివలె తినేవాడూ లేడు
ఇంటివాడు ఈకతో కొడితే పొరుగువాడు పోకతో కొడతాడు
ఇంటివాడు ఒసే అంటే, బయటివారూ ఒసే అంటారు
ఇంటివారు వేలు చూపితే బయటివారు కాలు చూపుతారు
ఇంట్లో ఇగురు కూర కంటే పొరుగింటి పుల్లకూర రుచి
ఇంట్లో ఇల్లాలి పోరు - బయట బాకీల హోరు
ఇంట్లో ఈగల మోత - బయట పల్లకీల మోత
ఇంట్లో తిని ఇంటి వాసాలు లెక్కపెట్టినట్లు
ఇంట్లో పిల్లి - బయట పులి
ఇంత చక్కని పెళ్ళికి బాగా వాయించరా సన్నాయి మేళం అన్నట్లు
ఇంత బ్రతుకూ బ్రతికి ఇంటి వెనకాల చచ్చినట్లు
ఇక పుట్టేనా - ఇక పెరిగేనా - నలభై ఏళ్ళ కొడకా యింట్లో కూర్చో అన్నట్లు
ఇక్కడ మునిగి అక్కడ తేలినట్లు
ఇచిత్రాల పెళ్ళికొడుక్కి అక్షింతలు పెడితే నొసలు గులగుల అని నోట్లో వేసుకున్నాట్ట
ఇచ్చకాలకు ఉచ్చతాగితే గచ్చు కంపు కొట్టిందట
ఇచ్చకాలవారూ బుచ్చకాలవారూ పొట్టకోసం పొక్కులు గోకుతారు
ఇచ్చితినమ్మా వాయనం అంటే పుచ్చుకుంటినమ్మా వాయనం అన్నట్లు
ఇచ్చి తిరిగేది కోమటి తీసుకుని తిప్పేది కంసాలి

ఇచ్చి తీసుకుంటుంటే ఈలిగ నేస్తం
ఇచ్చింది యిచ్చి పుచ్చిన దాన్ని కొన్నట్లు
ఇచ్చింది ఇస్తే కరణమే కాదన్నట్లు
ఇచ్చిన నిష్ఠూరం కన్నా యివ్వని నిష్ఠూరమే మంచిది
ఇచ్చినమ్మ ఈగ - పుచ్చుకున్నమ్మ పులి
ఇచ్చినవాడు దాత - ఇవ్వనివాడు రోత
ఇచ్చినవాడే నచ్చినవాడు - చచ్చినవాడే అబ్బినవాడు
ఇచ్చే గొడ్డునే పితికేది
ఇచ్చేవాడు తీసుకునేవాడికి లోకువ
ఇచ్చేవాడ్ని చూస్తే చచ్చేవాడైనా లేస్తాడు
ఇచ్చేవి అందాలు పుచ్చుకునేవి తీర్థాలు అన్నట్లు
ఇత్తడి పుత్తడీ కాదు - తొత్తు దొరసానీ కాదు
ఇదిగో పసుపు - అదుగో ముసుగు అన్నట్లు
ఇదిగో పులి అంటే అదుగో తోక అన్నట్లు
ఇదిగో పాము అంటే అదుగో పడగ అన్నట్లు
ఇద్దరు దెబ్బలాడితే మూడోవాడికి లాభం
ఇద్దరు పెళ్ళాల మొగుడు ఇరుకున పడి చచ్చినట్లు
ఇద్దరు మొగుళ్ళకు ముద్దుల పెళ్ళాంగా వుండటంలోనే మజా అందట
ఇనుప గుగ్గిళ్ళుకానీ మినప గుగ్గిళ్ళు కావు అన్నట్లు
ఇనుము కరిగే చోట ఈగలకేమి పని?
ఇనుముతో కూడిన అగ్నికే సమ్మెట పోట్లు
ఇనుము విరిగితే అతకవచ్చు మనసు విరిగితే అతకలేము
ఇరుగు ఇంగలం - పొరుగు మంగలం
ఇరుగును చూచి పొరుగు వాత పెట్టుకొన్నట్లు
ఇరుకులో యిబ్బందులు అన్నట్లు
ఇలను నమ్మి చెడినవాడు కలికానికి కూడా కన్పించడు
ఇల్లరికపుటల్లుడు ఇంటికి చేటు - కొమ్ముల బర్రె కొట్టానికి చేటు
ఇల్లరికం కన్నా మాలరికం మేలు
ఇల్లలికి ముగ్గులు పెడితే ఈగల బాధ
ఇల్లలుకగానే పండుగా?
ఇల్లాలి శుచి యింటిని చూడగానే తెలుస్తుంది
ఇల్లాలు గుడ్డిదయితే ఇంటి కుండలకు చేటు
ఇల్లాలు లేని యిల్లు భూతాలకు నిలయం

ఇల్లు యిచ్చినవానికి, మజ్జిగ పోసిన వానికి మంచి లేదు
ఇల్లు ఇరకటం - ఆలి మరకటం
ఇల్లెక్కి కొరివి త్రిప్పినట్లు
ఇల్లు ఎక్కి కోక విప్పిందట
ఇల్లు కట్టి చూడు పెళ్ళిచేసి చూడు
ఇల్లు కాలుతుంటే జల్లెడతో నీళ్ళుపోసినట్లు
ఇల్లుకాలి ఏడుస్తుంటే చుట్టకు నిప్పడిగినట్లు
ఇల్లు కాలుతుంటే బావి త్రవ్వినట్లు
ఇల్లుచూచి ఇల్లాలిని చూడు
ఇల్లు జానెడు - కర్ర మూరెడు
ఇల్లు తీరు వాకిలి - తల్లి తీరు పిల్ల
ఇల్లు దాటిన ఆడది లోకానికి లోకువ
ఇల్లు పీకి పందిరి వేసినట్లు
ఇల్లు మ్రింగే అత్తకు యుగం మ్రింగే కోడలు
ఇల్లు లేనమ్మ హీనం చూడు - మగడు లేనమ్మ మానం చూడు
ఇల్లు విడిచిన తర్వాత ఇల్లాలవుతుందా?
ఇల్లు విడిచిన ఆడది - చెట్టు విడిచిన కోతి ఒకటే
ఇల్లే తీర్థం - వాకిలే వారణాసి - కడుపే కైలాసం అన్నట్లు
ఇల్లే కైలాసం - వాకిలే వైకుంఠం అన్నట్లు
ఇవ్వడమన్నది ఈ యింట లేదు, తే అన్నది తరతరాలుగా వస్తున్నదన్నట్లు
ఇవ్వని మొండికి విడువని చండి
ఇవ్వాళ అందలం ఎక్కడమెందుకు? రేపు జోలె పట్టడమెందుకు?
ఇవ్వాళ చస్తే రేపటికి రెండు
ఇవిగో పూలంటే అందుకో అందాలు అందట
ఇష్టంలేని పెళ్ళాన్ని ఒసే అన్నా తప్పే - అమ్మా అన్నా తప్పే
ఇష్టమైన వస్తువు ఇంగువతో సమానం
ఇసంట రమ్మంటే ఇల్లంతా నాది అన్నట్లు
ఇసుక తక్కెడ - పేడ తక్కెడ
ఇస్తే చేసేది లేదు - చస్తే వచ్చేది లేదు
ఇస్తే పెండ్లి - ఇవ్వకపోతే పెటాకులు
ఇహం పరం లేని మొగుడు ఉంటేనేమి? పోతేనేమి?

—♦ ఈ ♦—

ఈ ఇంట ఆచారమా మా గ్రహచారమా?
ఈ ఊపుడుక్కాదు ఆ ఊపుడుకు తట్టుకోవాలన్నాడట
ఈ ఊళ్ళో పెద్దలెవరంటే తాళ్ళు - దాతలెవరంటే చాకళ్ళు
ఈగ వ్రణం కోరు - నక్క పీనుగ కోరు
ఈగను కప్ప మ్రింగితే - కప్పను పాము మ్రింగుతుంది
ఈ చీరెట్లా వుందంటే, చీరే లేకుంటే నువ్వు మరీ బాగుంటావన్నాడట
ఈ చేత చేస్తారు - ఆ చేత అనుభవిస్తారు
ఈటె పోటు మానుతుంది గానీ మాట పోటు మానదు
ఈడుగానిది యింటికిరాదు
ఈడు చూసి పిల్లని యివ్వాలి - పిడి చూసి కొడవలి కొనాలి
ఈడ్పు కాళ్ళు, ఈడ్పు చేతుల ఇతడేనమ్మా యిల్లరికపుటల్లుడు
ఈతకు మించిన లోతు లేదు
ఈతగింజ ఇచ్చి తాటిగింజలాగినట్లు
ఈతచెట్టు ఇల్లు కాదు - తాడిచెట్టు తల్లి కాదు
ఈతచెట్టు క్రింద పాలు త్రాగినా కల్లే అంటారు
ఈత నేర్చిన వాడికే నీటి చావు
ఈత వచ్చినపుడు లోతనిపిస్తుందా?
ఈదబోతే త్రాగ నీళ్ళు లేవు
ఈనగాచి నక్కల పాలు చేసినట్లు
ఈ దెబ్బెలా వుందని అడిగితే నిన్నటి దెబ్బే బాగుందన్నదట
ఈనాడు ఇంటిలో - రేపు వీధిలో
ఈ నొక్కుళ్ళకన్నా ఆ దెబ్బలే బాగున్నాయందట
ఈ సంబడానికేనా ఇంత ఆర్భాటం?

—♦ ఉ ♦—

ఉంగరాల చేతితో మొట్టేవాడు చెబితే వింటారు
ఉంచుకున్నవాడు మొగుడూ కాదు - పెంచుకున్నవాడు కొడుకూ కాదు
ఉంటే అమీరు - లేకుంటే పకీరు
ఉంటే ఉగాది - లేకుంటే శివరాత్రి
ఉంటే ఊరు - పోతే పాడు
ఉంటే లిక్కి - పోతే కొడవలి
ఉండ ఇల్లు లేదు - పండ మంచం లేదు
ఉండమనలేక వూదర, పొమ్మనలేక పొగ పెత్తినట్లు

ఉండవే పెద్దమ్మా అంటే కుండ పుచ్చుకు నీళ్ళు తెస్తానందట

ఉండి చూడు వూరి అందం - నానాటికీ చూడు నా అందం అన్నట్లు

ఉండేది ఒక పిల్ల - వూరంతా మేనరికాలు

ఉండ్రాళ్ళ మీద భక్తా? విఘ్నేశ్వరుడి మీద భక్తా?

ఉండ్రాళ్ళూ ఒక పిండి వంటేనా? మేనత్త కొడుకూ ఒక మొగుడేనా?

ఉగ్గుతో నేర్చిన గుణం నుగ్గులతోగానీ పోదన్నట్లు

ఉచ్చగుంటలో చేపలు పట్టినట్లు

ఉట్టికి ఎగరలేనమ్మ స్వర్గానికి ఎగురుతానందట

ఉట్టికి నాలుగు చేరులు తెగినట్లు

ఉట్టిమీద కూడు - వూరిమీద నిద్ర

ఉడకవే ఉడకవే ఓ ఉల్లిగడ్డా! నీవెంత వుడికినా నీ కంపు పోదే!

ఉడకవే ఉడకవే ఉగాదిదాకా అంటే నాకేం పనిలేదు యేరువాక దాకా అందట

ఉడిగి ఉత్తరదిక్కు చేరినట్లు

ఉడుతా భక్తిగా

ఉడుత ఊపులకు చింతకాయలు రాలుతాయా?

ఉడుము క్రొవ్వి పోలేరమ్మను పట్టుకొన్నట్లు

ఉత్త కుండకు వూపు లెక్కువ

ఉత్తగొడ్డుకు అరుపు లెక్కువ

ఉత్తచేతులతో మూర వేసినట్లు

ఉత్తపుణ్యానికి మొత్తుకు చచ్చినట్లు

ఉత్తర ఉరిమి కురిసినా, త్రాచు తరిమి కరిచినా తిరుగులేదు

ఉత్తర జూచి ఎత్తర గంప

ఉత్తర పదును - ఉలవకు అదును

ఉత్తరపు వాకిలి యిల్లు వూరికే యిచ్చినా తీసుకోరాదు

ఉత్తరలో పూడ్చేకంటే గట్లమీద కూర్చుని ఏడ్వటం మేలు

ఉత్తరలో చల్లిన పైరు కత్తెరలో నరికిన కొయ్య

ఉత్తరాన మబ్బు పట్టితే వూరికే పోదు

ఉత్తరాయణం వచ్చింది ఉరి పెట్టుకో మన్నాడుట

ఉదయం ముద్దుల ఫలహారం - మధ్యాహ్నం కౌగిలి భోజనం - రాత్రికి అందాల విందులు అందట

ఉదర పోషణార్థం బహుకృత వేషం

ఉద్దర అయితే వూళ్ళు కొంటారు, నగదు అయితే నశ్యంకూడా కొనరు

ఉద్దర అయితే నా కిద్దరన్నట్లు

ఉద్యోగం పురుష లక్షణం

ఉద్యోగం పురుష లక్షణం గదా! గొడ్డలి తెరా నిట్రాడు నరుకుదాం అన్నాడట
ఉద్యోగికి ఒక వూరనీ లేదు - ముష్టివానికి ఒక యిల్లనీ లేదు
ఉద్యోగానికి దూరభూమి లేదు
ఉన్న ఊరిలో ముష్టి అయినా పుట్టదు
ఉన్న వూరివాడికి కాటి భయం - పొరుగూరు వాడికి నీళ్ళ భయం
ఉన్న వూరూ - కన్న తల్లీ ఒక్కటే
ఉన్న వూరూ - మన్న ప్రజా
ఉన్నది ఉన్నట్లంటే వూరొచ్చి మీద పడింది
ఉన్నది ఒక కూతురు - వూరంతా అల్లుళ్ళు
ఉన్నది పోదు -లేనిది రాదు
ఉన్నదే మనిషికి పుష్టి - తిన్నదే గొడ్డుకి పుష్టి
ఉన్నదీ పోయె వుంచుకున్నదీ పోయె అన్నట్లు
ఉన్ననాడు ఉట్ల పండుగ - లేనినాడు లొట్లపండుగ
ఉన్న మాటంటే వున్నవూరు అచ్చిరాదుట
ఉన్నమాటంటే వులుకెక్కు వన్నట్లు
ఉన్నమాట అంటే వూరికే చేటు
ఉన్నమ్మ ఉన్నమ్మకే పెట్టే, లేనమ్మా ఉన్నమ్మకే పెట్టే
ఉన్నవాడు వూరికి పెద్ద - చచ్చినవాడు కాటికి పెద్ద
ఉపకారం అంటే వూళ్ళోంచి లేచిపోయినట్లు
ఉపకారానికి పోతే అపకారం జరిగినట్లు
ఉపదేశం లావు - ఆచరణ తక్కువ
ఉపాయం లేనివాడు ఉపవాసంతో చచ్చాడన్నట్లు
ఉపాయం లేనివాడ్ని ఊళ్ళోంచి వెళ్ళగొట్ట మన్నారు
ఉపాయవంతుడు ఊరికి నేస్తం
ఉపాయాలున్నవాడు ఊరిమీద బ్రతుకుతాడు
ఉప్పు ఊరగాయ కాదు
ఉప్పు తిన్నవాడు ఉపకారం చేస్తాడు
ఉప్పుతో తొమ్మిది, పప్పుతో పది అన్నట్లు
ఉప్పు మూటలు నీట ముంచినట్లు
ఉప్పు లేని కూర - పప్పు లేని పెండ్లి
ఉప్పు వేసి పొత్తు కలిపినట్లు
ఉభయ భ్రష్టత్వం - ఉప్పరి సన్యాసం అన్నట్లు
ఉమ్మడి పనికి బడుగు - సొంత పనికి పిడుగు

ఉమ్మడి బర్రె పుచ్చి చచ్చిందన్నట్లు
ఉమ్మడి బేరం, ఉమ్మడి సేద్యం యిద్దరికీ చేటు
ఉయ్యాలలో బిడ్డను పెట్టి వూరంతా వెదకినట్లు
ఉరిమిన మబ్బు కురవక మానదు
ఉరిమిన మబ్బు, తరిమిన పాము వూరికే పోవు
ఉలవకాని పొలం వూసరక్షేత్రం
ఉలవ చేను పెట్టే మగడు వూరకుండక ప్రత్తి చేను పెట్టి ప్రాణం మీదకు తెచ్చాడు
ఉలిపి కట్టె కేలరా వూళ్ళో పెత్తనాలు?
ఉల్లి వుంటే మల్లి కూడా వంటలక్కే
ఉల్లి ఉల్లే - మల్లి మల్లే
ఉల్లి ఊరినా మల్లి పూసినా మంచి నేలలోనే
ఉల్లి ఎంత ఉడికినా కంపు పోదు
ఉల్లి గడ్డంత కోడలు వస్తే స్మశానంలో వున్న అత్తగారు వులిక్కిపడిందట
ఉల్లి చేసిన మేలు తల్లి కూడా చేయదు
ఉల్లి తిన్న కోమటి నోరు మూసుకున్నట్లు
ఉల్లినీ తల్లినీ నమ్మి చెడినవారు లేరు
ఉల్లి పది తల్లుల పెట్టు
ఉల్లిపాయంత బలిజ వుంటే వూరంతా చెడుతుంది
ఉల్లిపాయపెట్టని కోమటి వూరంతా ధారపోసినట్లు
ఉల్లి మల్లెవుతుందా? వుంచుకున్నది పెళ్ళామవుతుందా?
ఉల్లి ముట్టనిదే వాసన రాదన్నట్లు
ఉసిరికాయలంత వుంటే వూరంతా ఏలవచ్చు

—♦ ఊ ♦—

ఊకదంపుడు మాటలు
ఊకని దంపితే చియ్యం వస్తాయా?
ఊపిరి వుంటే ఉప్పుగల్లు అమ్ముకొని బ్రతకవచ్చు
ఊపిరి పట్టితే బొజ్జ నిండుతుందా?
ఊరంతా ఉత్తరం వైపు చూస్తే అక్కుపక్షి దక్షిణం వైపు చూస్తుందిట
ఊరంతా ఒక త్రోవ - వులిపికట్టెది ఇంకొక త్రోవ
ఊరంతా చుట్టాలే వుట్టి కట్టుకోను చోటు లేదు
ఊరంతా తిరిగి యింటి ముందుకు వచ్చి పెళ్ళాంబిడ్డలను తలచుకుని కాళ్ళు విరగబడ్డాడుట
ఊరంతా నాన్నకు లోకువ - నాన్న అమ్మకు లోకువ

ఊరంతా వడ్లెండ బెట్టుకుంటుంటే, నక్క తోక ఎండ బెట్టుకున్నదట

ఊరకరారు మహాత్ములు

ఊరపిచ్చుక మీద బ్రహ్మాస్త్రం వేసినట్లు

ఊరించి వూరించి బెల్లం పెట్టినట్లు

ఊరికళ వూరి గోడలే చెపుతాయి

ఊరికి వచ్చినమ్మ నీళ్ళకు రాదా?

ఊరికే పెట్టే అమ్మను నీ మొగుడితో పాటు పెట్టమన్నట్లు

ఊరికే కూర్చునేవాడికి వురిమినా వుత్తేజం రాదు

ఊరికి వస్తే మావాడింకొక డున్నాడన్నట్లు

ఊరి గబ్బు చాకలికి తెలుసు

ఊరి దగ్గరి చేనుకు అందరూ దొంగలే

ఊరినిండా అప్పులు - తలనిండా బొప్పెలు

ఊరి మీద వూరు పడ్డా కరణం మీద కాసు పడదు

ఊరి ముందర చేను - ఊళ్ళో వియ్యము అందిరావు

ఊరి ముందరి చేను వూరపిచ్చుకల పాలన్నట్లు

ఊరిలో కుంటి - అడవిలో లేడి

ఊరి వారి పసుపు - ఊరి వారికుంకుమ అన్నట్లు

ఊరి వారి వత్తి, వూరి వారి చమురు, వూగు దేముడా వూగు అన్నట్లు

ఊరుంటే మాదిగవాడ, మాలవాడ వుండవా?

ఊరు ఉసిరికాయంత - తగవు తాటికాయంత

ఊరుకు చేసిన వుపకారం - పీనుగుకు చేసిన శృంగారం ఒకటే

ఊరు పొమ్మంటోంది - కాడు రమ్మంటోంది

ఊరు మారినా పేరు మారదన్నట్లు

ఊళ్ళేలని వాడు రాజ్య మేలుతాడా?

ఊళ్ళో లేని మొగుడుకన్న - ఉపాదానమెత్తే మొగుడు మేలు

ఊళ్ళో యిల్లు లేదు - పొలంలో చేను లేదు

ఊళ్ళో పెళ్ళయితే కుక్కలకు హడావిడన్నట్లు

ఊళ్ళో ముద్ద - గుళ్ళో నిద్ర

ఊళ్ళో వియ్యం - ఇంట్లో కయ్యం

ఊళ్ళో వియ్యం కలతల నిలయం

ఊసరవెల్లిలాగా రంగులు మార్చినట్లు

ఊహ వూళ్ళేలుతుంటే - రాత రాళ్ళు మోస్తున్నదిట

—♦ ఋ ♦—

ఋణము - వ్రణము ఒక్కటే
ఋణ శేషము, వ్రణశేషము, శత్రుశేషమూ వుండరాదు
ఋషీ మూలం, నదీ మూలం, స్త్రీమూలం విచారించరాదు

—♦ ఎ ♦—

ఎంగిలాకులు ఎత్తమంటే లెక్క పెట్టినట్లు
ఎంగిలికి ఎగ్గు లేదు - తాగుబోతుకు సిగ్గు లేదు
ఎంచపోతే మంచమంతా కంతలే
ఎంచిన ఎరువేదంటే యజమాని పాదమే అన్నట్లు
ఎండా వాన కలిసివస్తే కుక్కా నక్కల పెళ్ళంట
ఎండు నేలమీద ఎండ్రకాయ కనబడితే వాన పడుతుంది
ఎంత వుంటేనేం తినేది అన్నమే, బంగారం కాదు
ఎంత తిన్నా పరగడుపే
ఎంత ఉప్పు తింటే అంత దాహం
ఎంత చెట్టుకు అంత గాలి
ఎంత తొండమున్నా దోమ ఏనుగు కాదు
ఎంత నేర్చినా, ఎంత జూచినా,ఎంత వారలైనా కాంతా దాసులే
ఎంత పెరిగినా గొర్రెకు బెత్తెడే తోక
ఎంత ప్రొద్దుండగా లేచినా సందు చివరే తెల్లవారినట్లు
ఎంత ప్రాప్తమో అంతే ఫలం
ఎంతమంచి గొల్లవాడికైనా వేపకాయంత వెర్రి వుండకపోదు
ఎంతయినా పరాయి సొమ్ము పరమాన్నమన్నట్లు
ఎంతవాడయినా ఆడదానికి లోకువే
ఎంత వాడయినా కాంతా దాసుడే
ఎంత వెలుగుకు అంత చీకటి
ఎంత సంపదో అంత ఆపద
ఎంత సంపాదించినా కూటికే - ఎంత బ్రతికినా కాటికే
ఎందరో మహానుభావులు, అందరికీ వందనాలు
ఎందుకు ఏడుస్తున్నావంటే, మొగుడు కొట్టబోయే దెబ్బలకందంట
ఎక్కడ వున్నావే గొంగళీ అంటే వేసిన చోటే వున్నానన్నదట
ఎక్కడయినా బావే గానీ వంగ తోట దగ్గర కాదు
ఎక్కడికి పోయినా ఏలినాటి శని తప్పదన్నట్లు
ఎక్కడికి పోయినా చేసుకున్న ఖర్మం ఎదురు వస్తుంది

ఎక్కడిదిరా ఈ పెత్తనమంటే - మూలనుంటే నెత్తినేసుకున్నానన్నాడట
ఎక్కడి నీరూ పల్లానికే పయనం
ఎక్కమంటే ఎద్దుకు కోపం - దిగమంటే కుంటికి కోపం
ఎక్కి కాయను చూసి, దిగివచ్చి రాయి రువ్వినట్లు
ఎక్కినవానికి ఏనుగు లొజ్జు
ఎక్కువగా తిన్న పొట్ట - ఏకులు పెట్టిన బుట్ట చిరుగవు
ఎక్కువ తెలివి ఏడ్పుల కారణం - తక్కువ తెలివి తన్నుల కారణం
ఎక్కువ వెల పెట్టి గుడ్డును, తక్కువ వెల పెట్టి గొడ్డును కొనరాదు
ఎగదీస్తే బ్రహ్మ హత్య - దిగదీస్తే గో హత్య
ఎగిరి పడే గొడ్డే మరి మానెడు మోస్తుంది
ఎగిరెగిరి దంచినా అంతే కూలి, ఎగరక దంచినా అంతే కూలి
ఎట్లాంటి కోమటికైనా నిమ్మకాయంత బంగారం వుంటుంది
ఎట్లా వచ్చిందో అట్లాగే పోతుంది
ఎడపిల్ల ఏరాలితో సమానం
ఎడమచేత్తో తెలియక చేసేది కుడిచేత్తో తెలిసి అనుభవించాలి
ఎడ్డెమంటే తెడ్డెమన్నట్లు
ఎత్తివచ్చిన కాపురానికి ఏ కాలూనినా ఒక్కటే
ఎత్తుకున్న బిడ్డ మొత్తుకున్నా దిగదు
ఎత్తుకు పైఎత్తు
ఎత్తుబారం మొత్తుకోళ్ళు
ఎత్తువారి బిడ్డ
ఎత్తెత్తి అడుగులేస్తే పుల్లాకుల మీద పడ్డాయట
ఎత్తేవాడుంటే ఏకులబుట్టా బరువే
ఎద పొంగుతోంది - నా వన్నెలు చిన్నెలు చూడమన్నదట
ఎదురు అన్నది మాట - ఎదాన పెట్టింది వాత
ఎదుట ఉన్నవాడు పెళ్ళికొడుకు
ఎదుట లేకుంటే ఎదలో వుండదు
ఎదురింట్లో పొయ్యి మండితే తన పొయ్యిలో నీళ్ళు పోసుకున్నట్లు
ఎదురుగుండా అద్దముంటే వెక్కిరించుకో బుద్ధి
ఎదురు తిరిగిన కుక్క, ఏదుపంది ఒక్కటే
ఎదురు పడిన వాడే నా మొగుడు అన్నట్లు
ఎద్దు ఎండకు లాగు - దున్న నీడకు లాగు
ఎద్దుకు, ఎనుబోతుకు లంకె వేసినట్లు

ఎద్దుకేమి తెలుసు అటుకుల రుచి?

ఎద్దు కొద్దీ సేద్యం - చద్ది కొద్దీ పయనం

ఎద్దు క్రొవ్వి ఆబోతుపై రంకె వేసినట్లు

ఎద్దుగా కలకాలం బ్రతికేకంటే ఆబోతుగా ఆరు నెలలు బ్రతికితే చాలు

ఎద్దును అడిగా గంట కట్టేది?

ఎద్దున్నవాడి సేద్యం చూడు - మంది వున్నవాడి బలం చూడు

ఎద్దు పుండు కాకికి ముద్దా?

ఎద్దు బీదదయితే చేను బీద

ఎద్దు మంచిదయితే సంత కెందుకు వెళుతుందిట?

ఎద్దులా ఉన్నావు పని చేయలేవా?

ఎద్దులా తిని మొద్దులా నిద్ర పోయినట్లు

ఎద్దువలె కుక్కను పెంచి తానే మొరిగినట్లు

ఎద్దు లేని సేద్యం చద్ది లేని పయనం

ఎన్నడూ దొరకనమ్మకు ఏగానీ దొరికితే ముడిమీద ముడి ఏడు ముళ్ళు వేసిందట

ఎన్నాళ్ళున్నా అత్తారింటికి పోకతప్పదు

ఎన్ని పుటాలు పెట్టినా పుట్టుకతో వచ్చిన బుధ్ధి పోదు

ఎన్ని విద్యలయినా కుల విద్యకు సాటిరావు

ఎన్నో వ్రణాలు కోసానుగానీ, నా వ్రణమంత బాధలేదు అన్నాడట

ఎముకలేని నాలుక ఎట్లా త్రిప్పినా తిరుగుతుంది

ఎముక లేని నాలుక ఏమయినా పలుకుతుంది

ఎరగని ఊళ్ళో మొరగని కుక్క

ఎరువుసొమ్ములు బరువుచేటు - తియ్యా పెట్టా తీపులచేటు - అందులో ఒకటి పోతే అప్పుల చేటు

ఎరువు వుంటే వెట్టివాడూ సేద్యగాడే

ఎరువు పెట్టిన చేను - ఏలుబడి అయిన కోడలు

ఎరువు లేని చేను - వేగంలేని ఏరూ ఒకటే

ఎరువు లేని పైరు - పరువు లేని వూరూ ఒక్కటే

ఎఱను వేసి చేపను పట్టినట్లు

ఎఱుక పిడికెడు ధనము

ఎఱ్ఱ కోమటినీ నల్ల బ్రాహ్మడినీ నమ్మరాదు

ఎఱ్ఱభూమి పంట ఒకనాటి మాట

ఎలుకమీద కోపంతో ఇంటికి నిప్పంటించుకొన్నట్లు

ఎల్లయ్యకు ఎడ్లు లేవు, మల్లయ్యకు బండ్లు లేవు తెల్లవార్లూ బాడుగ తోలారుట

ఎవడి కంపు వాడికింపు

ఎవడి నోటికంపు వాడికి తెలియదు

ఎవడు త్రవ్వుకున్న గోతిలో వాడే పడతాడు

ఎవరి ఏడుపు వాళ్ళకే తగులుతుంది

ఎవరి పిచ్చి వారికి ఆనందం

ఎవరికి పుట్టిన బిడ్డరా ఎక్కి ఎక్కి ఏడ్వటానికి?

ఎవరికి పెట్టావే దండమంటే మీలో బుద్ధిహీనుడికి అన్నదట

ఎవరికి వారే యమునాతీరే

ఎవరి పాపాన వాళ్ళే పోతారన్నట్లు

ఎవరి ప్రాణం వారికి తీపి

ఎవరి బిడ్డ వారికి ముద్దు

ఎవరి ముడ్డి క్రిందకి నీళ్ళు వస్తే వాళ్ళే లేస్తారు

ఎవరూ లేకపోతే అక్క మొగుడే దిక్కు

ఎసట్లో గింజలన్నీ పట్టి చూడాలా?

—♦ ఏ ♦—

ఏ ఆకు రాలినా ఈతాకు రాలదు

ఏ ఎండకా గొడుగు పట్టినట్లు

ఏకాంతంలో కాంతా కలాపాలే ముద్దన్నట్లు

ఏ కర్రకు నిప్పంటుకుంటే ఆ కర్రే కాలుతుంది

ఏకాదశి ఇంటికి శివరాత్రి వెళ్ళినట్లు

ఏ కాలు జారినా పిర్రకే మోసం

ఏకుతో తాకితే మోకుతో కొడతారు

ఏకులాగ వచ్చి మేకులాగా అయినట్లు

ఏ గాలికా చాప యెత్తినట్లు

ఏ గుంటనీరు ఆ గుంటకేనన్నట్లు

ఏ గూటి చిలక ఆ గూటి పలుకు పలుకుతుంది

ఏ గూటి పక్షి ఆ గూటికే

ఏ గ్రహం పట్టినా ఆగ్రహం పట్టరాదు

ఏ చెట్టూ లేనిచోట ఆముదపుచెట్టు మహావృక్షం

ఏటవతల యిచ్చేకన్నా యేట్లో పారేయటం ఉత్తమం

ఏటి ఈతకు లంక మేత సరి

ఏటి వొడ్డు చేను ఏరు వస్తే ఉంటుందా?

ఏటి వొడ్డు చేనుకు మాటిమాటికి భయం

ఏటికి ఎదురీదినట్లు
ఏటికి లాగితే కోటికీ - కోటికి లాగితే ఏటికీ అన్నట్లు
ఏటిగట్టు దాని మాట యెన్నడూ నమ్మరాదు
ఏటిముందర - కూటిముందర తడవ సెయ్యకు
ఏటివంక లెవరు తీరుస్తారు?
ఏటివరద - నోటిదురద రెండూ ఒక్కటే
ఏటుకు ఏటు - మాటకు మాట
ఏట్లో పారే నీరు యెవరు త్రాగితేనేం?
ఏట్లో వేసినా యెంచి వేయాలి
ఏడవగలిగితే ఏడ్చేకొద్దీ వ్యవసాయం
ఏడవనేర్చిస్తేనే వ్యవసాయం
ఏడ్చి ముఖం కడుక్కున్నట్లు
ఏడు కురచలు చూచి యెద్దు కొనాలి
ఏడుపులో ఏడుపు
ఏడుపులో ఎడమ చేయి అన్నట్లు
ఏడు మాటలు మాట్లాడినా ఏడడుగులు నడిచినా గుణం తెలుస్తుంది
ఏడు మెతుకులు కతికితే ఏనుగంత బలం
ఏడుస్తూ ఏరువాక సాగిస్తే కాడీ, మోకూ దొంగలు యెత్తుకుపోయారట
ఏడ్చేదాని ఎడమచేతి క్రిందా, కుట్టేదాని కుడిచేతి క్రిందా కూర్చోరాదన్నట్లు
ఏడ్చేదాని మొగుడు వస్తే నా మొగుడూ వస్తాడు అన్నట్లు
ఏడ్చేవాడిని చూచి నవ్వినట్లు
ఏతాము పాటకు ఎదురుపాట లేదు
ఏ దారి అంటే గోదారి అన్నట్లు
ఏదుంతిన్నా ఏకాదశే పందుంతిన్నా పరగడుపే
ఏ దేముడు వరమిచ్చినా మొగుడు లేందే పిల్లలు పుట్టరు
ఏనుగంత తండ్రి ఉండే కంటే ఎలుకంత తల్లి మేలు
ఏనుగుకు వెలక్కాయలు లొటలొట
ఏనుగు తొండమూ తిరుగుబోతు ముండ వూరుకోవు
ఏనుగు దాహానికి చూరునీళ్ళా?
ఏనుగు నిచ్చి అంకుశం దాచుకున్నట్లు
ఏనుగును చూచి కుక్కలు మొరిగినట్లు
ఏనుగు బ్రతికినా వెయ్యే చచ్చినా వెయ్యే
ఏనుగుమీద ఈగ వాలినట్లు

ఏనుగులు తినేవాడికి పినుగుల పిండాకూడా!

ఏనుగులే గాలికి కొట్టుకు పోతుంటే, పుల్లాకు నా సంగతేమిటి అన్నదట

ఏ పని చేసినా పొయ్యిలో ఏకులు దాచుకున్నట్లే

ఏ పాటు తప్పినా సాపాటు తప్పదు

ఏ పుట్టలో ఏ పాముందో?

ఏ పూజ తప్పినా పొట్టపూజ తప్పదు

ఏబ్రాసికి పనెక్కువ - లోభికి ఖర్చెక్కువ

ఏ మందలో పట్టినా, మన మందలో ఈనితే సరి

ఏమి చేసుకుని బ్రతకనమ్మా అంటే నోరు చేసుకుని బ్రతకమన్నట్లు

ఏమి చేస్తున్నావురా అంటే పారబోసి యెత్తుతున్నా అన్నాట్ట

ఏమీ ఎరుగని పిల్ల మామను మరిగిందట

ఏమీ ఎరుగని వాడు చీరముడి, పోకముడి విప్పి ఆశ్చర్యంగా చూసాడట

ఏమీ తోచనమ్మ తోటికోడలు పుట్టింటికి పోయిందట

ఏమీ లేకపోతే మూట విప్పి మళ్ళీ కట్టమన్నట్లు

ఏమీ లేనమ్మకు యేడ్పులే శరణ్యం

ఏమీ లేనివానికి ఏతులు లావు - స్వాములవారికి జడలు లావు

ఎముకలు విరిగేటట్లు పనిచేస్తే దంతాలు అరిగేటట్లు తినవచ్చు

ఏరా బడాయిబావా అంటే ఏమే గుడ్డి కంటి మరదలా అన్నాడట

ఏ రాయి అయితేనేమి పండ్లూడ గొట్టుకోవటానికి!

ఏ రేవుకు వెళ్ళినా ముళ్ళపరిగే దొరికిందన్నట్లు

ఏరు యెన్ని వంకలు పోయినా కలిసేది సముద్రంలోనే

ఏరు యెంతపారినా కుక్కకు గతుకునీళ్ళే

ఏరు ఏడామడలదూరం వుండగానే చీరవిప్పి చంకలో పెట్టుకున్నదట

ఏరు దాటి తెప్ప తగలేసినట్లు

ఏరు పోయిందే పోక - యేలిక చెప్పిందే తీర్పు

ఏరు ముందా? ఏకాదశి ముందా?

ఏరు మూరెడు తీస్తే - కొలను బారెడు తీస్తుంది

ఏలటానికి వూళ్ళు లేకపోవచ్చుకానీ బిచ్చమెత్తుకు తినటానికి వూళ్ళే లేవా?

ఏలేవాడి యెద్దు పోతేనేం - కాచేవాడి కన్ను పోతేనేం?

ఏళ్ళు యెగసన - బుద్ధి దిగసన

ఏవాడ చిలుక ఆవాడ పలుకు పలుకుతుంది

ఏ వేషం వేస్తేనేం? గ్రాస మొస్తుంది గదా!

ఏ వేషం వచ్చినా దివిటీ వానికే చేటు

—♦ ఐ ♦—

ఐదు నిముషాల సుఖానికి మరుజన్మ నెత్తాలి అందిట
ఐశ్వర్య దేవత హలంలోనే వుంది
ఐశ్వర్యానికి అంతం లేదు - దారిద్ర్యానికి మొదలూలేదు

—♦ ఒ ♦—

ఒంటరి వాని పాటు యింటికి రాదు
ఒంటి కంటే జంట మేలు
ఒంటికి ఓర్వలేనమ్మ రెంటికి ఓరుస్తుందా?
ఒంటి చేతి దాహం - ఒక నాలి పొందు తనివి తీరవు
ఒంటి మీద బట్టలు తొలగకుండా శృంగారం సాగిద్దాం రారా అందట
ఒంటెద్దు సేద్యం - ఒరిగాలు నొప్పి
ఒంటేలుకు పోతే రెండు వేళ్ళకు వచ్చిందట
ఒక ఊరి కరణం యింకొక వూరికి వెట్టి
ఒక ఒరలో రెండు కత్తు లిముడునా?
ఒక కంట పాలు - ఒక కంట నీరు
ఒక కంట సున్నం - మరో కంట వెన్న
ఒక కన్ను కన్నూ కాదు - ఒక కొడుకు కొడుకూ కాదు - ఒక చెట్టు తోపూ కాదు
ఒక కొప్పులో రెండు జడలిమడవు
ఒక చెట్టు కాయలే ఒకటిగా వుండవు
ఒక చెయ్యి తట్టితే చప్పుడవుతుందా?
ఒక చేతి వ్రేళ్ళు ఒకటిగా ఉండవు
ఒకడికున్నదని ఏడిస్తే ఒక కన్ను పోయింది - తనకు లేదని ఏడిస్తే రెండో కన్ను పోయింది
ఒకడిని చూస్తే పెట్టబుద్ధి - ఉంకొకడిని చూస్తే మెట్టబుద్ధి
ఒకడి పాటు - పదిమంది సాపాటు
ఒకడు తిమి - ఇంకొకడు తిమింగలము
ఒకనాటి పెళ్ళికి ముఖమంతా కాటుకన్నట్లు
ఒకనాటి భాగోతానికి మూతి మీసాలు గొరిగించుకున్నట్లు
ఒకనాటి సుఖం - ఆరు నెలల కష్టం
ఒకనాడు ధారణ - ఒకనాడు పారణ
ఒక పుట్టలో పెడితే వెయ్యి పుట్టల్లోంచి పైకి వచ్చినట్లు
ఒక పూట తిన్నమ్మ ఓర్చుకుంటే ముప్పొద్దులా మెక్కినమ్మ మూర్ఛపోయిందట
ఒకరి కలిమి వేరొకరికి యేడ్పు

ఒకరికి పుట్టి - కొందరికి పుట్టి - అర్ధరాత్రి అందరికి పుట్టినట్లు
ఒకరిద్దరిని చంపితేగానీ వైద్యుడు కాలేడు
ఒకరికైతే ఓపినంత - తనదైతే తగరమంత
ఒకరు యేటికి తీస్తే మరొకరు కాటికి తీసినట్లు
ఒకరేం పెట్ట - మనమేం తిన - వండుకునేదాకా వుండవే ఓ మనసా! అన్నట్లు
ఒక వూరికి వేయి త్రోవలు
ఒకే జోడు అందరికీ సరిపోతుందా?
ఒకే తొడిమ - రెండు కాయలు
ఒకే దెబ్బకు రెండు పిట్టలు
ఒక పుస్తె తెగితే వేయి పుస్తెలల్లాడతాయి
ఒక్కొక్క చినుకే వాన అవుతుంది
ఒక్కొక్క రాయి తీస్తుంటే కొండ అయినా తరుగుతుంది
ఒదిగేవారేగానీ, తీర్చేవారుండరు
ఒట్టు పోయి గట్టెక్కే - తాను పోయి చెట్టెక్కె
ఒడిలో పెడుదునా? దడిలో పెడుదునా? అన్నట్లు
ఒయ్యారం ఊఁ అంటే సింగారం ఎరుపెక్కిందిట
ఒరుపు కోరుస్తారుగానీ తడుపు కోర్వరు
ఒల్లని మగనికి తలంబ్రాలు పోసినట్లు
ఒళ్ళు వంగనమ్మ కాలిమట్టెలకు కందిపోయిందట
ఒళ్ళు వంగనివాడు దొంగలలో కలిసినాడట
ఒళ్ళు వంగనివారికి ఊరు అచ్చిరాదు
ఒళ్ళెరుగని శివము - మనసెరుగని కల్ల వుంటుందా?

—♦ ఓ ♦—

ఓంకారంలేని మంత్రం - అధికారంలేని హోదా ఒకటే
ఓనమాలు రానివాడు లెక్కలు వేసినట్లు
ఓటి కుండలో నీళ్ళు
ఓడ ఎక్కేదాకా ఓడమల్లయ్య - ఓడ దిగిన తర్వాత బోడి మల్లయ్య
ఓడలు బండ్లు - బండ్లు ఓడలు అవుతాయి
ఓడు ఓడంటే మొత్తమంతా ఓడన్నట్లు
ఓదార్చేకొద్దీ యేడ్చే బిడ్డవంటివి కష్టాలు
ఓనమాలే బుక్కులు, ఒక్కటీ రెండే లెక్కలు
ఓపని వాడు కోరందీ, ఒంటరివాడు ఆడనిదీ లేదు

ఓపని వారికి వద్దన్నవారే తల్లిదండ్రులు
ఓపలేని అత్తకు వంకలేని కోడలు
ఓర్చలేనమ్మ ఓడిన నిప్పులు కట్టుకుంటే ఒడీ, దడీ కాలినవట
ఓర్చితే ఓరుగల్లు పట్టణమవుతుంది
ఓలి తక్కువని గుడ్డిదాన్ని పెళ్ళి చేసుకుంటే, కుండలన్నీ పగలగొట్టిందట

—♦ ఔ ♦—

ఓలీ! ఓలీ! నీవు వడ్లు దంచు, నేను పక్కలెగరేస్తాను అన్నట్లు
ఔననటానికీ, కాదనటానికీ అత్తకు అధికారం గానీ కోడలికేం వుంటుంది?
ఔను - కాదు అనే మాటలెంత చిన్నవో వాటిని అనటం అంత కష్టం
ఔషధానికీ అపథ్యానికీ చెల్లు - రోగం పైపెచ్చు

——♦——

—♦ క ♦—

కంగారులో హడావుడి అన్నట్లు
కంచం, చెంబు బయటపారేసి రాయి రప్ప లోపల వేసుకున్నట్లు
కంచం పొత్తేగానీ, మంచం పొత్తు లేదు
కంచానికి ఒక్కడు - మంచానికి యిద్దరు
కంచు మ్రోగునట్లు కనకంబు మ్రోగునా?
కంచె మంచిది కాకపోతే చేను కొల్లబోతుంది
కంచెమీద పడ్డ గుడ్డను మెల్లగా తీయాలి
కంచెలేని చేను, తల్లిలేని బిడ్డ ఒక్కటే
కంచె వేసినదే కమతమన్నట్లు
కంచే చేనుమేస్తే కాపేమి చేయగలడు?
కంటికింపైతే నోటికీ యింపే
కంటికి తగిలే పుల్లను - కాలికి తగిలే పుల్లను కనిపెట్టి తిరగాలి
కంటికి రెప్ప దూరమా?
కంటికి రెప్ప - కాలికి చెప్పు
కంటివంటి ప్రకాశం లేదు - మంటివంటి ఆధారం లేదు
కండలేనివానికే గండం
కందం చెప్పినవాడు కవి - పందిని పొడిచినవాడు బంటు
కందకు లేదు, చేమకు లేదు, తోటకూర కెందుకు దురద?
కందకు లేని దురద కత్తిపీట కెందుకు?
కంది పండితే కరువు తీరుతుంది
కంప తొడుగు ఈడ్చినట్లు
కంపలో పడ్డ గొడ్డువలె
కంబళిలో తింటూ బొచ్చు ఏరినట్లు
కంసాలింటికెడితే బంగారమంటదుగానీ, కుమ్మరింటికెడితేమాత్రం మట్టి అంటుకుంటుంది
కంసాలికూడు కాకులు కూడా ముట్టవు
కంసాలి బర్రెనమ్ముతున్నాడు, లోపల లక్కవుందేమో చూడరా అన్నట్లు
కంసాలి దొంగతనం కంసాలికే తెలుస్తుంది
కక్కినకుక్క వద్దకూ కన్నకుక్క వద్దకూ కానివాణ్ణయినా పంపరాదు
కక్కిన కూటికి ఆశించినట్లు
కక్కుర్తి మొగుడు పెళ్ళాం కడుపునొప్పి బాధ ఎరుగడు
కక్కుర్తి పడ్డా కడుపు నిండాలి

కక్కొచ్చినా కల్యాణమొచ్చినా ఆగవు

కటికవానికి కత్తి అందించినట్లు

కట్టని నోరూ, కట్టలేని నదీ ప్రమాదకరం

కట్టిన యింటికి వంకలు చెప్పేవారు మెండు

కట్టిన యిల్లు - పెట్టిన పొయ్యి

కట్టిన వారు ఒకరైతే కాపురం చేసేవారు ఇంకొకరు

కట్టినవాని కొక యిల్లయితే అద్దెకున్న వానికి అన్నీ యిళ్ళే

కట్టుకొన్న పెండ్లామే చేయాలి - కన్నతల్లే చేయాలి

కట్టుకొన్న మగడు - పెట్టెనున్న నగలు

కట్టుకొన్న వాడికంటే వుంచుకున్న వాడి మీదే ప్రేమ ఎక్కువ

కట్టు లేని ఊరు - గట్టు లేని చెరువు

కట్టెవంకర పొయ్యే తీరుస్తుంది

కట్టేవి కాషాయాలు - చేసేవి దొమ్మరి పనులు

కడగా పోయే శనీశ్వరుడా మా యింటిదాకా వచ్చి పొమ్మన్నట్లు

కడచిన దానికి వగచుట యేల?

కడవంత గుమ్మడికాయ అయినా కత్తిపీటకు లోకువే

కడివెడు పాలలో ఒక్క ఉప్పుకల్లు

కడుపా కళ్ళేపల్లి చెరువా?

కడుపా - చెరువా?

కడుపుకు పెట్టిందే కన్నతల్లి

కడుపు కూటికేడిస్తే - కొప్పు పూలకేడ్చిందట

కడుపు చించుకుంటే కాళ్ళ మీద పడుతుంది

కడుపు చించుకున్నా గారడీ విద్యే అన్నట్లు

కడుపు నొప్పికి కంట్లో కలికం పెట్టినట్లు

కడుపు నిండితే గారెలు వగరు

కడుపుతో ఉన్నమ్మ కనక మానదు - వండుకున్నమ్మ తినక మానదు

కడుపున పుట్టిన బిడ్డ - కొంగున కట్టిన రూక ఆదుకుంటాయి

కడుపు నిండిన బేరాలు - కడుపు నిండిన మాటలు

కడుపు మంట

కడుపులో ఎట్లా వుంటే కాపురమట్లా వుంటుంది

కడుపులో చల్ల కదలకుండా

కడుపులోని మంట కానరాని మంట

కడుపులో లేని ప్రేమ కౌగిలించుకుంటే వస్తుందా?

కడుపులో లేని శాంతి కౌగిలింతలో దొరుకుతుందా?
కడుపు వస్తే కనే తీరాలి
కడుపే కైలాసం - యిల్లే వైకుంఠం
కతికితే అతకదు
కత్తి తలగడకాదు - కల నిజం కాదు
కత్తిపోటు తప్పినా కలం పోటు తప్పదు
కత్తిమీద సాము
కత్తు కలిస్తే పొత్తు నిలుస్తుంది
కత్తెరలో వాన కనకపు పంట
కథ అడ్డం తిరిగింది
కథ కంచికీ - మన మింటికీ
కథకు కాళ్ళు లేవు - ముంతకు చెవులు లేవు
కదిపితే కందిరీగల తుట్టె
కదిలిస్తే కంపు
కదిలిస్తే గచ్చుపొద
కని గ్రుడ్డి, విని చెవుడు
కనిపెంచిననాడు కొడుకులుగానీ, కోడళ్ళు వచ్చాక కొడుకులా?
కనుమునాడు కాకి అయినా కదలదు
కనుమునాడు కాకి గూడా మునుగుతుంది
కనుమునాడు మినుము కొరకాలి
కన్నతల్లికి కడుపుకు పెడితే, పినతల్లికి పిర్రకాలిందట
కన్నతల్లికైనా మరుగుండాలి
కన్నమ్మకే పొగరు - ఉన్నమ్మకే పొగరు
కన్నామేగానీ, కడుపులో పెట్టుకుంటామా?
కన్ను ఎరుగకున్న కడుపు ఎరుగుతుంది
కన్ను గుడ్డిదయితే కడుపు గుడ్డిదా?
కన్ను చూచి కాటుక - పిర్ర చూచి పీట
కన్ను చూచిన దానిని నమ్ము - చెవి విన్నదానిని నమ్ము
కన్ను పోయేంత కాటుక ఎందుకు?
కన్ను ఎర్రబడ్డా, మిన్నెర్రబడ్డా కారక మానవు
కన్నూ మనదే - వేలూ మనదే అని పొడుచుకుంటామా?
కన్నె నిచ్చినవాణ్నీ, కన్ను యిచ్చినవాణ్నీ కడవరకూ మరువరాదు
కన్నొకటి లేదు గానీ కాంతుడు కాడా?

కన్యలో చల్లితే ఊదుకుని తినటానికయినా ఉండవు
కపటము బయట దేవుడు - ఇంట్లో దయ్యము
కప్పకాటు - బాపనపోటు లేవు
కప్పలు కూస్తే వర్షం పడుతుంది
కప్పి పెట్టుకుంటే కంపు కొట్టదా?
కమ్మ అండ గాదు - తుమ్మ నీడ కాదు
కమ్మకు వరస లేదు - కప్పకు తోక లేదు
కమ్మగుట్టు గడప దాటదు
కమ్మని రోగాలూ, తియ్యని మందులూ వుంటాయా
కమ్మనీ, తుమ్మనీ నమ్మరాదు
కమ్మరి వీధిలో సూదులమ్మినట్లు
కయ్యానికైనా, వియ్యానికైనా సమవుజ్జీ కావాలి
కరక్కాయ - కన్నతల్లి
కరణం, కాపూ నా ప్రక్కనుంటే కొట్టరా మొగుడా ఎట్లా కొడతావో చూస్తా అందట
కరణంతో కంటు కాటికి పోయినా తప్పదు
కరణం సాధువూ కాడు - కాకి తెలుపూ కాదు
కరణానికీ కాపుకీ జత - ఉలికీ గూటానికీ జత
కరణానికి తిట్టు దోషం - చాకలికి ముట్టు దోషం లేదు
కరణాన్ని, కంసాలిని కాటికి పోయినా నమ్మరాదు
కరణాలూ కాపులూ ఏకమయితే కాకులు కూడా ఎగురలేవు
కరవమంటే కప్పకు కోపం - విడవమంటే పాముకు కోపం
కరువుకు దాసరులైతే పదాలెక్కడ వస్తాయి?
కరివేపాకు కోసేవాడే వాడినట్లు
కరువుకాలంలో ఒల్లనివాడు పంటకాలంలో పంపమని వచ్చాడట
కరువుకు గ్రహణాలు మెండు
కరువునాటి కష్టాలుండవు గానీ కష్టాలనాటి మాటలుంటాయి
కరువులో అధికమాసం అన్నట్లు
కరువు మానుప పంట - మిడతల మానప పంట
కరువులో అరువు అన్నట్లు
కరువులో కవల పిల్లలు
కర్మ ఛండాలుని కంటే - జాతి ఛండాలుడు మేలు
కర్మకి అంతం లేదు
కర్కాటకం చిందిస్తే కాటకముండదు

కర్కాటకం కురిస్తే కాడిమోకు తడవదు
కర్ణుడు లేని భారతం - శొంఠి లేని కషాయం ఒక్కటే
కర్ణునితో భారతం సరి - కార్తీకంతో వానలు సరి
కర్ర చేత లేని వాణ్ణి గొర్రె కూడా కరుస్తుంది
కర్ర విరగకుండా - పాము చావకుండా
కర్రు అరిగితేనే కాపు బ్రతుకు
కలకాలం ఆపదలు కాపురముంటాయా?
కలకాలపు దొంగ ఒకరోజు దొరుకుతాడు
కల్పవృక్షాన్ని కాఫీపొడి అడిగినట్లు
కలల అలజడి కవ్వింతల రాజ్యం అన్నట్లు
కలలో జరిగింది ఇలలో జరగదు
కలలో భోగం కలతోటే సరి
కలవారింటి ఆడపడుచుకు కాకరకాయ కానరాదు
కల్ల పసిడికి కాంతి మెండు
కలిగినదంతా కడుపు కోసమే - ఎంత పెంచినా కాటి కోసమే
కలిగిన వారికి అందరూ చుట్టాలే
కలిగినమ్మ గాదె తీసేటప్పటికి లేనమ్మ ప్రాణం పోయిందట
కలిగినమ్మ రంకు - కాషాయ బొంకు ఒక్కటే
కలిపి కొట్టరా కావేటి రంగా!
కలిమి ఉన్నంత సేపే బలగము
కలిమికి పొంగరాదు - లేమికి క్రుంగరాదు
కలిమి గలవాడే కులము గలవాడు
కలిమిగల లోభికన్నా పేద మేలు
కలిమి లేములు కావడి కుండలు
కలిసొచ్చే కాలానికి కుందేలు వంటింట్లోకి వస్తుంది
కలిసొచ్చే కాలానికి నడిచొచ్చే పిల్లలు
కలుపు తీయని మడి - దేవుడు లేని గుడి
కలుపు తీయనివారికి కసువే మిగుల్తుంది
కల్యాణానికి ఒకరు వొస్తే కన్నం వేయటానికి ఇంకొకరొస్తారు
కళ్ళలో నీటిని తుడవగలంగానీ కడుపులో బాధ తుడవలేం
కళ్ళు ఆర్పే అమ్మ ఇళ్ళు ఆర్పుతుంది
కళ్ళు ఉంటేనే కాటుక
కళ్ళు కళ్ళు సై అంటే కౌగిళ్ళే మల్లెపందిరి అన్నట్లు

కళ్ళు కావాలంటాయి - కడుపు వద్దంటుంది
కళ్ళు నెత్తి కొచ్చినట్లు
కళ్ళు పెద్దవి - కడుపు చిన్నది
కళ్ళుపోయిన తర్వాత సూర్యనమస్కారాలు చేసినట్లు
కళ్ళెం - పళ్ళెం పెద్దవిగా ఉండాలి
కవికీ - కంసాలికీ సీసం తేలిక
కవితకు మెప్పు - కాంతకు కొప్పు అందం
కవ్వింతల అల్లరికి కౌగిలింతల ఖైదు
కష్టపడి ఇల్లు కట్టి, కల్లుతాగి తగలబెట్టినట్లు
కష్టపడి సుఖపడమన్నారు
కష్ట సంపాదన - యిష్ట భోజనం
కష్టాలు కలకాలం కాపురం ఉండవు
కష్టే ఫలి
కసిపోనమ్మ మసి పూసుకున్నదట
కాంతా కనకాలే కయ్యాలకి మూలాలు
కాకి అరిస్తే చుట్టాలు వస్తారు
కాకి అరిస్తే భయపడి పక్కింటాయన్ని కౌగలించుకున్నదట
కాకి గూటిలో కోయిల పిల్లలాగా
కాకిపిల్ల కాకికి ముద్దు
కాకి ముక్కుకు దొండపండు
కాకులను కొట్టి, గ్రద్దలకు వేసినట్లు
కాకుల మధ్య కోయిల లాగా
కాకై కలకాలం మన్నేకంటే - హంసై ఆరునెలలున్నా చాలు
కాగల కార్యం గంధర్వులే తీర్చారన్నట్లు
కాచిన చెట్టుకే రాళ్ళ దెబ్బలు
కాటికి కాళ్ళు చాచినా కుటిలత్వం పోలేదు
కాటికి పోయినా కరణాన్ని నమ్మరాదు
కాటికి పోయినా కాసు తప్పదు
కాటిదగ్గర మాటలు కూటి దగ్గర వుండవు
కాటుక కళ్ళ వాడూ - కళ్ళార్పు వాడూ కొంపలు ముంచుతారు
కాడిక్రిందకు వచ్చిన గొడ్డు - చేతికంది వచ్చిన బిడ్డ
కాడిని మోసేవాడికి తెలుస్తుంది బరువు
కాని కాలానికి కర్రే పామై కరుస్తుంది

కాని కూడు తిన్నా కడుపు నిండాలి
కాని పనికి కష్టం మొండు
కానీకి కొబ్బరికాయ యిస్తారని కాశీదాకా పోయినట్లు
కాకున్నది కాక మానదు
కాపు - కరణం ఏకమయితే నీళ్ళు కూడా దొరకవు
కాపుకు విశ్వాసం లేదు - కందికి చమురు లేదు
కాపు బీదైతే కళ్ళం బీద
కాపురం గుట్టు - రోగం రట్టు
కాపురం చేసే కళ కాలు త్రొక్కేవేళే తెలుస్తుంది
కాపుల కష్టం - భూపుల సంపద
కాపుల చదువులు కాసుల నష్టం - బాపల సేద్యం భత్యం నష్టం
కాపుల జాతకాలు కరణాల కెరుక
కామానికి సిగ్గూ లజ్జా లేవు
కామానికి కండ్లు లేవు
కామి గాక మోక్షగామి కాలేడు
కాముని పట్నంలో కౌగిలి కట్నాలన్నట్లు
కామెర్ల రోగికి లోకం అంతా పచ్చగానే కనిపిస్తుంది
కాయని కడుపూ - కాయని చెట్టూ
కాయలో పత్తి కాయలో ఉండగానే సోమన్నకు ఆరుమూరలు నాకు పదిమూరలు అన్నట్లు
కారణం లేకుండా కార్యం పుట్టదు
కారాని కాలానికి రారాని పాట్లు
కారుచిచ్చుకు గాలి తోడైనట్లు
కార్యం అయ్యేదాకా తలవంచుకుంటే, కలకాలం తలెత్తుకు తిరగవచ్చు
కార్తీక మాసాన కడవలు కడిగే పొద్దుండదు
కార్తె ముందు ఉరిమినా, కార్యం ముందు వదరినా చెడుతాయి
కాలం గడిచి పోతుంది - మాట నిలిచిపోతుంది
కాలం తప్పిననాడు పై బట్టే పామై కరుస్తుంది
కాలం వచ్చి చిక్కింది గానీ లేడికి కాళ్ళు లేక కాదు
కాలమొక్కరీతిగా గడిపిన వాడే గడిచి బ్రతికిన వాడు
కాలికి చుట్టుకున్న పాము కరవక మానదు
కాలికి దూరమయితే కన్నుకు దూరమా?
కాలికి రాని చెప్పును కడగా వుంచమన్నారు
కాలికి వేస్తే మెడకు - మెడకు వేస్తే కాలికి

కాలికి బలపం కట్టుకు తిరిగినట్లు
కాలిది తీసి నెత్తికి రాచుకున్నట్లు
కాలు కాలిన పిల్లి వలె
కాలూ, చెయ్యి ఉన్నంతకాలం కాలం గడుస్తుంది
కాలు జారితే తీసుకోగలం - నోరు జారితే తీసుకోలేం
కాలు తడవకుండా సముద్రం దాటొచ్చుగానీ కన్ను తడవకుండా జీవితం దాటలేం
కాలు త్రొక్కిన వేళ - కంకణం కట్టినవేళ
కాలు నొచ్చినా, కన్ను నొచ్చినా చేసేవాళ్ళు కావాలి
కాలే గుడిసెకు పీకే వాసమే లాభం
కావలసినవన్నీ తాకట్టు పెడతా స్వంతం చేసుకుంటావా అందిట
కాళ్ళ తంతే పెరిగేది పుచ్చకాయ - కుళ్ళేది గుమ్మడి కాయ
కాళ్ళ దగ్గరకు వచ్చిన బేరం కాశీకి వెళ్ళినా దొరకదు
కాళిదాసు కవిత్వం కొంత - నా పైత్యం కొంత అన్నట్లు
కాశీకి పోయి కొంగ పియ్య తెచ్చినట్లు
కాశీకి పోయినవాడూ - కాటికి పోయినవాడూ ఒక్కటే
కాశీకి పోయినా కర్మ తప్పదు
కాషాయంపైన, కషాయంలోపల వుంటే ప్రయోజనం లేదు
కాసుకు కాలెత్తేదానికి కాశీ ఎందుకు?
కాసుకు గతి లేదు గానీ కోటికి కొంగు పట్టాడట
కాసులుగలమ్మ కట్టా విప్పా - వేషంకలమ్మ విడవా మడవా
కాసులు గలవాడే రాజు
కాస్త ఓడంటే అంతా ఓడినట్లు
కిందపడ్డా మీసాలకు మన్ను కాలేదన్నట్లు
కిందపడ్డా పైచేయి నాదే అన్నట్లు
కింద పెట్టిన పంటలుండవు - పైన పెట్టిన వానలుండవు
కిష్కింధాపుర అగ్రహారీకులు లాగా
కీడెంచి మేలెంచవలె
కీలెరిగి వాత పెట్టాలి
కుంచమంత కూతురుంటే మంచంలోనే కూడు
కుంటికులాసం ఇంటికి మోసం
కుంటి గాడిదకు జారిందే సాకు
కుంటివాడి తిప్పలు కుంటివాడివి - గూనివాడి తిప్పలు గూనివాడివి
కుంటి సాకులు - కొంటె మాటలు

కుంటి వాడయినా ఇంటి వాడే మేలు
కుండల దుమ్ము రోకళ్ళతో దులిపినట్లు
కుండ ఎప్పుడు వేరో కుదురూ అప్పుడే వేరు
కుండలు మూయను మూకుళ్ళున్నాయి కానీ - నోళ్ళను మూయ మూకుళ్ళు లేవు
కుండలు, చాటలు లేవని వండుకుతినటం మానుతామా?
కుండలో కూడు కుండలో వుండాలి - బిడ్డలు గుండ్రాయిల్లాగా వుండాలి
కుండల్లో గుర్రాలు తోలినట్లు
కుండ వేరయితే కులం వేరా?
కుందేటి కొమ్ము సాధించినట్లు
కుక్క కాటుకు చెప్పుదెబ్బ
కుక్కకు ఏ వేషం వేసినా మొరగక మానదు
కుక్క తెచ్చేవన్నీ గొడ్డలే
కుక్క తోక చక్కనౌతుందా?
కుక్క తోక పట్టుకుని గోదావరి ఈదినట్లు
కుక్కను తెచ్చి అందలంలో కూర్చోపెడితే కుచ్చులన్నీ తెగ కొరికిందట
కుక్కను ముద్దు చేస్తే మూతంతా నాకుతుంది
కుక్క బ్రతుకు - నక్క చావు
కుక్క బుద్ధి దాలిగుంటలో వున్నంతసేపే
కుక్క ముట్టిన కుండ
కుక్కలూ కుక్కలూ కాట్లాడుకుని కూటిలో దుమ్ము పోసుకుంటాయి
కుక్కలు చింపిన విస్తరిలాగా
కుక్క వస్తే రాయి దొరకదు - రాయి దొరికితే కుక్క రాదు
కుచేల సంతానంలాగా
కుట్టని రవిక చేతిలో వున్నా ఒకటే - ఏలని మొగుడు ఊరిలో వున్నా ఒకటే
కుట్టితే తేలు - కుట్టకుంటే కుమ్మరి పురుగు
కుట్టేవాడి కుడిచేతి క్రింద - చీదేవాడి ఎడమచేతి క్రింద ఉండరాదు
కుడికాలు పెడితే కుల క్షయం - ఎడమకాలు పెడితే వంశ క్షయం
కుడిచేత్తో యిచ్చి, ఎడమచేత్తో తీసుకున్నట్లు
కుడిచేత్తో చేసే దానం ఎడమచేయికి తెలియరాదు
కుడితిలో పడ్డ ఎలుకలాగా
కుడవబోతూ రుచు లడిగినట్లు
కుదువ సొమ్ముకు కొంత హాని
కుప్ప తగుల బెట్టి పేలాలు వేయించుకున్నట్లు

కుమ్మరి పురుగుకు మన్ను అంటుతుందా?
కుమ్మరి వీధిలో కుండలమ్మినట్లు
కుమ్మరాయిలో ఇత్తడి ముంతలు ఏరినట్లు
కుమ్మరి వారి కోడలు ఆము దగ్గరైనా కన్పించదా?
కుర్రవాడి గూర్చి అడగండిగానీ చెవుల కమ్మల విషయం మాత్రం అడగొద్దు అన్నట్లు
కులం కన్నా గుణం ప్రధానం
కులం కొద్దీ గుణం
కులం చెడ్డా గుణం దక్కవలె
కులమింటి కోతి అయినా మేలు
కులము చెరిచేవారే గానీ కూడు పెట్టే వారుండరు
కులము తక్కువ వాడు కూటికి ముందు
కుల మెరిగి కోడలిని - జాతి నెరిగి గొడ్డును తీసుకోవాలి
కులవిద్యకు సాటిలేదు గువ్వల చెన్నా
కులహీనమైనా వరహీనం కారాదు
కుళ్ళే వాళ్ళ ముందే కులకాలి
కుళ్ళే వాళ్ళ ముందే భగవంతుడు కులుకుతాడు
కూచమ్మ కూడబెడితే మాచమ్మ మాయం చేసిందట
కూటికి గతి లేదు గానీ మీసాలకు సంపంగ నూనె
కూటికి తక్కువైతే కులానికి తక్కువా?
కూటికి పేదయినా చేతకు బీద కాదు
కూటికుంటే కోటికున్నట్లే
కూటి కోసం కోటి విద్యలు
కూటి పేద తోడు పోగొట్టుకుంటాడు
కూడబెట్టిన వాడు కుడవ నేర్చునా?
కూడు తిని కుల మెంచినట్లు
కూడు ఎక్కువైతే కువ్వాడ మెక్కువ
కూడు పెట్టినామెను తొడ పొందు అడిగినట్లు
కూడూ, గుడ్డా అడక్కపోతే బిడ్డను సాకినట్లు సాకుతా నన్నాడట
కూడే కూడే కాపురాన్ని కూలదొయ్యకపోతే నేను నీ రంకు మొగుణ్ణే కాదు అన్నాడుట
కూతురని కుంచడిస్తే, తల్లని కంచెడు యిచ్చిందట
కూతురి పురుడు యింట్లో - కోడలి పురుడు అడవిలో
కూతురు కనకపోతే అల్లుడిమీద పడి ఏడ్చినట్లు
కూతురు చెడితే తప్పు తల్లిది

కూన అని పెంచితే గండ్డై కరవ వచ్చిందట
కూనలమ్మ సంగీతం వింటూంటే కూడు దొరికినట్లే!
కూపస్థ మండూకం లాగా
కూరకు తాలింపు - చీరకు ఝాడింపు
కూర లేని తిండి కుక్క తిండి
కూరిమిగల దినములలో నేరము లెన్నడును తోచవు
కూరిమి చెడితే అన్నీ దోషాలే
కూర్చుంటే కుక్క కఱవదు
కూర్చుంటే లేవలేడు గానీ, ఎగిరెగిరి తంతాడట
కూర్చున్నవానికి కుప్పలు - తిరిగేవానికి తిప్పలు
కూర్చుని తింటుంటే కొండలయినా కరిగిపోతాయి
కూర్చుని తింటుంటే గుళ్ళూ, గోపురాలూ ఆగవు
కూలికి వచ్చి పాలికి మాట్లాడినట్లు
కూలికి వచ్చి మానం దోచినట్లు
కూలివాడి ప్రొద్దా! కుంకవే ప్రొద్దా!
కూసే గాడిద వచ్చి మేసే గాడిదను చెఱచినట్లు
కృత్తిక, పునర్వసులు సత్తువ పంట
కృత్తికలో కుతికె పిసుకుడు
కృత్తికలో విత్తితే కుత్తుకలు నిండవు
కృష్ణా స్నానానికి కొండుభొట్లాజ్ఞా
కొంగు తడిస్తే చలిగానీ కోకంతా తడిస్తే చలేమిటి?
కొంగులాగితే రానిది కన్ను గీటితే వస్తుందా?
కొంగ జపము చేపల కోసమే
కొంగు తాకితే కోటి వరహాలు
కొంగున నిప్పు మూట కట్టుకొన్నట్లు
కొంటే రానిదే కొసరితే వస్తుందా?
కొండంత తెలివికంటే గోరంత కలిమి మేలు
కొండంత చీకటి - గోరంత దీపం
కొండంత దూదికి కొండంత నిప్పెందుకు?
కొండంత నిరాశ - గోరంత ఆశ
కొండంత దేవుణ్ణి కొండంత పత్రితో పూజించగలమా
కొండంత దేవుడికి గోరంత బెల్లం
కొండంత మొగుడే పోగా లేంది ఇవన్నీ యెందుకు అన్నదట

కొండంత రాగంతీసి గోరంత పదం చెప్పినట్లు
కొండ అద్దంలో కొంచెమే
కొండకు వెంట్రుక ముడివేసి లాగితే, వస్తే కొండ వస్తుంది, పోతే వెంట్రుక పోతుంది
కొండగాలికి పైట జారితే, అందగాడి చూపుకి చీర జారిందట
కొండ నాలుకకి మందువేస్తే ఉన్న నాలుక ఊడిపోయిందట
కొండను తలతో ఢీకొన్నట్లు
కొండను త్రవ్వి ఎలుకను పట్టినట్లు
కొండలి మంగలి పనిలాగా
కొండలు మ్రింగేవాడికి గుడులొక లెక్కా
కొండ మీద గోలేమిటంటే కోమటాళ్ళ రహస్యాలన్నట్లు
కొండముచ్చు పెళ్ళికి కోతి పేరంటాళ్ళు
కొండలు పిండి కొట్టినట్లు
కొండవీటి చేంతాడులాగా
కొండి మీటుడు - గోడ కెక్కుడు
కొంపకాలి ఏడుస్తుంటే నీళ్ళు కాచుకోనా అని అడిగినట్లు
కొక్కిరాయీ కొక్కిరాయీ ఎందుకు పుట్టావంటే చక్కని వాళ్ళను వెక్కిరించటానికి అన్నదట
కొట్టా వద్దు తిట్టా వద్దు వాడి చావు వాడే చస్తాడన్నట్లు
కొడితే కొట్టాడు కానీ క్రొత్తకోక పెట్టాడు
కొడుకు బాగుండాలి - కోడలు ముండమొయ్యాలన్నట్లు
కొడుకు మనవాడైతే కోడలు మనదౌతుందా?
కొడుకు ముద్దు - కోడలు మొద్దు
కొత్త అప్పుకు పోతే పాత అప్పు పైన బడ్డదట
కొత్త ఒక వింత - పాత ఒక రోత
కొత్త ఆవకాయ - కొత్త పెళ్ళాం
కొత్త కాపురం, కొత్త కత్తిపీట కొత్తలో కంటే కొంచెం పదును పడ్డాకే బాగుంటాయి
కొత్త కుండలో నీళ్ళు, కొత్త పెళ్ళాం బహు తీపి
కొత్తంత పండుగా లేదు - తల్లంత దయా లేదు
కొత్తది నేర్వలేడు - పాతది మరువలేడు
కొత్త నీరు వచ్చి పాతనీరు కొట్టుకుపోయినట్లు
కొత్త బిచ్చగాడు పొద్దెరుగడు
కొత్త వైద్యుని కంటే పాత రోగి మేలు
కొత్త సేద్యగాడు పొద్దెరుగడు
కొని తింటూంటే కోమటి నేస్తం

కొన్న దగ్గర కొసరుగాని, కొరిన దగ్గర కొసరా?

కొన్నంగడిలోనే మారు బేరమా?

కొన్నది వంకాయ - కొసరింది గుమ్మడికాయ

కొన్నవాడు తినక మానడు

కొన్నాళ్ళు చీకటి - కొన్నాళ్ళు వెన్నెల

కొప్పున్నామె ఎటు తిప్పినా అందమే

కొమ్ములు చూచి బేరమాడినట్లు

కొయ్యరా కొయ్యరా పోలిగా అంటే టంగుటూరి మిరియాలు తాటికాయలంత అన్నాడట

కొర్ర గింజంత కోడల్ని చూస్తే కొండంత అత్తకు చలిజ్వరం వచ్చిందట

కొరివితో తల గోక్కున్నట్లు

కొరివి పెట్టేవాడే కొడుకు

కొల్లేటి పంట కూటికే చాలదు

కొల్లేటి వ్యవసాయానికి కోత కూలి దండుగ

కొసరితేగానీ రుచి రాదు

కొసరి భోజనం పెట్టావ్ -మరి ఆ ముచ్చట కూడా తీర్చమన్నాడట

కో అంటే కోటిమంది

కోక కేకేస్తే రవిక రంకేసిందిట

కోక ముడి విప్పుతూ వరసలడిగినట్లు

కోకా, రైకా కలవని చోట చూపి ఊరించినట్లు

కోటలో పాగా వేసినట్లు

కోటి విద్యలు కూటి కొరకే

కోడలా! కోడలా! నీ భోగమెంతసేపే అంటే మా అత్త మాలపల్లినుంచి తిరిగి వచ్చిందాకా అందిట

కోడలి కన్నీళ్ళు కనబడతాయిగానీ, అత్త పెట్టే పెట్టు కనబడదు

కోడలికి బుద్ధి చెప్పి అత్త తెడ్డు నాకినట్లు

కోడలికి బుద్ధి చెప్పి అత్త ఱంకు పోయిందట

కోడలు గృహ ప్రవేశం - అత్త అగ్ని ప్రవేశం

కోడలు నలుపైతే కులమంతా నలుపే

కోడలు వచ్చిన వేళ - గొడ్డు వచ్చిన వేళ

కోడికి కులాసా లేదు - కోమటికి విశ్వాసం లేదు

కోడిగుడ్డుకు ఈకలు పీకినట్టు

కోడి రెక్కారవేస్తే గొప్పవాన

కోడీ, కుంపటీ లేకపోతే తెల్లారదా?

కోతలకు ఉత్తర కుమారుడు

కోతికి అద్దం చూపినట్లు
కోతికి కొబ్బరికాయ దొరికినట్లు
కోతి చస్తే గోడవతల పారేసినట్లు
కోతికి తేలు కుట్టినట్లు
కోతికి పుండయితే గోకా, నాకా
కోతికి బెల్లం, కోమటికి ధనం చూపరాదు
కోతి చావు, కోమటి అంకు ఒక్కటే
కోతి పంచాయితీ కొంప తీస్తుంది
కోతి పుండు బ్రహ్మరాక్షసి
కోతి రూపుకు గీత చక్కన - పాత గోడకు పూత చక్కన
కోపం గొప్పకు ముప్పు - హంగు అల్లరికి ముప్పు
కోపానికి పోయిన ముక్కు శాంతానికి రాదు
కోమటి యిల్లు కూలినట్లు
కోమటికులం పైసాకు తులం
కోమటికీ కోతికీ ముల్లె చూపరాదు
కోమటితో మాట - కోతితో సయ్యాట ప్రమాదాలు
కోమటికి లేమి - కంసాలికి కలిమి వుండదు
కోమటి సాక్ష్యం - బాపన వ్యవసాయం
కోమట్ల కొట్లాట - గోచీ వూగులాట
కోమలి తనువే కాముని ధనువు
కోమలాంగి సోకు కోనసీమ కొబ్బరి లాంటిదిట
కోరి అడిగితే కొమ్మెక్కుతారు
కోరి నెత్తికెత్తుకున్న దేవర దయ్యమై పట్టుకున్నట్టు
కోరి పిల్లనిస్తామంటే కులం తక్కువ అన్నట్లు
కోరుకున్న కోడలు వస్తే, నెత్తిమీద నిప్పులు పోస్తుంది
కోర్టులో గెలిచినవాడు యింట్లో ఏడిస్తే, ఓడినవాడు కోర్టులోనే ఏడుస్తాడు
కోర్టు కెక్కినవాడూ, గాడిద నెక్కినవాడూ ఒక్కటే
కౌగిలించి చేసుకునేవే ప్రేమ వందనాలు
కౌగిట్లో పరువాలు పడతియిచ్చే నజరానాలు
కౌగిలింతకన్న సుఖం లేదు - కాపురమంత మజా లేదు
కౌగిలింతలకే కన్నె తాపాలు (చెల్లు) అన్నట్లు
కౌగిలింతల బిగువెంతంటే నచ్చినవాడి శక్తంత అందిట
కౌగిలిహోరా మల్లెలజోరా తప్పితే కడుపుపండే మాటేమైనా వుందా? అందిట

కౌగిళ్ళ కట్నాలే సొగసులకు నజరానాలన్నట్లు
కౌగిళ్ళ గుసగుసలు కాముని దరహాసాలన్నట్లు
కౌగిళ్ళ పందిట్లో పూలంగి సేవలన్నట్లు
కౌగిళ్ళ బంధాలేసి బుగ్గల్లో మందారాలు పూయిస్తే అందాల గంధాలు పూస్తా అందిట
కౌగిళ్ళ స్వర్గాలు కాముని రాజమార్గాలు అన్నట్లు

—♦ ఖ ♦—

ఖొజ్జా మొగుడు పక్కలో వున్నా ఒక్కటే వీధిలో వున్నా ఒక్కటే

—♦ గ ♦—

గంగకు - దొంగకు - పంగకు తప్పులేదు
గంగలో మునిగినా కాకి హంస కాదు
గంగిగోవుపాలు గరిటెడైనా చాలు
గంజాయి తోటలో తులసి మొక్క
గంజి త్రాగేవాడికి మీసాలెత్తే వాడొకడు
గంజిలోకి ఉప్పేలేకుంటే పాలలోకి పంచదారట
గండం గడిచి పిండం బయటపడ్డట్లు
గంతకు తగిన బొంత
గంపలాభం చిల్లు తీసినట్లు
గజమూ మిధ్య - పలాయనమూ మిధ్య అన్నట్లు
గజ్జి ఉన్నవాడికి లజ్జ వుండదు
గట్టిగా ఆయుష్యముంటే గరిక నూరిపోసినా బ్రతుకుతాడు
గట్టిగా తిడితే గాలిలో కలిసిపోతుంది - తనలో తిట్టుకుంటే తనకు తగుల్తుంది
గట్టుమీద వానికి గప్పాలెక్కువ
గడ ఎక్కు తిమ్మన్నా - గంతులు వేయి తిమ్మన్నా అన్నట్లు
గడించేది ఒకడు - అనుభవించేది మరొకడు
గడించే వాడొకడు - గుణించే వాడొకడు
గడిచి బ్రతికినామని గంతులు వేయరాదు
గడ్డివాము దగ్గర కుక్కలాగా
గడ్డంకాలి ఏడుస్తుంటే చుట్టకు నిప్పడిగినట్లు
గడ్డ గడ్డకు గ్రుక్కెడు నీళ్ళు త్రాగినా రెడ్డే వ్యవసాయం చేయాలి
గడ్డ పలుగులు గాలికి కొట్టుకుపోతూంటే పుల్లాకు నా గతేంటి అన్నదట
గడియ పురసత్తు లేదు - గవ్వ ఆదాయం లేదు

గడ్డివామిలో సూది వెదికినట్లు

గతజల సేతు బంధనము

గతి చెడినా మతి చెడరాదు

గతిమాలిన వాడికి కుతిక లావు

గతిలేనమ్మకు గంజే పానకం

గద్దించే అత్త - మర్దించే మామ

గబ్బిలంలాగా అటు పక్షీ కాదు - ఇటు జంతువూ కాదు

గబ్బిలాయి ముఖంలాగా

గయ్యాళి, గచ్చపొద ఒకటే

గరిక మేసిన గాడిద చస్తుందిగానీ, గరిక చావదు

గురుడాయ లెస్సా అంటే శేషాయ లెస్సా అన్నట్లు

గరుత్మంతుణ్ణి చూచిన పాములాగా

గర్భాదానం నాటి ముచ్చట్లు లంఖణాలలో తలచుకొన్నట్లు

గర్భాదానానికి రమ్మని జాబువ్రాస్తే నాకు తీరికలేదు నేనున్నట్లుగానే జరిపించండని జాబు వ్రాసాట్ట

గాజుల చెయ్యి గలగల్లాడితే యిల్లు కళకళలాడుతుంది

గాటిలో కుక్క గడ్డి తినదు, తిననీయదు

గాడి తప్పిన బండివలె

గాడిదకేమి తెలుసు గంధపు వాసన?

గాడిదగుడ్డు

గాడిదకు గడ్డివేసి, ఆవును పాలిమ్మన్నట్లు

గాడిదకు భోగినీళ్ళు పోస్తే బూడిదలో పొర్లాడిందట

గాడిదతో సేద్యం కాలి తాపులకే

గాడిదలతో సేద్యం చేస్తూ కాలి తన్నులకు జడిస్తే ఎట్లా?

గాడిద పుండుకు బూడిద మందు

గాడిద సంగీతానికి ఒంటె ఆశ్చర్యపోతే - ఒంటె అందానికి గాడిద ఆశ్చర్యపోయిందట

గాదె క్రింద ఎలుక గాదె క్రిందే బ్రతకాలి

గాదె క్రింద పందికొక్కులాగా

గానుగవాడి ఎద్దుగానూ - చాకలివాడి గాడిదగానూ పుట్టరాదు

గారాబం గజ్జెల కేడిస్తే - వీపు దెబ్బల కేడ్చిందట

గారెలు చేయవే పెండ్లామా అంటే వేలు మాత్రం చూపిందట

గాలి ఉన్నప్పుడే తూర్పార పట్టాలి

గాలి కబుర్లు

గాలికి పుట్టి ధూళికి పెరిగినట్లు

గాలికి పోయిన కంపను కాలికి తగిలించుకొన్నట్లు
గాలికి పోయిన పేలపిండి కృష్ణార్పణం
గాలిని మూట కట్టగలం గానీ, గయ్యాళి నోరు మూయలేం
గాలిలో దీపం పెట్టి దేవుడా నీ మహిమ అన్నట్లు
గాలిలో మేడలు కట్టినట్లు
గిరాకీ కొననివ్వదు - మందం అమ్మనివ్వదు
గుండ్రాయి దాస్తే పెళ్ళి ఆగుతుందా?
గుండెల ఊపుడుకాదు తొడల తొక్కుడుకు తయారుకా అన్నాడట
గుగ్గిళ్ళకు కొన్న గుఱ్ఱాలు అగడ్తలు దాటుతాయా?
గుడగుడ ఆలోచన గుడిసెకు చేటు
గుడారం గూని బ్రతుకు
గుడి దగ్గరయితే గురుత్వం దూరం
గుడిని మింగే వాడికి తలుపులు అప్పడాలు
గుడిని మింగే వాడికి లింగం అడ్డమా?
గుడిసేటి పనులు
గుడ్డి ఎద్దు చేలో పడ్డట్లు
గుడ్డి కంటికి మట్టి అద్దం
గుడ్డి కంటికి పగలైతేనే? రాత్రయితేనేం?
గుడ్డికన్నా మెల్ల మేలు
గుడ్డి కన్ను మూసినా ఒకటే తెరిచినా ఒక్కటే
గుడ్డి గుర్రానికి దాణా చేటు
గుడ్డి మొగుడికి రేచీకటి పెళ్ళాం
గుడ్డివాడి ఉపాయం గుడ్డివాడిది, గూనివాడి ఉపాయం గూనివాడిది
గుడ్డివాడి చేతిలో రాయి
గుడ్డివాడు ఎటు రువ్వినా గురే
గుడ్డివాళ్ళు ఏనుగులను తడిమి చూచి వర్ణించినట్లు
గుడ్డు వచ్చి పిల్లను వెక్కిరించినట్లు
గుమ్మడికాయల దొంగ ఎవర్రా అంటే భుజాలు తడుముకున్నట్లు
గురి కుదిరితే గుణం కుదురుతుంది
గురి తప్పినా పులినే కొట్టాలి - గుంటనక్కను కాదు
గురివిందగింజ తన ముడ్డిక్రింద నలుపెరగదు
గురువు నుంచుని త్రాగితే, శిష్యుడు పరిగెడుతూ త్రాగుతాడు
గురువును మించిన శిష్యుడు

గురువుకు తిరుమంత్రం చెప్పినట్లు
గురువుకు పంగనామాలు పెట్టినట్లు
గురువులేని విద్య గుడ్డి విద్య
గుల్లము కడుపున గాడిదపిల్ల పుడుతుందా?
గుల్లము గుడ్డిదయినా దాణాకు తక్కువ లేదు
గుర్రానికి ముడ్డిలో కాలితే వరిగడ్డి తింటుంది
గుర్రానికి సకిలింత - సంగీతానికి ఇకిలింత వుండాలి
గుర్రాన్ని యేటివరకూ తీసికెళ్ళగలమే గానీ నీళ్ళు త్రాగించగలమా?
గుళ్ళో దేవుడికి నైవేద్యమే లేకుంటే పూజారి పులిహోర కోరాడట
గుళ్ళో పిత్తక పోతే గుగ్గిలం వేసినంత పుణ్యం
గువ్వ గూడెక్కె - రాజు మేడెక్కె
గూట్లో దీపం - నోట్లో ముద్ద
గూనివాని ఒడుపు పడుకున్నపుడు చూడాలి
గూబ ఎక్కిన గృహము చెడును
గెలువని రాజుకు గొప్పలు మెండు
గేదె, దూడ వుండగా గుంజకు వచ్చెరా గురక వాయువు
గొంగడున్నంతే చాచుకోవాలి
గొంగట్లో అన్నం తింటూ వెంట్రుకలు ఏరినట్లు
గొంతుకలో వెలక్కాయ పడినట్లు
గొంతెమ్మ కోరికలు
గొడుగుమీద గొడుగుంటే పిడుగుమీద పిడుగు పడినట్లే
గొడ్డుకు ఒక దెబ్బ - మనిషికి ఒక మాట
గొడ్డుకి తిన్నది పుష్టి - మనిషికి ఉన్నది పుష్టి
గొడ్డు రైతుకు ఒక బిడ్డ
గొడ్డు వచ్చిన వేళ - బిడ్డ వచ్చిన వేళ
గొడ్డువాడు గొడ్డుపోయి ఏడుస్తుంటే మాదిగవాడు తోలు పోయిందని ఏడ్చాడట
గొడ్రాలికి గొంతు పెద్ద
గొడ్రాలికేమి తెలుసు ప్రసవ నొప్పులు
గొడ్రాలి తిట్టూ, గొడ్డలిపెట్టూ ఒక్కటే
గొప్పగా తెలిసినవారే గోతిలో పడతారు
గొర్రు గుచ్చిన నేలకు కొరత వుండదు
గొర్రె ఎంత పెరిగినా తోక బెత్తెడే
గొర్రె కసాయివాడినే నమ్ముతుంది

గొర్రెవాటు వేలం వెర్రి
గొర్రె బలిస్తే గొల్లకే లాభం
గొర్రెల మందలో తోడేలు పడ్డట్లు
గొర్రెలు గుంపు కూడితే గొప్ప వర్షం
గొల్లల గోత్రాలు గొర్రెలకు తెలిస్తే - గొర్రెల గోత్రాలు గొల్లల కెరుక
గొళ్ళెం లేని తలుపు - కళ్ళెం లేని గుర్రం
గోచీకి ఎక్కువ తుండుకు తక్కువ
గోచీకి మించిన దరిద్రం లేదు
గోచీపాతల రాయుడులాగా
గోటితో పోయేదానికి గొడ్డలి ఎందుకు?
గోడుకు గోకుడే మందు
గోడకు కొట్టిన సున్నం, లంజకు పెట్టిన సొమ్ము తిరిగిరావు
గోడమీద పిల్లివాటము
గోడలకు చెవులుంటాయి - నీడలకు కళ్ళుంటాయి
గోతిని తీసినవాడే అందులో పడేది
గోతికాడ నక్కలాగా
గోముఖ వ్యాఘ్రం
గోరంత ఆలస్యం - కొండంత నష్టం
గోరంత దీపం - కొండంత వెలుగు
గోరంత వుంటే కొండంత చేసినట్లు
గోరుచుట్టుపై రోకలి పోటు
గోవు లేని వూళ్ళో గొడ్డే శ్రీమహాలక్ష్మి
గోవే తల్లి - ఎద్దే తండ్రి
గ్రహచారం చాలకపోతే తాడే పామై కరుస్తుంది
గ్రహాలు గతులు తప్పినా, ఆడినమాట తప్పరాదు
గ్రాసంలేని కొలువు - మీసంలేని బ్రతుకు - రసం లేని కావ్యం ఒక్కటే

—♦ ఘ ♦—

ఘడియ వెసులుబాటు లేదు దమ్మిడీ రాబడి లేదు
ఘోటక బ్రహ్మచారి లాగా

—♦—

—♦ చ ♦—

చంక బిడ్డకు దండం అన్నట్లు

చంకన పిల్ల - కడుపులో పిల్ల

చంకలో పిల్లను వుంచుకుని సంతంతా వెతికినట్లు

చంకెక్కిన పిల్ల చచ్చినా దిగదు

చందాలిచ్చాం తన్నుకు చావండి అన్నట్లు

చంద్రుని చూచి కుక్కలు మొరిగినట్లు

చంద్రునికో నూలుపోగు

చక్కదనానికి లొట్టిపిట్ట - సంగీతానికి గాడిద

చక్కనమ్మ చిక్కినా అందమే - సన్న చీర మాసినా అందమే

చక్కని రాజమార్గం వుండగా గోడలు దూకట మెందుకు?

చక్కనైన చుక్క కోసం లెక్కలేని యిక్కట్లన్నట్లు

చక్రవర్తి చేస్తే శృంగారం - చాకలాడు చేస్తే వ్యభిచారం

చచ్చిన తరువాత తెలుస్తుంది శెట్టిగారి బండారం

చచ్చినదాని పిల్లలు వచ్చినదాని కాళ్ళ క్రింద

చచ్చిన పామును కొట్టటానికి అందరూ మొగాళ్ళే

చచ్చిన పామును కొట్టినట్లు

చచ్చిన బిడ్డకు బారడేసి కండ్లు

చచ్చినవాడి పెండ్లికి వచ్చిందే కట్నం

చచ్చినా పంచాంగం బ్రాహ్మణుడు వదలడు

చచ్చే కాలానికి సత్యభామ వేషం వేసినట్లు

చచ్చేదాకా బ్రతికితే పెళ్ళి చేస్తామన్నట్లు

చచ్చేదాకా వైద్యుడు వదలడు

చచ్చే రోగికి మందు పట్టదు

చదవేస్తే ఉన్న మతి పోయిందట

చదివింది, చదవనిది ఒకటిగా ఉండటమే పండిత లక్షణం

చదివిన వాడికన్నా చాకలాడు మేలు - చాకలాడికన్నా మేకలాడు మేలు

చదువక ముందు కాకర కాయ - చదివిన తర్వాత కీకరకాయ

చదువా లేదు - మరువా లేదు

చదువరి మతికన్నా చాకలి మతి మేలు

చదువుకు ముదురు - సాముకు లేత

చదువు చన్ను విడిచి చన్ను పట్టుకునే లోపలే రావాలి

చదువు చారెడు - బలపాలు దోసెడు
చదువు మా యింటా వంటా లేదు
చదువురాని మొద్దు - కదలలేని ఎద్దు
చదువు సన్నమయ్యె - అయ్య లావయ్యె
చదువూ లేదు - సంధ్యా లేదు
చద్దికంటే ఊరగాయ నయం
చద్దికూడు తిన్నమ్మ మగడి ఆకలి ఎరుగదు
చద్దిమూటలో సారం చాకలెరుగును
చనువిస్తే చంక కెక్కినట్లు
చన్ను కుడిచి రొమ్ము గుద్దినట్లు
చన్ను, తోటకూర చేయి తగలందే పెరగవు
చప్పిడి చేస్తే జబ్బు కుదురుతుంది
చమురు దండుగ భాగవతం
చలికి జడిసి కుంపటి ఎత్తుకున్నట్లు
చలిరాత్రి విరహాలకు కౌగిళ్ళే దుప్పట్లు అన్నట్లు
చల్ల ఎట్లా వున్నయిరా అంటే చల్లకన్నా గొల్లదే బావుంది అన్నాట్ట
చల్ల కుండకు, చంటి బిడ్డకు చాటుండాలి
చల్లకు వచ్చి ముంత దాచినట్లు
చళ్ళు జారిన ముండకు వట్టలు జారిన విటుడు
చవీ సారంలేని కూడు చట్టినిండా - మొగతనం లేని మొగుడు మంచంనిండా
చవుక కొన నీయదు - ప్రియం అమ్మనీయదు
చస్తే గానీ బర్రెపాడి బయటపడదు
చాకలి కొత్త -మంగలి పాత
చాకలి తెలుపు, మంగలి నునుపు తప్ప అయ్యవద్ద పసేంలేదు
చాకలిది సందె ఎరుగదు - మాలది మంచమెరుగదు
చాకలి-మంగలి పొత్తు - ఇంటికి రాదు సొత్తు
చాకలి వాడు ఏ రేవున వుతికితేనేం?
చాదస్తపు మొగుడు చెపితే వినడు - చెప్పకపోతే కరుస్తాడు
చాలని బట్ట కొంటే చినిగేవరకూ దుఃఖం - చాలని మగడిని చేసుకుంటే చచ్చేవరకూ దుఃఖం
చాలుపై చాలు దున్నితే చచ్చుచేనైనా పండుతుంది
చావా చావడు ప్రాణాలు తీస్తున్నాడన్నట్లు
చావుకంటే గండం లేదు
చావు కబురు చల్లగా చెప్పమన్నారు

చావుకు చావుందా?

చావు కాలానికి సమర్త కట్నాలు

చావుకు పెడితే గానీ లంఖణాలకు దిగడు

చావుకు ముదురు, లేతా వుంటాయా?

చావు తప్పి కన్ను లొట్టపోయినట్లు

చింతకాయలమ్మేదానికి సిరిమానమొస్తే, చింతకాయను చూసి టుంకిరి బింకిరికాయ ఇదేమి కాయ అన్నదట

చింత చచ్చినా పులుపు చావలేదన్నట్లు

చింతకాయలు బేరం చేస్తూ వంకాయల్ని ఏరినట్లు

చింత చెట్టు టూటిందంటే టూటేకాలమొస్తే టూటదా అన్నదట

చింతలేనమ్మ సంతలో నిద్ర పోయిందట

చింతాకంత బంగారంతో మెడచుట్టూ గొలుసు కావాలన్నట్లు

చిక్కితే దొంగ - చిక్కకుంటే దొర

చిక్కినవాడు సిగ్గెరుగడు - బలిసిన వాడు వావి ఎరుగడు

చిక్కినవానికి సిగ్గేమిటి?

చిచ్చుగలవారి కోడలు చిత్రాంగి

చిచ్చు అంటుకొంటే చేతులతో ఆర్పగలమా?

చిచ్చును ఒడినికట్టి తెచ్చినట్లు

చిటికెలతో పందిరి వేసినట్లు

చితి చచ్చినవాణ్నీ, చింత బ్రతికిన వాణ్నీ కాలుస్తుంది

చిత్తం చెప్పుల మీద - భక్తి శివుడి మీద

చిత్తం మంచిదయితే వూరూ మంచిదవుతుంది

చిత్తం వనితల మీద - ధ్యానం దేవుడి మీద

చిత్త ఎండకు పిట్టల తలలు పగుల్తాయి

చిత్తకార్తె కుక్కలాగా

చిత్త కురిస్తే చింతలు కాస్తాయి

చిత్త చిత్తగించి, స్వాతి చల్లచేసి, విశాఖ విసరకుంటే అనూరాధలో అడిగినంత పంటిస్తాను అంటుంది వరి

చిత్త చిత్తగించి, స్వాతి చల్లచేసి, విశాఖ విసరకుంటే వీసానికి పుట్టెడు పండుతానంటుంది జొన్న

చిత్త చినుకు తన యిష్టమున్న చోట పడుతుంది

చిత్త జల్లు - చిత్త ఉబ్బ

చిత్త జల్లు - స్వాతి వాన

చిత్తకు చిరుపొట్ట వరికి

చిత్తరువుకు జీవం వచ్చినట్లు
చిత్తలో చల్లితే చిట్టెడు కాపు
చిత్తలో పుట్టి స్వాతిలో చచ్చినట్లు
చిత్తశుద్ధిలేని శివపూజ లెందుకు?
చిత్త, స్వాతీ సంధించినట్లు
చిత్త స్వాతులు చిత్తగించి విశాఖ విసురుతే మొదలు తంతే ఏడు గింజలు రాలుతాయి
చిదంబర రహస్యం
చివికి చివికి గాలివాన అయినట్లు
చినుకులకు చెరువు నిండుతుందా?
చిన్న యిల్లు - పెద్దకాపురం
చిన్ననోటికి పెద్దమాట
చిన్న పామైనా పెద్ద కర్రతో కొట్టాలి
చిన్నమ్మ సింహద్వారాన వస్తే - పెద్దమ్మ పెరటిద్వారాన పోతుంది
చిన్నవాళ్ళు తింటే చిరుతిండి - పెద్దవాళ్ళు తింటే ఫలహారం
చిన్ని నా పొట్టకు శ్రీరామరక్ష
చిమడకే చిమడకే ఓ చింతకాయా! నీవెంత చిమిడినా నీ పులుపు పోదే!
చిలకకు చెప్పినట్లు
చిలిపి వూహల వయ్యారికి చిలిపిదనాల శృంగారం అన్నట్లు
చిలుం పట్టేవాడికి చిత్తం కుదరదు
చిలుం వదిలితేగానీ ఫలం దక్కదు
చిలుం వదిలిస్తే గానీ చీద్రం వదలదు
చిలుకపోతే పంజరం ఎందుకు?
చిల్లర దేవుళ్ళలాగా
చిల్లర శ్రీమహాలక్ష్మి
చిల్లి బాగాలేదని బెజ్జం వేసినట్లు
చీకటింట్లో చిందులు వేసినట్లు
చీకటి కొన్నాళ్ళు వెలుతురు కొన్నాళ్ళు
చీకితే లేనిది నాకితే వస్తుందా?
చీటికి ప్రాణం ప్రాలు
చీడ అంటుతుందిగానీ, సిరి అంటదు
చీడ సిగ్గెరుగదు
చీద్రానికి చీరపేలు - దారిద్ర్యానికి తలపేలు
చీదితే ఊడే ముక్కు తుమ్మితే నిలుస్తుందా?

చీమ ఒళ్ళు చీమకు బరువు - ఏనుగు ఒళ్ళు ఏనుగుకు బరువు
చీమలు చెట్టెక్కితే భూములు పండుతాయి
చీమలు పెట్టిన పుట్టలు పాముల పాలు
చీర కట్టినమ్మ శృంగారం చూడు - గుడ్డ కట్టినమ్మ కులుకు చూడు
చీరకు, రవికకు చిక్కని సిగ్గే ఫలహారం అందట
చీర సింగారించేటప్పటికి ఊరు మాటు మణిగింది
చీరకు సిగ్గులు - రవికకు ముద్దులు నేర్పినట్లు
చీరే శృంగారం స్త్రీకి
చుట్టం ఆకలి దేవుడెరుగు
చుట్టమై చూడవస్తే దయ్యమై పట్టుకున్నట్లు
చుట్టం వచ్చాడు అంటే, చెప్పులెక్కడ వదిలాడో చూడు అన్నట్లు
చుట్టతాగి చూరులో పెడితే ఇల్లు కాలిందట
చుట్టరికం, పేదరికం కలిసివచ్చినట్లు
చుట్టలకు పెట్టినిల్లు చూరబోయింది - వేల్పులకు పెట్టినిల్లు హెచ్చిపోయింది
చుట్టు అయినా సులువు దారే మంచిది
చుట్టుకుంటే ఆడదాన్నే చుట్టుకోవాలి - పంచుకుంటే అతివ అందాలనే పంచుకోవాలి
చుట్టూ చూరు మంగళం - నడుమ జయమంగళం
చుట్టూ శ్రీవైష్ణవులే - కల్లుకుండ కనబడటం లేదు
చూపుడాబేగానీ చేతడాబు లేదు
చూపులకు కడుపులొస్తాయా? ముద్దులతో ఆకలి తీరుతుందా?
చూసి మురుసుకొని - చెప్పి ఏడ్చుకొని
చూసి రమ్మంటే కాల్చి వచ్చినట్లు
చూచేవారుంటే సొమ్ములు పెట్టాలి - చేసేవారుంటే పిల్లల్ని కనాలి
చూడ చుట్టము లేదు - మ్రొక్క దైవము లేదు
చూడబోతే చుట్టాలు - రమ్మంటే కోపాలు
చూడవమ్మ సుతారం - ఇంటావిడ అవతారం
చూపితే మానం పోయె - చూపకపోతే ప్రాణం పోయె
చూపుల గుర్రం
చూపులకు సుందరి - మాటలకు మంథర
చూపులకే ఆబోతు రూపం - పనిలో నీరసాలరాజు
చూపులకే కడుపొస్తే మొగుడెందుకు అందిట
చూపుల మగవాడే కానీ - సుఖాల మగడు కాదు అన్నట్లు
చూపుల పసే గానీ చేతల పసలేదన్నట్లు

చూపులో చుక్కలు -కొకలో సోకులు
చూపే శృంగారం - ఊపే వయ్యారం
చూరుకత్తి తెగుతుంది కానీ చూపుకత్తి తెగుతుందా?
చూసి త్రొక్కు - తెలిసి మ్రొక్కు
చూస్తూ వూరుకుంటే మేస్తూ పోయిందట
చూస్తే చుక్క - లేస్తే కుక్క
చూస్తే నీది - లేకుంటే నాది
చూస్తే పొరపాటు - చూడకుంటే గ్రహపాటు
చెంబు అమ్మి తపేలా - తపేలా అమ్మి చెంబు
చెంప నొక్కుడుకన్నా కౌగిలింతే కమ్మగా వుందన్నదట
చెట్టుంటే చెద వుంటుంది
చెట్టు ఎక్కేవాడికి ఎంతదాకా ఎక్కుడు మెట్లు పెట్టగలం?
చెట్టు ఎక్కనిచ్చి నిచ్చెన తీసినట్లు
చెట్టు చచ్చినా చేవ చావదు
చెట్టు చెడే కాలానికి కుక్క మూతి పిందెలు
చెక్కకపోతే దిమ్మ - చెక్కితే బొమ్మ - గుళ్ళో వుంటే అమ్మ అన్నట్లు
చెట్టు నాటేదొకడు - ఫలం అనుభవించే దొకడు
చెట్టు నీడకు పోతే కొమ్మ విరిగి మీద పడ్డట్లు
చెట్టు పేరు చెప్పుకొని కాయలమ్ముకొన్నట్లు
చెట్టునుబట్టే కాయ
చెట్టులేని చేను - చుట్టాలు లేని ఊరు
చెట్టెక్కి చేతులు విడిచినట్లు
చెడదున్ని శనగలు చల్లమన్నారు
చెడిందిరా పిల్ల అంటే చేరిందిరా తెనాలి అన్నట్లు
చెడిన కాపురానికి ముప్పేమిటి? చంద్రకాంతలు వండవే పెళ్ళామా అంటే
అప్పుకి అంతేమిటి అవే వండుతాను మగడా అందట
చెడిన చేనుకు ముప్పేమిటి? మొండికాలికి చెప్పేమిటి?
చెడిన శ్రాద్ధం చెడనే చెడింది - పిత్తరా పీట పగుల అన్నట్లు
చెడినా, పడినా చేసుకున్న మొగుడు తప్పడు
చెడినా శెట్టి శెట్టే - చినిగినా పట్టు పట్టే
చెడి బ్రతికినమ్మ చేతలు చూడు - బ్రతికి చెడ్డమ్మ చేతులు చూడు
చెడి స్నేహితుని ఇంటికి పోవచ్చుకానీ చెల్లెలింటికి పోరాదు
చెడిన సొమ్ము చెరిసగం

చెడుకాలానికి చెడు బుద్ధులు
చెడుచెడుమనే వారేగానీ చేతిలో పెట్టేవారు లేరు
చెన్నంపల్లి పంచాయతీ చెరిసగం
చెప్పటం తేలిక - చేయటం కష్టం
చెప్పటం కంటే చేయడం మేలు
చెప్పి నేర్పినమాట మంచిమాట
చెప్పింది చేయకు - చేసేది చెప్పకు
చెప్పి చెప్పి చెప్పుతో తన్నించుకో - మళ్ళీ వచ్చి మాతో తన్నించుకో
చెప్పితే సిగ్గు - దాస్తే రోగం
చెప్పుక్రింద తేలులాగా
చెప్పుడు మాటలకన్నా తప్పుడు మాటలు నయం
చెప్పుడు మాటలు చేటు
చెప్పును పట్టుగుడ్డలో చుట్టి కొట్టినట్లు
చెప్పులున్న వాడితోనూ, అప్పులున్న వాడితోనూ పోరాదు
చెప్పులు కుట్టేవాడి దృష్టి నడుస్తున్న వాళ్ళ కాళ్ళమీదే
చెప్పులోని రాయి - చెవులోని జోరీగ
చెప్పులోని రాయి - ఇంటిలోని పోరు ఒక్కటే
చెప్పేవాడికి చేసేవాడు లోకువ
చెప్పేవాడికి చాదస్తమయితే వినేవాడికి వివేకం ఉండొద్దా?
చెప్పేవి నీతులు - తీసేవి గోతులు
చెప్పేవి శ్రీరంగనీతులు - చేసేవి దొమ్మరి పనులు
చెమటే చందనం - అధరమే అమృతం అన్నట్లు
చెయ్యంగా లేంది చెపితే తీపరమా?
చెయ్యి చూసి అవలక్షణ మనిపించుకున్నట్లు
చెయ్యిని దాచుకుంటాం గానీ కులం దాచుకుంటామా?
చెయ్యి పుచ్చుకు లాగితే రాలేదుగానీ రమ్మని చీటీ వ్రాశాట్ట
చెరపటానికి చేతులు వస్తాయి గానీ నిలపడానికి చేతులు రావు
చెరపకురా చెడేవు - ఉరకకురా పడేవు
చెరకు తోటలో ఏనుగు పడట్లు
చెరకు పిప్పికి ఈగలు మూగినట్లు
చెరకు వంకరపోతే తీపి చెడుతుందా?
చెరువు ఎండితే చేపలు బయటపడ్డట్లు
చెరువు ఓడు - ఊరు పాడు

చెరువుకు గండిపడి నీళ్ళు పోతుంటే, పీత బొక్కలు పూడ్చినట్లు
చెరువుకు చేరువ - చుట్టాలకు దూరం ఉండాలి
చెరువు నిండితే కప్పలు చేరవా?
చెరువు నిండితే కప్పలు చేరుతాయి
చెరువు నిండితే కప్పలు - సంపదలోనే చుట్టాలు
చెరువు మీద అలిగి ముడ్డి కడుక్కోవటం మానినట్లు
చెరువు ముందు చలివేంద్రం పెట్టినట్లు
చెరువులో వున్న గేదెను కొమ్ములు చూసి బేరమాడినట్లు
చెలి మాట తేనెల వూట
చెల్లని కాసుకు కాంతులు మెండు
చెల్లని కాసూ - ఒల్లని మొగుడూ ఒక్కటే
చెవి తెగిన మేకవలె
చెవిటి చెన్నప్పా అంటే సెనగల మల్లప్పా అన్నట్లు
చెవిటివానిముందు శంఖ మూదినట్లు
చెవిటివాని ముందు శంఖమూదితే దాన్ని కొరకను నీ తాతలు దిగి రావాలన్నాడట
చెవి దగ్గర కందిరీగలాగ
చేటలో వెలగకాయల్లాగా
చేటు కాలానికి చేటు బుద్ధులు
చేటు మూడినట్లు
చేటూ పాటూ లేనమ్మ ఇల్లెక్కి పిండి కొట్టిందట
చేతకానమ్మకు రోష మెక్కువ
చేతకానివాడికి చేష్టలు ఎక్కువ
చేతలు శూన్యం - మాటలు బహుళం
చేతికర్ర చేదోడు వాదోడు
చేతికి గడియారం - ఇంట్లో పొడివారం
చేతికి పట్టిన జిడ్డు లెక్కకు రాదు
చేతి చమురు వదిలినట్లు
చేతిలో వుంటేనే అర్థం - పక్కలో వుంటేనే పెళ్ళాం
చేతిలో విషమున్నా తినందే చావరు
చేతి వ్రేళ్ళు అయిదూ ఒక రీతిగా ఉన్నాయా?
చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకున్నట్లు
చేనుకు గట్టు ఊరికి కట్టు ఉండాలి
చేను పండినా చేట అప్పే - మొగుడున్నా మొండి మెడే

చేను పండాలి - ఇల్లు నిండాలి

చేపపిల్లకు ఈత నేర్పాలా?

చేయని చేతులు - కుడవని నోరు

చేయని శృంగారం - మాయని మడత

చేయలేనమ్మకు చేతినిండా పని

చేయలేనమ్మకు కులుకులు మెండు - వండలేనమ్మకు వగపులు మెండు

చేలో పుట్టిన బీడు ఎక్కడికి పోను?

చేలో పొత్తు కళ్ళంతో సరి

చేలో లేనిది చేతిలో కెలా వస్తుంది?

చేవ చచ్చినా షోకులు పోనట్లు

చేసింది పోదు - చేయంది రాదు

చేసినదంతా అనుభవించాలి

చేసిన చేష్టలు ఎవరూ చూడరు, కోసిన ముక్కు అందరూ చూస్తారు

చేసిన చేతికి చేవ - చేయనిచేతికి చీకు

చేసిన చేతికే వెన్న ముద్దలు

చేసిన పాపం చెపితే పోతుందా?

చేసిన పాపాలకూ పెట్టిన దీపాలకూ సరి

చేసిపోయిన కాపురం చూసిపోను వచ్చినట్లు

చేసిన మేలు వృధా కాదు - చేసిన కీడు వృధా పోదు

చేసిన వారికి చేసినంత మహదేవ!

చేసుకున్న తర్వాత వండిపెట్టక తప్పుతుందా?

చేసుకున్న కడుపు దింపుకోక తప్పదు

చేసుకున్న వానికి చేసుకున్నంత మహదేవ

చేసేదేమో బీదకాపురం - వచ్చేవేమో రాజరోగాలు

చేసేది శివ పూజ - దూరేది దొమ్మరి గుడిసె

చేసే పని చేయమంటే - నేసేవానివెంట పోతానన్నట్లు

చేసేవి నాయకాలు, అడిగేవి తిరుపాలు, పెట్టకుంటే కోపాలు

చేసేవి లోపాలు - చెపితే కోపాలు

చేసేవి శివపూజలు - చెప్పేవి అబద్ధాలు

చేస్తే మంచిపని చేయాలి - బ్రతికితే మంచిగా బ్రతకాలి

చోటే లేదంటే మూల కూర్చోనా అన్నట్లు

—♦ ఛ ♦—

ఛీ! కుక్కా అంటే, ఏమక్కా! అని అన్నదట

—♦ జ ♦—

జగడమెట్లా వస్తుంది లింగయ్యా, అంటే బిచ్చం పెట్టవే బొచ్చు ముండా! అన్నాడట

జంగాలో! దాసర్లో! ముందూరును బట్టి

జగమెరిగిన బ్రాహ్మణునికి జంధ్య మెందుకు?

జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసి

జనవాక్యం కర్తవ్యం

జనవాక్యం గీటురాయి

జన్మకొక శివరాత్రి అన్నట్లు

జబ్బొకటి - మందొకటి

జమ్మి ఆకుతో విస్తరి కుట్టినట్లు

జయాపజయాలు ఒకరి సొమ్ముగావు

జరిగితే జల్లెడతో మోయవచ్చు

జరిగితే జ్వరమంత సుఖం లేదు

జరుగుబాటు తక్కువ - అదిరిపాటెక్కువ

జలగ పట్టినట్లు

జ్వర జిహ్వకు పంచదార చేదు

జాతి కొద్దీ బుద్ధి - కులం కొద్దీ ఆచారం

జాతి నాగులను చంపుతూ ప్రతిమ నాగులకు పాలు పోసినట్లు

జారితేనూ, సాగితేనూ పడమన్నారు

జానెడు పిట్టకు మూరెడు తోక

జ్ఞాతి గుల్లు - అరటి కల్లు వదలవు

జింకకు కొమ్ములు బరువా?

జిల్లేడు పువ్వుకు తుమ్మెద లాశించినట్లు

జివ తక్కువ - జీత మెక్కువ

జిహ్వకొక రుచి - పుర్రెకొక బుద్ధి

జీతం బత్తెం లేకుండా తోడేలు గొర్రెలు కాస్తానందట

జీతం లేని నౌకరు, కోపం లేని దొర లేరు

జీలకర్ర - శింగినాదం

జీలకర్రలో కర్రాలేదు - నేతిబీరలో నెయ్యీ లేదు

జుట్టుంటే ఎన్ని కొప్పులైనా పెట్టొచ్చు

జుట్టున్నమ్మ ఏకొప్పు అయినా పెడుతుంది

జెముడు కంచెకు శ్రేష్ఠం - రేగడి చేనుకు శ్రేష్ఠం

జ్యేష్ఠ చెడకురియును - మూల ముురుగ కురియును

జోగీ జోగీ రాసుకుంటే బూడిద రాలినట్లు

జోడు లేని బ్రతుకు తాడు లేని బొంగరం

జోరీగల గొడ్డుకు గోరోజనం మెండు

—♦ డ ♦—

డబ్బిచ్చి చెప్పుతో కొట్టించుకొన్నట్లు

డబ్బివ్వని వాడు ముందు పడవెక్కుతాడు

డబ్బు ఉంటే కొండమీది కోతి కూడా దిగి వస్తుంది

డబ్బుకుండే విలువ మానానికైనా లేదు

డబ్బుకోసం గడ్డి తినే రకంలాగా

డబ్బుకూ, ప్రాణానికీ లంకె

డబ్బు దాచిన వాడికే తెలుసు - లెక్క వ్రాసిన వాడికే తెలుసు

డబ్బు పాపిష్టిది

డబ్బు మాట్లాడుతూంటే సత్యం మూగ పోతుంది

డబ్బు ముడ్డిలో దేవుడున్నాడు

డబ్బురాని విద్య కూడు చేటు

డబ్బురాని విద్య దరిద్రానికే

డబ్బులేనివాడు డుబ్బుకు కొరగాడు

డబ్బు సభ కడుతుంది - ముద్ద నోరు కడుతుంది

డాబుసరి బావా! అంటే డబ్బులేదే మరదలా! అన్నాడట

డూ డూ బసవన్నా అంటే తలూపినట్లు

డొంక తిరుగుడు మాటలు

—♦ ఢ ♦—

ఢిల్లీ రాజు కూతురైనా పెళ్ళి కొడుకుకు లోకువే

ఢిల్లీ రాజైనా తల్లికి కొడుకే

——♦——

—♦ త ♦—

తంగేడు పూచినట్లు

తండ్రి ఓర్వని బిడ్డను తల్లి ఓరుస్తుంది

తండ్రి చస్తే పెత్తనం తెలుస్తుంది - తల్లి చస్తే కాపురం తెలుస్తుంది

తండ్రి వంకవారు దాయాదివారు

తంతే బూరెల గంపలో పడ్డట్లు

తక్కువ నోములు నోచి ఎక్కువ ఫలం రమ్మంటే వస్తుందా?

తక్కువ వానికి నిక్కులు లావు

తగవు తీర్చరా సింగన్నా అంటే దూడ, బర్రె నావే అన్నాట్ట

తగినట్టు కూర్చాడురా తాకట్లమారి బ్రహ్మ అన్నట్లు

తగిలించుకొనటం తేలిక - వదిలించుకోవటం కష్టం

తగిలిన కాలుకే తగులుతుంది

తగులమారి తంపి - పుల్లింగాల పిల్లి

తగులుకున్న మొగుడినీ, తాడిచెట్టు నీడనూ నమ్ముకోరాదు

తట్టలో కాపురం బుట్టలోకి వచ్చినట్లు

తణుకు పోయి మాచారం పోయినట్లు

తడి గుడ్డతో గొంతు కోసినట్లు

తడిక కుక్కకు అడ్డంగానీ, మనిషికి అడ్డమా?

తడిక తోసిన వాడిది తప్పు అన్నట్లు

తడిసి గానీ గుడిసె కప్పడు

తడిసిన వానికి చలేమిటి?

తడిసి ముప్పందుము మోసినట్లు

తద్దినం పెట్టేవానికి తమ్ముడేగా!

తద్దినపు భోజనానికి పిలిస్తే, రోజూ మీ ఇంట ఇట్లాగే జరగాలని దీవించాడట

తద్దినానికి తక్కువ - మాసికానికి ఎక్కువ

తన యింటితలుపు ఎదురింటికిపెట్టి, తెల్లవార్లూ తనింట్లో కుక్కలు తోలుతూ కూర్చున్నట్లు

తన కంట్లో దూలాలు పెట్టుకుని, పరుల కంట్లో నలుసులు ఎంచినట్లు

తన కంపు తన కింపు

తన కడుపు పండితే పక్కింటాయన తలనీలాలు సమర్పిస్తానని మొక్కుకుందిట

తన కలిమి ఇంద్రభోగం, తన లేమి లోకదారిద్ర్యం అనుకున్నట్లు

తన కాళ్ళకు తానే మొక్కుకున్నట్లు

తనకు కానిది ఎట్లా పోతేనేం?

తనకు కాని రాజ్యం పండితేనేం? పండక పోతేనేం?
తనకు మాలినధర్మము - మొదలు చెడ్డ బేరము లేవు
తనకు రొట్టె - యితరులకు ముక్క
తనకు లేదనేడిస్తే ఒకకన్ను పోయింది - ఎదుటివానికున్నదని ఏడిస్తే యింకోకన్ను పోయింది
తన కోపమే తన శత్రువు
తన గుణం మంచిదయితే, సానివాడలో కూడా కాపురం చేయవచ్చు
తన చావు జగత్ప్రళయం అనుకున్నట్లు
తన ముడ్డి కాకుంటే కాశీదాకా దేకమన్నట్లు
తన తప్పు తప్పు కాదు - తన బిడ్డ దుడుకూ కాదు
తనదాకా వస్తేగానీ తెలియదు
తనది తాటాకు - యితరులది ఈతాకు
తన నీడని తానే త్రొక్కుకున్నట్లు
తన నోటికి తవుడు లేదు - లంజ నోటికి పంచదారట
తన ముడ్డి కాకపోతే తాటి మట్టకి ఎదురు దేకమన్నట్లు
తనయుల పుట్టుక తల్లి కెరుక
తనవారి కెంత వున్నా తన భాగ్యమే తనది
తన సొమ్ము అల్లం - పరుల సొమ్ము బెల్లం
తనువుకు తనువే అర్పణం అన్నట్లు
తనువుల తహతహ తీరేది కాదన్నట్లు
తనువుల దాహాలు పెదవులకే తెలుసునన్నట్లు
తనువుల పాలపుంత సొగసుల తాంబూలం అన్నట్లు
తనువుల యుద్ధం తనివి తీరదు
తనువులు దగ్గరైతే పరువాల పోరు తగ్గుతుందన్నట్లు
తనువు వెళ్ళినా దినము వెళ్ళదు
తన్నే కాలికి రోలు అడ్డమా?
తప్పు చేసినవానికీ - అప్పుచేసిన వానికీ ముఖం చెల్లవు
తప్పులు చేయనివారు అవనిలో లేరు
తప్పు లెన్ను వారు తండోపతండాలు
తప్పు, ఒప్పు దైవ మెరుగును
తమ తమ నెలవులు తప్పిన తమ మిత్రులే శత్రువులగును
తమలపాకులో సున్నమంతటివాడు - తక్కువయినా ఒకటే ఎక్కువయినా ఒకటే
తమలపాకుతో తానిట్లంటే, తలుపుచెక్కతో నేనిట్లంటి
తమాం లేదంటే రవికైనా తప్పించమన్నాడట

తమ్ముడు తనవాడైనా ధర్మం సరిగా చెప్పాలి
తరతరాల ఆస్తే నిలిచివున్న ప్రశస్తి అన్నట్లు
తలకడిగి బాసచేసినా వెలయాలిని నమ్మరాదు
తల క్రింద కొరివిలాగా
తల కోసి మొలేసినట్లు
తలగడ క్రింద త్రాచుపామువలె
తల గొరిగించుకొన్నాక తిథి, వార,నక్షత్రాలు చూచినట్లు
తలచినప్పుడే తాత పెళ్ళి
తల చుట్టం, తోక పగ
తలచుకొన్నప్పుడే తలంబ్రాలంటే ఎలా?
తల ప్రాణం తోకకు వచ్చినట్లు
తలంబ్రాలకూ, తద్దినాలకూ ఒకే మంత్రమా?
తలమాసిన వాడెవడంటే ఆలి చచ్చినవాడే అన్నట్లు
తలలు బోడులయినా తలపులు బోడులా?
తలలో నాలుకలాగా
తలవ్రాత తప్పించుకోలేనిది
తల్లి కడుపు చూస్తే పెళ్ళాం జేబు చూస్తుంది
తల్లికి కూడు పెట్టడుగానీ, పిలిచి పినతల్లికి చీరపెడ్తాడట
తల్లికి కూడు పెట్టని వాడు తగవు చెప్పేవాడా?
తల్లికి తగిన బిడ్డ
తల్లిగలప్పుడే పుట్టిల్లు - పాలుగలప్పుడే పాయసం
తల్లి గుణం కూతురే బయట పెడుతుంది
తల్లి చచ్చినా మేనమామున్టే చాలు
తల్లి చనిపోతే తండ్రి పినతండ్రితో సమానం
తల్లి చస్తే నాలుక చచ్చినట్లు - తండ్రి చస్తే కళ్ళు పోయినట్లు
తల్లి చాటు పిల్ల
తల్లి చేలో మేస్తుంటే దూడ గట్టున మేస్తుందా?
తల్లితండ్రులు తిట్టుకుంటూ లేస్తే - పిల్లలు కొట్టుకుంటూ లేస్తారు
తల్లిదే వలపక్షం - ధరణిదే వలపక్షం
తల్లినన్నా చూపెట్టు - తద్దినమన్నా పెట్టు
తల్లి దైవము - తండ్రి ధనం
తల్లిని చూచి పిల్లను - తరిని చూచి బర్రెను ఎంచుకోవాలి
తల్లిని నమ్మినవాడూ, ధరణిని నమ్మిన వాడూ చెడడు

తల్లి పిత్తి పిల్ల మీద పెట్టినట్లు
తల్లి పుట్టిల్లు మేనమామ దగ్గర పొగడినట్లు
తల్లి పెంచాలి - ధరణి పెంచాలి - అంతేగానీ బయటివారు పెంచుతారా?
తల్లి మాటలు - పినతల్లి పెట్టు
తల్లి ముక్కు కోసిన వానికి మేనత్త ముక్కు బెండపువ్వు
తల్లి ముఖం చూడని బిడ్డ - వాన ముఖం చూడని పైరు
తల్లి లేని పిల్ల - ఉల్లిలేని కూర
తల్లి లేని పిల్ల దయ్యాల పాలు
తల్లి వంకవారు తగినవారు
తల్లి విషం - పెళ్ళాం బెల్లం
తవ్వగా తవ్వగా నిజం తేలుతుంది
తవ్వి మీద పోసుకున్నట్లు
తవ్వినా దొరకనిది మొత్తుకుంటే దొరుకుతుందా?
తాకబోతే తగులు కున్నట్లు
తాగను గంజి లేదు - తలకు సంపంగి నూనెట
తాగనేరని పిల్లి ఒలక పోసుకున్నదట
తాగపోతే నీరు లేదుగానీ ఈద పోయినట్లు
తాగినవాడి తప్పుకు తగవు లేదు
తాగిన వాడిదే పాట - సాగిన వాడిదే ఆట
తాగిన రొమ్మే గుద్దినట్లు
తాగేవాడే తాళ్ళ పన్ను కడతాడు
తాచుపోతు తామసం - జర్రిగొడ్డు పిరికితనం
తా జెడ్డ కోతి వనమెల్లా చెరచిందిట
తాటాకు చప్పుళ్ళకు కుందేళ్ళు బెదురుతాయా?
తాటి చెట్టుకింద పాలు తాగినా కల్లే అంటారు
తాటి చెట్టుకి తేనె పట్టుపడితే ఈతచెట్టుకు ఈగలు ముసిరాయట
తాటిచెట్టు నీడ గాదు తగులుకున్నది పెండ్లామూ గాదు
తాడి తన్నే వాడుంటే తల తన్నే వాడుంటాడు
తాడు తెగిన గాలిపటంలా
తాడూ లేదు - బొంగరం లేదు
తాతకు దగ్గులు నేర్పినట్లు
తాత తిన్న బొచ్చె తరతరాలు
తాతలనాడు నేతులు తాగాం, మా మూతులు వాసన చూడండి

తాను త్రవ్విన గోతిలో తానే పడతాడు
తాను తిన తవుడు లేదు - వుంచుకున్న దానికి వడియాలు
తాను దూర సందులేదు - మెడకో డోలు
తాను పట్టిన కుందేటికి మూడే కాళ్ళు అన్నట్లు
తాను మింగేదాన్నీ - తనను మింగేదాన్నీ చూచుకోవాలి
తాను మెచ్చ తినాలి - పరుల మెచ్చ నడవాలి
తాను తుమ్మి తానే శతాయుష్షు అనుకున్నట్లు
తానొకటి తలిస్తే దైవమొకటి తలచినట్లు
తాపుల గొడ్డుకు రోలడ్డమా?
తామరాకుపై నీటి బొట్టు లాగా
తాయెత్తులకే పిల్లలు పుడితే మొగుడెందుకన్నట్లు
తా వలచింది రంభ - తా మునిగింది గంగ
తాళ్ళపాక వారి కవిత్వం కొంత - నా పైత్యం కొంత
తింటే అయాసం - తినకుంటే నీరసం
తింటే కదలలేను - తినకపోతే మెదలలేను
తింటేగానీ రుచి తెలీదు - దిగితేగానీ లోతు తెలీదు
తింటే గారెలు తినాలి - వింటే భారతం వినాలి
తిండికి ఏనుగు - పనికి పీనుగు
తిండికి చేటు - మందికి బరువు
తిండికి తిమ్మరాజు - పనికి పోతరాజు
తిండికి ముందు - పనికి వెనుక
తిండికి మెండు - పనికి దొంగ
తిండికి వచ్చినట్టా - తీర్థానికి వచ్చినట్టా?
తిండి కొద్దీ పసరం
తిండెక్కువైతే తీపరం పెరుగుతుంది
తిక్కల వాడు తిరునాళ్ళకు పోతే ఎక్కా, దిగా సరిపోయిందిట
తిక్కోడి పెళ్ళిలో తిన్నవాడిదే లాభం అన్నట్లు
తిట్టబోతే అక్కబిడ్డ - కొట్టబోతే బాలింత అన్నట్లు
తిట్టితే చచ్చేవాడూ - దీవించితే బ్రతికేవాడూ లేడు
తిట్టితే గాలికి పోతాయి
తిట్టిన వాడికి తిట్టున్నర అన్నట్లు
తిట్టుకు సింగారం లేదు
తిట్టే నోరు, తినే నోరు, తిరిగే కాలూ వూరుకోవు

తినగల అమ్మ తిండి తీర్థాలలో బయటపడుతుంది
తినగా తినగా గారెలు చేదు
తినబోతూ రుచులడిగినట్లు
తిననేర్చినమ్మ పెట్ట నేరుస్తుంది
తినమరిగిన కుక్క అలమరిగిందట
తినమరిగిన కోడి యిల్లెక్కి కూసింది
తినమరిగిన ప్రాణం అల్లాడిపోతుంది
తిని వుండలేక, తాగి బొందలో పడినట్లు
తిని కక్కరాదు - కని పోగొట్టుకోరాదు
తినే తినే కూడులో మన్ను పోసుకున్నట్లు
తినేది గొడ్డు మాంసం పైగా విభూతి రేఖలు
తిన్న యింటి వాసాలు లెక్కపెట్టినట్లు
తిన్నదాని కంటే అరిగిందే బలం
తిమ్మన్నా! తిమ్మన్నా! నమస్కారం అంటే నా పేరు నీకెలా తెలిసిందని అడిగితే నీ ముఖం చూడగానే తెలిసిందని అన్నాడట
తిమ్మిని బ్రహ్మి, బ్రహ్మిని తిమ్మి చేసినట్లు
తియ్యని ముద్దులకు మురవాలో, అదిరే దెబ్బలకు అరవాలో తెలియటం లేదన్నదట
తియ్యని రోగాలు - కమ్మని మందులు
తిరుగానాం మరగానాం తీపి వాయనం అన్నట్లు
తిరిగి రైతు - తిరక్క బైరాగి చెడతారు
తిరిగే కాలూ, తిట్టే నోరు వూరుకోవు
తిరుపతి క్షవరంలాగా
తిలా పాపం తలా కొంచెం
తీగ కదిలిస్తే డొంకంతా కదుల్తుంది
తీగకు కాయ బరువా?
తీట గలవానికి తోట గలవానికి తీరికుండదు
తీట బట్టి వాడే గోక్కుంటాడు
తీట సిగ్గెరగదు
తీతువ పిట్టలాగా
తీపి ఏదంటే ప్రాణం అన్నట్లు
తీయగా తీయగా రాగం - మూలగ్గా మూలగ్గా రోగం
తీర్థము, స్వార్థము కలిసి వచ్చినట్లు
తీరు తీరు గుడ్డలు కట్టుకొని తీర్థానికి పోతే, ఊరికొక గుడ్డ వూడిపోయిందట

తీర్చే వారుంటే ఎన్ని బెట్టులైనా పోవచ్చు

తీసినవాడూ బాగానే వుంటాడు - చూచినవాడూ బాగానే వుంటాడు ఎదుటివాని మీద పడుతుంది ముట్టుపుల్ల

తుట్టె పురుగుకు రెక్కలొచ్చినా, ముసలాడికి ప్రాయం వచ్చినా పట్టపగ్గా లుండవు

తుప్పరల పసే గానీ మంత్రాల పస లేదు

తుమ్మ తోపుల్లో కొత్త కోలాటం

తుమ్మల్లో ప్రొద్దుకూకినట్లు

తుమ్మ దుడ్డు వలె - కాపు కదురు వలె

తుమ్మితే వూడిపోయే ముక్కు ఎన్నాళ్ళుంటుంది

తుమ్ముకు తమ్ముడు లేడు గానీ ఆవలింతకు అన్న వున్నాడు

తుమ్ము తమ్ముడై చెపుతుంది

తుమ్మెదలాడితే వాన తప్పదు

తురకలలో మంచివాడెవరంటే తల్లిగర్భాన వున్నవాడు, పుడమిగర్భాన ఉన్నవాడు

తురక లేని వూళ్ళో దూదేకులవాడే ముల్లా

తురకవాడికి గంగిరెద్దు పోతే కోసుకుని తిన్నారట

తులము నాలుకకు తొంభై రుచులు

తులలో వానకు ధరణి పండును

తులసి కోటలో దురదగొండి మొలచినట్లు

తులసివనంలో గంజాయి మొక్కలాగా

తులవ నోటికి ఉలవపప్పు

తూనీగలాడితే తూమెడు వర్షం

తూర్పున ఇంద్ర ధనుస్సు - దూరాన వర్షం

తూర్పున ఇంద్ర ధనుస్సుకు దుక్కిటెద్దు రంకె వేస్తుంది

తెంపుల నీళ్ళు - చిల్లులు కడవ

తెగించి దానం చేస్తా తేరా పిడికెడు రాళ్ళు అన్నాడట

తెగించినవాడికి తెడ్డే లింగం

తెగితే లింగడు రాయి

తెగిన వేలుమీద ఉచ్చకూడ పోయడు

తెగువ దేవేంద్ర పదవి

తెగేదాకా లాగరాదు

తెడ్డుండగా చెయ్యి కాల్చుకున్నట్లు

తెడ్డుకేమి తెలుసు వంట రుచి?

తెలఘాణ్యపు టెక్కు - నియోగపు నిక్కు

తెలియని దయ్యంకన్నా తెల్సిన దయ్యం మేలు

తెలివి ఒకరి సొత్తా!

తెలివికి తల లేకపోయినా, భోజనానికి పొట్ట వుంది

తెలివి తక్కువ - ఆకలెక్కువ

తెలివైనవాడికి చిటికెల సంకేతం చాలు

తెలిసే వరకే బ్రహ్మ విద్య - తెలిసిన తర్వాత కూసు విద్య

తెల్లనివన్నీ పాలు -నల్లనివన్నీ నీళ్ళు అనుకున్నట్లు

తెల్లవారితే ఎల్లవారల బ్రతుకులూ ఒక్కటే

తెల్లవారితే చూడు ఎల్లాయి బ్రతుకు

తేనెటీగల పని తీరుబడి లేని పని

తేనె పోసి పెంచినా వేపకు చేదు పోదు

తేరగా వచ్చింది తెగ తిన్నట్లు

తేరగా వచ్చింది వూరికే పోతుంది

తేర గుర్రం - తంగేడు బరిక

తేలు కుట్టిన దొంగలాగా

తేలుకు పెత్తనం ఇస్తే తెల్లవార్లూ తెగ కుట్టిందట

తేలు తేలండీ! అంటూ అరిస్తే మొగాళ్ళను పిలవ్వే అన్నాట్ట,

మీరు మొగాళ్ళు కారా అని భార్యంటే సమయానికి గుర్తు చేసావు కర్రతే అన్నాట్ట

తేలు మాదిరి కుట్టటం - బల్లి మాదిరి అణగటం

తేలువలె కుట్టినట్లు

తేలేనయ్యకు తిండి మెండు - వండలేనమ్మకు వగలు మెండు

తొండ ముదిరితే ఊసరవెల్లి

తొందరకు ఆలస్యం తోడు

తొందరగా రమ్మంటే, తిరగమూత వేసి వస్తానన్నట్లు

తొడ సంబంధం తొంభై ఏళ్ళుంటుంది

తొత్తు క్రింద బడి తొత్తులాగా

తొత్తులాగా పనిచేసి దొరలాగా అనుభవించాలి

తొలకరి జల్లులు - ఆశల మొలకలు

తొలకరిలో చెరువు నిండినా - తొలిచూలు కొడుకు పుట్టినా లాభం

తొలకరి వాన మొలకలకు తల్లి

తొలి ఏకాదశికి తొలి తాటిపండు

తోక తెగిన నక్కలాగా

తోకతో నారాయణా అన్నట్లు

తోక ముడుచుకొన్నట్లు

తోచి తోచనమ్మ తోడికోడలు పుట్టింటి కెళితే - అది తోచనమ్మ అత్తారి పుట్టింటికి పోయిందట
తోచీ తోచనమ్మ తోడికోడలు పుట్టింటి కెళితే - చూచీ చూడనట్లు చూచారట
తోటకూర నాడైనా చెప్పవైతివిరా కొడకా అన్నట్లు
తోట మీద వారికి, పీట మీద వారికి మొగమాట ముండదు
తోడులేక రాచపీనుగ వెళ్ళదు
తోడేలును గొర్రెలకు కాపుంచినట్లు
తోరణం కట్టగానే పెళ్ళయినట్టా?
తోరణం కట్టినింట్లో తగవు పనికిరాదు
తోలు కొరికే వాడు పోతే ఎముక కొరికే వాడు వస్తాడు
తోలు తీయకుండానే తొనలు మ్రింగినట్లు

—♦ ద ♦—

దంచలేనమ్మ ఊదూది చూచిందట
దంచేదొకరైతే ప్రక్కలెగరేసే వాడింకొకడు
దండించేదాత లేకుంటే, తమ్ముడు చండప్రచండుడు
దండుగలో దండుగ
దంపినందుకు బొక్కిందే కూలి
దంపినమ్మకు బొక్కిందే దక్కుడు
దంపుళ్ళ పాటకు దరిద్రం లేదు
దగ్గరకు పిలిచి నీ కన్ను గుడ్డి అన్నట్లు
దగ్గరకు వస్తే ఎగ్గు లెంచినట్లు
దగ్గర వాళ్ళకే నిక్కు లెక్కువ
దగ్గూ, గజ్జీ దాచినా దాగవు
దత్తత మీద ప్రేమా? దాయాది మీద ప్రేమా?
దప్పిక కొన్నప్పుడు బావి త్రవ్వినట్లు
దమ్మిడీ ఆదాయం లేదు క్షణం తీరికలేదు
దమ్మిడీ పెళ్ళికి ఏగానీ బోగం మేళం
దమ్మిడీ ముండకు ఏగానీ క్షవరం
దయలేని అత్తకు దణ్ణం పెట్టినా తప్పే - లేకున్నా తప్పే
దయ్యం పట్టినప్పుడే చెప్పుతో కొట్టాలి
దయ్యాలతో చెలిమి చేసినట్లు
దరిద్రానికి మించిన బాధ లేదు
దరిద్రానికి మాటలు హెచ్చు - తద్దినానికి కూరలు హెచ్చు

దరిద్రుడికి అంటనప్పుడు ఆముదం రాచినా అంటదు
దరిద్రుడికి ఏరేవు కెళ్ళినా ముళ్ళపరిగే
దరిద్రుడికి పిల్లలెక్కువ
దరిద్రుడి చేనుకు వడగండ్ల వాన
దరిద్రుడు తలగడుగబోతే వడగండ్ల వాన కురిసిందట
దరిద్రునికి దైవమే తోడు
దర్జీవానిని చూస్తే సాలెవానికి కోపం
దరిలేని బావి - వితరణలేని ఈవి
దశకొద్దీ దొరికాడు దిసిమొల మొగుడు
దశకొద్దీ పురుషుడు - దానం కొద్దీ బిడ్డలు
దశ దానాలకూ తోటకూర కట్టే
దశ వస్తే దిశ కుదురుతుంది
దాగబోయి తలారి యింట్లో దూరినట్లు
దాగబోయిన చోట దయ్యాలు పట్టుకున్నట్లు
దానం చేయని చెయ్యీ - కాయలు కాయని చెట్టూ ఒక్కటే
దానాలలోకెల్లా విద్యాదానం శ్రేష్ఠం
దాయాది వుంటే నిప్పెందుకు?
దారం లేని సూదిని దయ్యం మెత్తుకుపోతుంది
దారిన దొరికింది ధర్మానికి పోయింది
దారినపోయే తద్దినాన్ని పిలిచి నెత్తి కెక్కించుకున్నట్లు
దారినిపోయే శనీశ్వరాన్ని పిలిచి పీట వేసినట్లు
దాలి గుంటలో కుక్క మాదిరి
దాసరిపాట్లు దైవాని కెరుక
దాసుని తప్పు దండంతో సరి
దింపుడు కళ్ళాశ
దిక్కు లేని యిల్లు దయ్యాల నిలయం
దిక్కు లేని వారికి దేవుడే దిక్కు
దిగంబర సన్న్యాసికి చాకలెందుకు?
దిగితే గానీ లోతు తెలియదు
దిన దిన దండం నూరేళ్ళాయుష్షు
దినబత్తెం దివిటీ వెలుగు
దినమూ చచ్చేవాడికి ఏడ్చే దెవరు?
దివిటీ ముందు దీపం పెట్టినట్లు

దీపం ఆరిన తర్వాత దినుసంతా ఒక్కటే
దీపం ఉండగానే యిల్లు చక్కబెట్టుకోవాలి
దీపం పేరు చెబితే చీకటి పోతుందా?
దీపం ముడ్డి క్రిందనే చీకటి
దీపావళికి దీపమంత చలి
దీపావళికి వర్షాలు ద్వీపాంతరాలు దాటుతాయి
దుంగ దించి బండ నెత్తుకొన్నట్లు
దుక్కి వుంటే దిక్కు వుంటుంది
దుక్కికాని చేను తాలింపులేని కూర
దుక్కికొద్దీ పంట - బుద్ధి కొద్దీ సుఖం
దుక్కి చాలని చేనుకు ఎరువు ఎంత పెట్టినా వట్టిదే
దుక్కిటెద్దు చావు పక్కలో పెళ్ళాం చావు వంటిది
దుక్కి దున్నితేనే భూమికి శాంతం
దుత్తకు పాల రుచి తెలుసా?
దున్నకుండా చల్లితే కొయ్యకుండా పండినట్లు
దున్నగలిగేవాడికే ధరణి దీవెన
దున్న గలిగితేనే మన్ను ముట్టుకోవాలి
దున్నటం ఎవడైనా దున్నుతాడు - పంట పండించేవాడే కావాలి నాకు అందిట
దున్నపోతు ఈనిందంటే దూడను కట్టేయమన్నట్లు
దున్నపోతు మీద వాన కురిసినట్లు
దున్నబోతే దూడల్లోనూ మేయబోతే ఎడ్లలోనూ
దున్నుతూ వుంటే నాగళ్ళు - పారుతూ వుంటే నీళ్ళు
దున్నే ఎద్దునే పొడిచేది
దున్నేవాడు లెక్కలేసుకుంటే నాగలికూడా మిగలదు
దున్నేవానికి దడవనా తొక్కేవానికి వెరవనా అన్నదట
దుర్మార్గానికి తండ్రి బద్ధకం
దుష్టులకు దూరంగా ఉండాలి
దూకు దూకుమనే వాళ్ళేగానీ, దూకే వాడు ఒక్కడూ లేడు
దూబర తిండికి తూమెడు
దూరపు కొండలు నునుపు
దూస్తే దోసెడు - ఊదితే హుళక్కి
దెబ్బకి దెయ్యం వదులుతుంది
దెబ్బకొడితే దేవేంద్రలోకం కనబడాలి

దేవతలకు దుమ్ము - రాక్షసులకు మన్ను
దేవర చిత్తం - దాసుడి భాగ్యం
దేవర తలిస్తే దెబ్బలకు కొదువా?
దేవుడని మ్రొక్కితే దయ్యమై పట్టినట్లు
దేవునికి చూపులు - మనకి మేపులు
దేవునికి ముడుపు - దయ్యానికి దెబ్బ
దేవుడి పెండ్లి కందరూ పెద్దలే
దేవుడు తలిస్తే సంపదలకు కొదవా?
దేవుడు వరమిచ్చినా, పూజారి వరమీయడన్నట్లు
దేహి అంటే నాస్తి అనరాదు
దైవబలం మహాబలం
దైవాన్ని నమ్మి చెడినవాడు లేడు
దొంగండీ అంటే ముక్కు కరుస్తాడేమో జాగ్రత్త అన్నాడట
దొంగకు తేలు కుట్టినట్లు
దొంగకు తోడు - దొరకు సాక్షి
దొంగకు తోడు దొంగ
దొంగకు దొంగ సహవాసం
దొంగకు దొంగబుద్ధి - దొరకు దొరబుద్ధి
దొంగకు దొరికిందే చాలు
దొంగకు భయము - లంజకు సిగ్గు లేవు
దొంగగడ్డి మేసే గొడ్డయినా కట్టుకొయ్య వద్దకు రాక తప్పదు
దొంగ చేతికి తాళ మిచ్చినట్లు
దొంగతనానికి పోతూ డోలు చంకన పెట్టుకుని పోయినట్లు
దొంగను దోస్తే దాదూ లేదు - ఫిర్యాదూ లేదు
దొంగపోటు కంటే లింగ పోటెక్కువయిందిట
దొంగ పోయి తలారింట దూరినట్లు
దొంగల సొమ్ము దొరలపాలు
దొంగల సొమ్ము పరులపాలు
దొంగలందరూ దుష్టులు కారు - దుష్టులందరూ దొంగలే
దొంగలు పడ్డ ఆరునెలలకు కుక్కలు మొరిగినట్లు
దొంగలూ దొంగలూ కలిసి వూళ్ళు పంచుకున్నట్లు
దొంగవాడి దృష్టి మూటమీదనే
దొంగాడి పెళ్ళాం ఏనాటికైనా ముండమోపే

దొంగవాని తల్లికి ఏడువ భయం
దొంగిలించపోతే మంగలం దొరికిందట
దొందూ దొందే
దొడ్డివాకిట దయ్యాన్ని తరిమితే, తలవాకిట వచ్చి నిల్చిందట
దొడ్డెడు గొడ్లను దొంగలు తోలుకుపోతే గొడ్డు గేదే శ్రీమహాలక్ష్మి
దొరకని పూలు దేవునికర్పణం
దొరల చిత్తం - చెట్టు నీడ నిలకడ లేనివి
దొరికితే దొంగ - దొరకకపోతే దొర
దొరబిడ్డ అయినా ఒకనికి పెండ్లామే
దోచుకుపోయినవాడు దొర - దొరికినవాడు దొంగ
దోసకాయ తిన్న కడుపూ, దొంగలు దోచిన యిల్లూ ఒక్కటే
దోసెడు కాంతులు - వెన్నెల వూసులు
దౌర్భాగ్యపు దామోదరుడు
ద్రవిడ ప్రాణాయామంలాగా

—♦ ధ ♦—

ధనమొస్తే దాచుకోవాలి - రోగమొస్తే అమ్ముకోవాలి
ధనియాల జాతి వాళ్ళలాగా
ధరకు దొర ఎవడు?
ధర తక్కువ బంగారానికి వన్నెలెక్కువ
ధరణికి గిరి భారమా?
ధరించే ఎరువున్నా భరించే పొరుగులేదు
ధర్మానికి చీర యిస్తే, యింటికి వెనక్కి వెళ్ళి మూర వేసిందట
ధర్మానికిపోతే కర్మం చుట్టుకొన్నట్లు
ధర్మో రక్షతి రక్షితః
ధాష్టీకపు ముష్టి
ధాష్టీకానికి ధర్మం లేదు
ధీరుడైనా కావాలి దీనుడైనా కావాలి
ధూపం వేస్తే పాపం పోతుందా?
ధైర్యం లేని రాజు - తెలివి లేని మంత్రి
ధైర్యే సాహసే లక్ష్మి

—♦ న ♦—

నంగనాచి తుంగబుఱ్ఱ
నంగిమాటల వాడినీ - దొంగ చూపుల వాడినీ నమ్మరాదు
నందనవనంలో నాగుపామున్నట్లు
నంది అంటే పంది అన్నట్లు
నందిని చేయబోయి పందిని చేసినట్లు
నందిని పంది - పందిని నంది చేయగలిగినవాడు
నంబి కవిత్వం - తంబళ్ళ జోస్యం
నంబివాడు ఎదురైనా నాగుపాము ఎదురైనా కలిసిరావు
నంబీ నంబీ నా పెళ్ళికేమి సహాయం చేస్తావంటే నీ పెళ్ళికి ఎదురు రాను పో! అన్నాడట
నక్క ఎక్కడ నాగలోక మెక్కడ?
నక్క జిత్తులన్నీ నాదగ్గరుండగా తప్పించుకుపోయెరా తాబేటిబుఱ్ఱ
నక్క జిత్తులవాడు
నక్కను చూచిన వేటగాడిలాగా
నక్కను త్రొక్కి వచ్చినట్లు
నక్కపుట్టి నాలుగు వారాలు కాలేదు - నేనింత ఉప్పెన ఎన్నడూ చూడలే దన్నదట
నక్క పోయిన తర్వాత బొక్క కొట్టుకున్నట్లు
నక్కలు బొక్కలు వెదుకును
నక్క వినయం - కొంగ జపం
నగుబాట్ల పెళ్ళికి పెళ్ళినాడే నాగవల్లి అన్నట్లు
నట్టేట పుట్టి ముంచినట్లు
నట్టేట చేయి విడిచినట్లు
నట్టేట పడ్డ సొమ్ము నట్టింటికి నడిచి వచ్చినట్లు
నడిచే దారిలో గడ్డి మొలుస్తుందా?
నడచినవాడే పడేది
నడమంత్రపు సిరి
నడమంత్రపు సిరికి నెత్తిమీద కళ్ళు
నడమంత్రపు సిరి, నరంమీద పుండూ రెండూ ఒక్కటే
నడమంత్రపు సిరి వస్తే అర్ధరాత్రి గొడుగు పట్టమన్నాడట
నడమంత్రపు సిరి వస్తే నడుము లిరుగ పడ్డట్లు
నడిరాత్రి దుప్పట్లో యౌవ్వన మద్దెల మోతలన్నట్లు
నడువగా నడువగా పైగుడ్డే బరువు
నడుము మునిగేదాకానే చలి - నలుగురూ వినేదాకానే సిగ్గు
నత్తగుల్లలన్నీ ఒకచోట - ముత్యపు చిప్పలన్నీ ఒకచోట

నన్ను ఎరిగినవాడు లేకపోతే నా బడాయి చూడమన్నట్లు
నన్ను ముట్టుకోకు నా మాలకాకీ అన్నట్లు
నపుంసకునికి రంభ దొరికినట్లు
నమిలేవాడికన్నా మింగినవాడే ఘనుడు
నమ్మకానికి రాయబారమెందుకు?
నమ్మించి గొంతు కోసినట్లు
నయము నష్టకారి - భయము భాగ్యకారి
నయాన కాని పని భయాన అవుతుంది
నరకానికి నవ ద్వారాలు - స్వర్గానికి ఒక్కటే
నరములేని నాలుక ఎటైనా తిరుగుతుంది
నరునికి నాలుగు దశలు
నల భీమ పాకములు
నలిగి వున్నప్పుడు తొలగి వుండమన్నారు
నలుగురితో చావు పెళ్ళిలాంటిది
నలుగురి తర్వాత ఆడపిల్ల పుడితే నట్టింట బంగారం -
ముగ్గురి తర్వాత ఆడపిల్ల పుడితే ముయ్యి మూకుళ్ళుండవు
నలుగురితో పాటు నారాయణా!
నలుగురూ నడిచే దారే నడవాలి
నలుగురూ నడిచిందే బాట - పలికిందే మాట
నలుగురూ వినేదాకానే సిగ్గు
నలుపు నారాయణ స్వరూపం
నలుపో తెలుపో నలుగురు పిల్లలు - ముతకో సన్నమో నాలుగు చీరలు
నల్ల బంగారం యిస్తా సాన పెట్టావా అందిట
నల్లబాపడు నాభికంటే విషం
నల్లేరు మీద బండిలాగా
నవరత్నాలున్నా నారీరత్నం వుండాలి
నవాబు పొట్టకూ, తమలపాకు కట్టకూ ఎప్పుడూ తడుపు కావాలి
నవ్వలేని వారిని నమ్మరాదు
నవ్వు నాలుగిందాల చేటు
నవ్విన నాపచేనే పండుతుంది
నవ్వే ఆడదాన్నీ - ఏడ్చే మగవాణ్ణీ నమ్మరాదు
నష్టపడ్డా భ్రష్టు కారాదు
నాకు లేక ఆకులు నాకుతుంటే నీకెక్కడ పెట్టేది?

నా కోడి, కుంపటి లేకుంటే ఎలా తెల్లారుతుందో, నిప్పెట్లా దొరుకుతుందో చూస్తానందట
నాగరికంలేని మాట నాలుక తీట
నాగలోకానికి నక్కకూ పోలికా?
నా చేతి మాత్ర వైకుంఠ యాత్ర అన్నాడట
నా చేను నీకు రాసిస్తా దున్నుకుని పంట పండిస్తావా? అని అడిగిందట
నాజూకు నయగారాలు - వలపు వయ్యారాలు
నాటిన పైరుకు నష్టం లేదు
నాడా దొరికింది - యిక గుర్రం కొందామన్నట్లు
నాతి బలం నాలుకే
నాతోనే అంతా వున్నది అన్నట్లు
నాది కాదు - నా అత్త సొమ్ము అన్నట్లు
నా దెబ్బకు గోలకొండ కూడా అబ్బా అంటుంది
నానాటికీ తీసికట్టు నాగంభొట్లు
నా నోట్లో నీ వేలు పెట్టు - నీ కంట్లో నా వేలు పెడతా అన్నట్లు
నా పాతివ్రత్యం గూర్చి నా మొదటి మొగుణ్ని అడగరా రెండో మగడా అందిట
నా పెనిమిటికి లేనిది నీకుంది అందుకే నీ పక్కలోకొచ్చా అందిట
నామాలవారే గానీ, నియమాలవారే లేరు
నా మొగుడికే పసవుంటే నీ దగ్గరెందుకు పడుకుంటానని అందిట
నాయనకు పెళ్ళి సంబరం - అమ్మకు సవతి సంకటం
నారి తెగినా కష్టమే - నారి తిరిగినా కష్టమే
నారు పోసినవాడే నీరూ పోస్తాడు
నాలిముచ్చు వెధవనీ, నీళ్ళు నమిలేవాణ్నీ నమ్మరాదు
నాలుక కటువు - ఎద మెత్తన
నాలుక వుంటే అన్ని దిక్కులూ తిరుగగలడు
నాలుక దాటితే నరకము
నాలుక మీద తేనె - మనసులో విషం
నాలుకా! నాలుకా! వీపుకు దెబ్బలు తేకే
నా వ్రేలితో నా కన్నే పొడిచినట్లు
నాశనమూ - నల్ల బొగ్గులూ
నా సింగారం చూడరా నా బంగారు మగడా! అన్నట్లు
నిండా మునిగిన వానికి చలేమిటి?
నిండిన కడుపుకు అన్నం - బట్టతలకు నూనె అన్నట్లు
నిండిన కడుపుకు నిక్కెక్కువ

నిండిన కడుపు నీతి వినదు
నిండు కుండ తొణకదు
నిండుటేరు నిలిచి పారుతుంది
నింద లేనిదే బొంది పోదు
నింద వస్తుంది గానీ అవమానం రాదు
నిజం మాట్లాడితే ఉన్న ఊరు అచ్చిరాదు
నిజం మాట్లాడితే నిష్ఠూరం
నిజం కురచ - బొంకు పొడవు
నిజం నిలకడ మీద తెలుస్తుంది
నిజమైన బంగారం నిప్పుకు వెరవదు
నిజానిజాలు నిలకడ మీద తెలుస్తాయి
నిత్య కళ్యాణం పచ్చతోరణం
నిత్య దరిద్రుడు నిశ్చింత పురుషుడు
నిద్రపోతున్నవాడిని లేపగలంగానీ, మేలుకొని నిద్ర నటిస్తున్నవాడిని లేపగలమా?
నిదానమే ప్రధానం
నిన్న ఉన్నవాడు నేడు లేడు
నిప్పుకు చెదలంటుతుందా?
నిప్పుకూ నీటికీ ఉన్నంత స్నేహం
నిప్పు త్రొక్కిన కోతిలాగా
నిప్పు ముట్టనిదే చేయి కాలదు
నిప్పు లేనిదే పొగరాదు
నిప్పులో ఉప్పు వేసినట్లు
నిమ్మకు నీరెత్తినట్లు
నియమం కోసం నామం పెడితే, నామం నా కొంపముంచింది అన్నట్లు
నియోగి నిక్కులు
నియోగపు ముష్టికి బనారసు సంచి
నిర్భాగ్యపు దామోదరుడికి అభాగ్యపుటల్లుడు
నిలకడ లేని మాట నీళ్ళ మూట
నిలుచోటానికి చోటిస్తే పడగ్గది ఎక్కడన్నాడట
నివురు కప్పిన నిప్పువలె
నిష్ఠ నీళ్ళపాలు - మంత్రం మాలలపాలు
నిష్ఠ మాలలపాలు - మానం సాయిబుపాలు
నీ ఎడమ చెయ్యి తియ్యి - నా పురచెయ్యి పెడతాను అన్నట్లు

నీకు ఎక్కడ సంశయమో, నాకూ అక్కడే సందేహం

నీ కూడు తింటూ, నీ బట్ట కడుతూ, నాతో కాపురం చెయ్యి అన్నట్లు

నీకు బెబ్బెబ్బే - నీ యబ్బకు బెబ్బెబ్బే

నీకో దణ్ణం - నీ పెద్దకొక దణ్ణం

నీకోసం పుట్టా, నీకోసం పూచా, దొరలా దోచుకో అందట

నీటికి కలువ - మాటకు చలువ

నీటికి నాచు తెగులు - మాటకు మాట తెగులు

నీటికి నాచు తెగులు - నాతికి రంకు తెగులు

నీటిలో జాడలు వెతికినట్లు

నీడలకు నోళ్ళుంటాయి

నీతో కాపురం ఒంటికి కంపరం అన్నట్లు

నీతి లేనివాడు కోతికంటే పాడు

నీతి లేని మాట రాతి వేటు

నీతోడిదే లోకం అన్నట్లు

నీ పప్పు నా పొట్టు కలిపి ఊదుకు తిందాం రా! అన్నట్లు

నీ పెండ్లాం ముండమొయ్యా!

నీ పెండ్లి ఎట్లాగో పాడయింది, నా పెండ్లికి రా అన్నాడట

నీరు వుంటేనే పల్లె - నారి వుంటేనే యిల్లు

నీరు పల్లమెరుగు - నిజం దేముడెరుగు

నీటి మూటలు - గాలి మాటలు

నీళ్ళ మూట - వంచకుడి మాట ఒక్కటే

నీళ్ళు లేని పైరు - నూనె లేని జుట్టు

నీవు ఒక అందుకుపోస్తే, నేను ఒకందుకు తాగుతున్నా

నీతల్లో తేజమ్మ

నీవు నేర్పిన విద్యయే నీరజాక్ష

నీవు పాడిందానికీ, నేను విన్నదానికి సరి. తలవూపిన దానికి తంబూర పెట్టిపో! అన్నట్లు

నీ సరి వేల్పులు - నా సరి దాసులు లేరు

నీ సొమ్ము ఆదివారం - నా సొమ్ము సోమవారం

నుదుట వ్రాయనిదే నోటరాదు

నుయ్యి తియ్యబోతే భూతం బయటపడ్డట్లు

నువ్వు దంచుతూ వుండు - నేను పక్కలెగరేస్తాను అన్నట్లు

నూటికి కోటికి ఒకడు

నూటికి పెట్టి కోటికి గొరిగినట్లు

నూతి కప్పకు సముద్రపు సంగతేం తెలుస్తుంది?

నూరు అబద్ధాలాడి అయినా ఒక యిల్లు నిలుపమన్నారు

నూరు కీళ్ళు ఓరిస్తేగానీ ఒక మేలు దక్కదు

నూరు కొరడా దెబ్బలైనా ఒక బొబ్బట్టుకు సరిరావు

నూరు గొడ్లను తిన్న రాబందు ఒక్క గాలివానకు చస్తుంది

నూరు నోములు ఒక్క రంకుతో సరి

నూరు మాటలు ఒక వ్రాతకు సరికావు

నూరేళ్ళు వచ్చినా నుదుటి వ్రాతే గతి

నెత్తి కాలనిదే జోలె నిండదు

నెత్తిన నోరుంటే పెత్తనం సాగుతుంది

నెత్తీబోడి తిత్తీబోడి, తిరుపతికెందుకు?

నెమలి కంటినీరు వేటగానికి ముద్దా?

నెమలిని చూచి నక్క నాట్యమాడినట్లు

నెయ్యానికైనా - వియ్యానికైనా - కయ్యానికైనా సమానంగావుండాలి

నెల తక్కువైనా రాజింట పుట్టాలి

నెల తక్కువైనా మగవాడిగా పుట్టాలి

నెల బాలుడికి నూలు పోగన్నట్లు

నేడు చస్తే రేపటికి రెండు

నేతి కుండను నేలబెట్టి, ఉత్త కుండను ఉట్టి మీద పెట్టినట్లు

నేతి బీరకాయలాగా

నేను పుట్టకపోతే నువ్వెవరిని పెళ్ళి చేసుకునేవాడివని అడిగితే, నీతల్లిని పెళ్ళాడేవాడిని అన్నాడట

నేను వెళితే లేదుగానీ నా పేర చీటీ పంపితే పని జరుగుతుందా?

నేర్చి చెప్పిన మాట నెరవాది మాట

నేర్చినమ్మ ఏడ్చినా బాగానే వుంటుంది

నేర్చిన బుద్ధి ఏడ్చినా పోదు

నేలచూపు పోతే వాలుచూపు సై అంటుంది

నేలది తీసి నెత్తికి రాసుకున్నట్లు

నేలరాయి నెత్తికెత్తుకున్నట్లు

నేల విడిచి సాము - నీరు విడిచి ఈత

నేసేవాణ్ని నమ్ముకుని పొలిమేర జగడం ఒప్పుకోరాదు

నొప్పించక తా నొవ్వక తప్పించుకు తిరుగువాడే ధన్యుడు

నొసట పళ్ళు - నోట్లో కళ్ళు లేవు

నొసట నామాలు - నోట్లో బూతులు

నొసట వ్రాసిన వ్రాతని చెరిపే దెవరు?
నోటి తీట పొట్టకు చేటు
నోటికి, చేతికి చీకటి లేదు
నోటితో లేదనేది చేతితో లేదంటే సరి
నోటితో మాట్లాడుతూ, నొసటితో వెక్కిరించినట్లు
నోట్లో నువ్వుగింజ దాగదు
నోట్లో ముద్ద గూట్లో దీపం
నోట్లో వేలు పెట్టినా కరవలేని నంగనాచి
నోరు అప్పాల పిండి - చెయ్యి బలుసు ముల్లు
నోరుంటే ఊరుంటుంది
నోరున్న తలగాచును
నోరున్నవాడిదే రాజ్యం
నోరు చేసే అఘాయిత్యాన్ని పొట్ట భరించలేదు
నోరు నవ్వటం - నొసలు వెక్కిరించటం
నోరు మంచిదయితే ఊరు మంచిది
నోరు మాట్లాడుతుంటే నొసలు వెక్కిరించినట్లు
నోరు మూస్తే మూగ - నోరు తెరిస్తే గయ్యాళి
న్యాయదేవత వింటుందేగానీ చూడలేదు
న్యాయానికి కూడు లేదు
న్యాయానికి రోజులు లేవు
న్యాయాన్ని రక్షిస్తే, అది నిన్ను రక్షిస్తుంది
న్యాయదేవత కళ్ళు విప్పనంతవరకే అన్యాయం ఆగడాలు

———♦———

—♦ ప ♦—

పంచదార పలుకులు - విషపు చూపులు

పంచపాండవులంటే నాకు తెలీదా? మంచపుకోళ్ళులాగా ముగ్గురంటూ రెండువేళ్ళు చూపించాడట

పంచాంగం పటపట - విస్తరాకు లొటలొట

పంచాంగం పోగానే తిథీ వారాలూ పోతాయా?

పంచాగ్ని మధ్య ఉన్నట్లు

పంటకు పెంట - వంట మంట

పండని ఏడు పాటు ఎక్కువ

పండాకును చూచి పసరాకు నవ్వినట్లు

పండాకు రాలుతుంటే పసరాకు నల్లబడుతుంది

పండిత పుత్రుడు పరమ శుంఠ

పండిన రోజే పండుగ

పండినా ఎండినా పని తప్పదు

పండుగనాడూ పాత పెళ్ళామేనా/పాత మొగుడేనా?

పండుగ - పైన దండుగ

పండు వలిచి చేతిలో పెట్టినట్లు

పండే పంట పైరులోనే తెలుస్తుంది

పంది ఎంత బలిసినా నంది కాదు

పందిని పొడిచే వాడే బంటు

పంది పన్నీరు మెచ్చునా?

పంది బురద మెచ్చు

పందిరి పడి బ్రతికినవారూ యిల్లు పడి చచ్చినవారూ లేరు

పందుం తిన్నా పరకడుపే

పంపకాలు మాకు - లొట్టలు మీకు

పకపకా నవ్వేవారూ, గబగబా అరిచేవారూ కపటమెరుగరు

పక్కమీద పూలు నలిగినట్లు నీవూ నలిగితే ఎట్లా అన్నాడట

పక్కలో బల్లెంలాగా

పక్కింటి పోరు పండగంత వేడుక

పగ గలిగి బ్రతకటం - పామున్న యింట్లో బ్రతకటం ఒక్కటే

పగటి నిద్ర పనికి చేటు

పగ బట్టిన త్రాచులాగ

పగలు చెయ్యి లాగితే రానిది, రాత్రి కన్నుగిటితే వస్తుందా?
పగలు చూస్తే రాత్రికి కలలోకి వస్తుంది అన్నట్లు
పగలూ, వగలూ నిప్పులాంటివి
పగలెల్లా బారెడు నేశాను - దీపం తేరా దిగనేస్తాను అన్నాడట
పగవాడిని పంచాంగం అడిగితే మధ్యాహ్నమే మరణం అన్నాడట
పచ్చగా వుంటే పదిమంది చుట్టాలు
పచ్చి వెలగకాయ గొంతుకడ్డం పడ్డట్లు
పట్టణే పాదమాచారం
పట్టినదంతా బంగారం - ముట్టినవల్లా ముత్యాలు అన్నట్లు
పట్టుకొన్నవాడు మట్టగుడిశ అంటే పైనున్నవాడు జెల్ల అన్నాడట
పట్టుకొమ్మను నరుక్కున్నట్లు
పట్టుచీర ఎరువిచ్చి, పీట పట్టుకుని వెంట తిరిగినట్లు
పట్టు పట్టరాదు, పట్టి విడువరాదు
పట్టెడు పెడితే పుట్టెడు పుడుతుంది
పట్టెడు బొట్టుంటే పది లక్షలు స్త్రీకి
పడతి పరువాలు పంచదార గుళికలు
పడమట కొర్రువేస్తే పందిళ్ళమీద రాజనాలు పండుతాయి
పడమట కొర్రువేస్తే పాడి ఆవు రంకె వేస్తుంది
పడమట పిసరంత మబ్బు నడిస్తే పాతాళందాకా వాన
పడమట మెరిసిన పది ఘడియలకు వాన
పడమట మెరిస్తే పంది కూడా నీళ్ళలో దిగదు
పడ్డ గోడలు పడ్డట్టుండవు - చెడిన కాపురం చెడినట్లుండదు
పడిసం పదిరోగాల పెట్టు
పడుగూ పేకలాగా
పడుచుపిల్ల పరువాలు రసరాజ్య సోపానాలు
పడుచుపిల్ల కనుగీటు యువహృదయపు తడబాటు
పడుచుపిల్ల కౌగిలి సుఖాల లోగిలి
పడుచుల కాపురం - చితుకుల మంట
పడుచులతో సయ్యాట - పాములతో చెలగాటం ఒకటే
పడ్డవారు చెడ్డవారు కారు
పణత పడే జాగాకే కాళ్ళు ఈడ్చుకుపోతాయి
పత్రి దేవుని మీద - భక్తి చెప్పులమీద
పదవులు మావి - బాధలు మీవి

పదిమంది చేరితే పనిపాడు
పదిమంది నడిచిందే బాట
పదిమంది కళ్ళ పడ్డ పాము చావక బ్రతుకుతుందా?
పది రాళ్ళు వేస్తే ఒక రాయైనా తగులుతుంది
పది వూళ్ళ పాపరాజులాగా
పదుగురాడుమాట పాటియై ధర చెల్లు
పద్మాసనం వేసుకుని కూర్చుంటే పరమాన్నం వడ్డిస్తారా?
పనికి పంగనామం పెట్టి గంపజాతర నెత్తికెత్తుకున్నట్లు
పనికి పరాకు - తిండికి హుషారు
పనికి పాతిక నష్టం - పరక లాభం
పనికి పీనుగ - తిండికి ఏనుగు
పనికి వచ్చి సరదా తీర్చమన్నట్లు
పనిగలవాడు పందిరేస్తే పిచ్చుకలు వ్రాలగానే పడిపోయిందట
పనిచేయనివాడు ఇంటికి చేటు
పని తక్కువ - ప్రాకులాట ఎక్కువ
పనిముందా? తిండి ముందా?
పని ముద్దా? పాటు ముద్దా?
పని లేని పాపరాజులాగా
పనిలేని మంగలి పిల్లితల గొరిగినట్లు
పనీ పాటూలేదు పదం పాడతానన్నట్లు
పనీలేదు - పాటూలేదు
పన్నెండామడల మధ్య బ్రాహ్మణుడు లేకపోతే యజ్ఞం చేయిస్తానన్నాడట
పప్పుకూటికి ముందు - చాకిరీకి వెనుక వుండాలి
పప్పులేని పెళ్ళి - ఉప్పులేని కూర
పప్పులో ఉప్పు వేసేటప్పుడు చెప్పెయ్యవే కోడలా అంటే,
పప్పులో చెప్పువేసి, అత్త కంచంలో అంచున పెట్టిందట
పయోముఖ విషకుంభము
పరకాంత పొందు తాచుపాము పడగ
పరకాంత లెందరయినా కులకాంతకు సాటిరారు
పరనింద గృహక్షయం - యతినింద కులక్షయం
పరమానందయ్యగారి శిష్యులలాగా
పరికిణీ, పావడాలు పరువాల ఆవడలు
పరుగెత్తి పాలు త్రాగేకన్నా, నిలబడి నీళ్ళు త్రాగటం మేలు

పరులసొమ్ము పాపిష్టిది
పరుల సొమ్ము పామువంటిది
పరుల సొమ్ము పేలపిండి
పరువాల జాతరలో పెదవి ఎంగిలా?
పరువాల పల్లవింత - పొన్పు త్రుళ్ళింత
పరువాల పొందుకు పరదాలు అడ్డెందుకు?
పరువాల పోరు మధువుల పుంత అన్నట్లు
పరువిచ్చి పరువు తెచ్చుకో
పరువుకీ, కరువుకీ డబ్బు
పరువు లేని బ్రతుకు పరమ రోత
పరోపకారం ఇదం శరీరం
పళ్ళూడకొట్టుకోవటానికి ఏ రాయైనా ఒక్కటే
పశువుల పాలు మేపును బట్టి
పశువుల విరివి - పంటకు తేట
పసిపిల్లలు దేవుడితో సమానం
పసిపిల్లలు, తాగుబోతులు నిజం చెబుతారు
పసుపు, కుంకుమల కోసం పది క్రోసులయినా వెళ్ళాలి
పెళ్ళికి బొట్టుపెట్టి పిలిస్తే వెళ్ళక, పెంకుపట్టుకుని వెనుకదారిన పులుసు కోసం వెళ్ళిందట
పాండవుల సంపాదన దుర్యోధనుల వారి పిండాకూళ్ళకు సరి
పాచిన కూరలు బాపనికన్నట్లు
పాచిపండ్లవాడు కూడబెడితే, బంగారు పండ్లవాడు అనుభవించాడట
పాటకు పది ఫణుతులు
పాటిమీద గంగానమ్మకు కూటిమీదే ధ్యాస
పాటుకలిగితే కూటికి కొదువా?
పాటు చేతకానివాడు మాటల మోసగాడు
పాటు పడితేనే భాగ్యం
పాటులెల్ల పొట్టకూటికే
పాడిందే పాడరా పాచిపండ్ల దాసరీ! అన్నట్లు
పాడికి పంట తమ్ముడు
పాడికుండలు పగులకొట్టినట్లు
పాడి గుట్టు - పంట రట్టు
పాడిని దాచాలి - పంటను పొగడాలి
పాడి పసరము, పసిబిడ్డ ఒకటే

పాడువూరికి నక్క తలారి
పాడే నోటికి పాట పండుగ
పాత చింతకాయ పచ్చడి
పాత చుట్టం - పాత చింతకాయపచ్చడి
పాతది పనికి రాదు - కొత్తది కొరగాదు
పాత రోత - కొత్త రుచి
పాత్ర యెరిగి దానం యివ్వాలి - వంశ మెరిగి బిడ్డను తెచ్చుకోవాలి
పానకంలో పుడకలాగా
పానుపు అలవాలిగానీ తనువులు గాదన్నట్లు
పాపమని పాలు పోస్తే, ఒద్దని ఒలకపోశాడట
పాపమని భోజనం పెడితే పక్కలోకి రమ్మన్నాడట
పాపాల భైరవుడు
పాపిట వంకరయితే బ్రతుకంత వంకరే
పాపి సముద్రానికి పోతే అరికాలు తేమ కాలేదుట
పాపిసొమ్ము పరులపాలు - ద్రోహిసొమ్ము దొంగలపాలు
పాపీ చిరాయువు
పాముకాళ్ళు పాముకే ఎరుక
పాముకు పళ్ళలో విషం - జ్ఞాతికి కండ్లలో విషం
పాముకు పాలు పోసినట్లు
పాము చావరాదు - బడిత విరగరాదు
పాము చుట్టము - పడగ పగ
పాము పడగ నీడను కప్ప చందాన
పారే ఏటికి నీరు పండుగ
పాలకొండ లోయల్లో బంతులాట అన్నట్లు
పాలకోసం పొదుగు కోసినట్లు
పాల పొంగు - పడుచు పొంగు
పాలు త్రాగి రొమ్ము గుద్దినట్లు
పాలు పొంగటం పొయ్యిపాలుకే
పిండార బోసినట్లు వెన్నెల
పిండికొద్దీ రొట్టె - తిండికొద్దీ పసరం
పిండి బొమ్మ చేసి ఆడబిడ్డంటే, ఆడబిడ్డ తనాన అదిరదిరి పడిందిట
పిండేవాడు పిండితే పిటుకురాయైనా పాలిస్తుంది
పిచ్చి కుదిరింది, రోకలి తలకు చుట్టమన్నాడట

పిచ్చి కుదిరితే గాని పెళ్ళికాదు - పెళ్ళి అయితే గాని పిచ్చి కుదరదు
పిచ్చివాని చేతిలో రాయిలాగా
పిచ్చివాడికి లోకమంతా పిచ్చే
పిచ్చుకమీద బ్రహ్మాస్త్రం
పిట్టకు పట్టేదెంత?
పిట్టకొంచెము - కూత ఘనము
పిట్టపోరూ పిట్టపోరూ పిల్లి తీర్చినట్లు
పిడుగుకు గొడుగడ్డమా?
పిడుగుకూ, బియ్యానికి ఒకే మంత్రమా?
పిత్త సత్తువ లేదు గానీ పాసనాలకు మందట
పితికే బర్రెను యిచ్చి పొడిచే దున్నను తెచ్చుకున్నట్లు
పిత్తి నేల గోకినట్లు
పిత్తిన ముత్తయిదువవలె
పిదప కాలానికి పిదప బుద్ధులు
పిరికివానికే పిడికెడంత మీసాలు
పిరికివాని బింకంలాగా
పిర్రలు చూసి పీట వేసినట్లు
పిలవని పేరంటానికి వెళ్ళినట్లు
పిలిచి పిల్లనిస్తానంటే వంక పెట్టినట్లు
పిలిచేవారుంటే బిగిసేవారికి కొదువలేదు
పిల్ల ఓపిక శోభనంలో తెలుస్తుందన్నట్లు
పిల్లకాకికేమి తెలుసు ఉండేలు దెబ్బ!
పిల్లకాయ - పిల్లకాకి
పిల్ల గలవాడు పిల్లకేడిస్తే - కాటివాడు కాసుకేడ్చినట్లు
పిల్ల చచ్చినా పురుటి కంపు పోలేదు
పిల్లనిచ్చినవాడు ఈగ - పుచ్చుకున్నవాడు పులి
పిల్ల పిడికెడు - గూనె గంపెడు
పిల్ల ముద్దుగానీ పియ్య ముద్దా!
పిల్లా అని పిలిస్తే పెళ్ళి చేసుకుంటావా అని అడిగిందట
పిల్లి ఎదురైతె తల్లి గూడా శత్రువవుతుంది
పిల్లి కళ్ళు మూసుకుని పాలు త్రాగుతూ ఎవరూ చూడటం లేదనుకుంటుందట
పిల్లికి ఎలుక సాక్షి
పిల్లికి కూడా భిక్షం పెట్టనట్లు

పిల్లికి చెలగాటం - ఎలుకకు ప్రాణసంకటం
పిల్లికి రొయ్యల మొలత్రాడు కట్టినట్లు
పిల్లి గ్రుడ్డిదయితే ఎలుక ముడ్డి చూపిస్తుంది
పిల్లిని చంకలో పెట్టుకుని పెళ్ళికి వెళ్ళినట్లు
పిల్లిని చంపిన పాపం గుడి కట్టించినా పోదు
పిల్లి పిల్లలను త్రిప్పినట్లు
పిల్లిమెడలో గంట కట్టేదెవరు?
పీటకు పిఱ్ఱకు వైరం
పీట పగిలేటట్లు తిన్నట్లు
పీనుగుమీద పిండాకూడు
పుండుకు పుల్ల మొగుడు
పుండున్నచోటే పుల్ల తగుల్తుంది
పుండు మానినా మచ్చమానదు
పుండుమీద కారం చల్లినట్లు
పుక్కిట పురాణం
పుచ్చుకున్నప్పుడు కొడుకుపుట్టినంత సంతోషం, యిచ్చేటప్పుడు మనిషిపోయినంత బాధ
పుట్టంగ పురుడు - పెరగంగ పెళ్ళి
పుట్టనివాడు, గిట్టినవాడు పుణ్యాత్ములు
పుట్టమన్ను వేస్తే పుట్లకొద్దీ పంట
పుట్టమీద తేలుకుడితే నాగుపాము కరచినట్లే
పుట్టి చచ్చినా కొడుకే మేలు
పుట్టినవాడు గిట్టక మానడు
పుట్టి మునిగినట్లు
పుట్టుకతో వచ్చిన బుద్ధి పుడకలతో గానీ పోదు
పుట్టెడు అప్పులు
పుట్టెడు నువ్వుల్లోపడి దొర్లినా అంటేగింజే అంటుతుందిగానీ అంటనిది అంటదు
పుడుతూ పుత్రులు - పెరుగుతూ శత్రువులు
పుణ్యంకొద్దీ పురుషుడు - దానంకొద్దీ బిడ్డలు
పుణ్యంకొద్దీ పురుషుడు - విత్తంకొద్దీ వైభవం
పుణ్యం పుట్టెడు - పురుగులు తట్టెడు
పుణ్యానికి పిలిచి కొలిస్తే పిచ్చికుంచమని పారపోశాడట
పుణ్యానికి పోతే పాపం చుట్టుకున్నట్లు
పుబ్బ ఉబ్బిబ్బి కురిసినా చెట్టు క్రింద గడ్డనానదు

పుబ్బ రేగినా బూతురేగినా నిలువవు
పుబ్బలో చల్లినా, బూడిదలో చల్లినా ఒక్కటే
పుబ్బలో చల్లేదానికంటే దిబ్బలో చల్లేది మేలు
పుబ్బలో పుట్టి మఖలో మాడినట్లు
పురిటిలోనే సంధి కొట్టినట్టు
పురుషుల భాగ్యం - పడతుల సౌఖ్యం
పురుషులందు పుణ్య పురుషులు వేరయా!
పుర్రెకొక తెగులు
పుర్రెకొక బుద్ధి - జిహ్వకొక రుచి
పూచిన పువ్వంతా కాయలైతే చెట్టు మనునా?
పులి కడుపున పిల్లులు పుడతాయా?
పులిని చూచి నక్క వాత పెట్టుకొన్నట్లు
పులిమీద పుట్రలాగా
పులి మీసాలతో ఉయ్యాల ఊగినట్లు
పుల్లయ్య వేమారం వెళ్ళి వచ్చినట్లు
పువ్వులమ్మిన చోటే కట్టెలమ్మినట్లు
పువ్వులా విచ్చుకుంటా తుమ్మెదలా దోచుకో అందట
పుష్యమాసంలో పూసలు గ్రుచ్చ పొద్దుండదు
పుష్యమాసానికి పూసంత వేసంగి
పుష్యమి కురిస్తే పిట్టకూడా తడవదు
పూచింది పుడమంత - కాచింది గంపంత
పూజకన్నా బుద్ధి - మాటకన్నా మనసు ప్రధానం
పూటకూళ్ళమ్మకు పుణ్యంతో పని లేదు
పూటకూళ్ళింటి తిండిలాగా
పూట గడుస్తుందిగానీ మాట నిలచిపోతుంది
పూనినకర్మ పొరుగూరు పోయినా తప్పదు
పూబోడీ అంటే, ఎవర్రా బోడి? నీ అమ్మబోడి, నీ అక్కబోడి అందట
పూర్ణం లేని బూరె - వీరణంలేని పెళ్ళి
పూవు పుట్టగానే పరిమళిస్తుంది
పూవు పుట్టగానే తెలుస్తుంది కళ
పెంటకొద్దీ పంట
పెట్టకపోయినా పెట్టే యిల్లు చూపమన్నారు
పెట్టగతులు లేకున్న పుట్టగతులు వుండవు

పెట్టనమ్మ పెట్టనే పెట్టదు పెట్టే ముండ కేమొచ్చింది రోగం అన్నాడట
పెట్టి దెప్పితివో - పెద్దల తిడితివో
పెట్టినదే తనది - కూడ బెట్టినది యితరులది
పెట్టినమ్మ పుణ్యాన - పెట్టనమ్మ పాపాన
పెట్టి పొయ్యనమ్మ కొట్టవచ్చిందిట
పెట్టు చుట్టం - తిట్టు పగ
పెట్టుబడిలేని సేద్యం - చద్దిలేని పయనం
పెడతానంటే ఆశ - కొడతానంటే భయం
పెడితే తింటారుగానీ తిడితే పడతారా?
పెడితే పెళ్ళి పెట్టకపోతే పెటాకులు
పెత్తనానికి పోతే దుత్త చేతికొస్తుంది
పెదవి దాటితే పృథ్వి దాటుతుంది
పెదవీ పెదవి కలిస్తే మధువులు - ఒంపూ సొంపూ దక్కితే శోభనం
పెదవుల పరిచయం ఎదలకు పరిణయం అన్నట్లు
పెదవుల మధువులు, కౌగిలి విందులు మల్లెల జాతరలో అందట
పెదవుల రుచి పెదవులకే తెలుసన్నట్లు
పెదాలమ్మ వేటలో అలుపుండదన్నట్లు
పెద్ద యింటి గోత్రాలు దేవుడి కెరుక
పెద్ద యింటి రంకు, పెద్ద చెరువు కంపు తెలియవు
పెద్ద యింటి భాగోతం
పెద్దలమాట చద్దిమూట
పెద్దలు లేని యిల్లు - సిద్ధులు లేని మఠము
పెనము మీదనుంచీ పొయ్యిలో పడ్డట్లు
పెరటిచెట్టు మందుకు పనికిరాదు
పెరుగుట విరుగుట కొరకే
పెరుగుతూ పెరుగుతూ పెదబావ కోతి అయినట్లు
పెళ్ళంటే నూరేళ్ళ పంట
పెళ్ళాం పోతే పురుషుడు మళ్ళీ పెండ్లికొడుకు
పెళ్ళి అయిన యింటిలో ఆరునెలలు కరువు
పెళ్ళి ఒకరితో శోభనం మరొకరితో అన్నట్లు
పెళ్ళికి పోతూ పిల్లిని చంకన పెట్టుకొని పోయినట్లు
పెళ్ళికి వచ్చిన వాళ్ళంతా పెళ్ళికూతుర్లేనా?
పెళ్ళికి వచ్చినవారే చేస్తారు పెళ్ళి పనులు, పెళ్ళామా! నీ ఒళ్ళు అలిపించుకోకు అన్నాడట

పెళ్ళికొడుకు కుడికాలు చూచి అత్త ఏడుస్తుంటే,
ఏడ్పులో ఏడ్పు ఎడమకాలూ చూడమన్నాడట తోడపెండ్లికొడుకు
పెళ్ళికొడుకు మావాడేగానీ, చెవి పోగులు మాత్రం మావిగావు అన్నట్లు
పెళ్ళినాటి పప్పుకూడు రోజూ దొరుకుతుందా?
పెళ్ళినాడే పరగడుపన్నట్లు
పెళ్ళిని చూస్తూ ఒకడుంటే, పెళ్ళాన్ని చూస్తూ ఒకడున్నాడట
పెళ్ళీ - పెటాకులు
పెళ్ళిలో పుస్తె కట్టడం మరచిపోయినట్లు
పేదకు పెన్నిధి దొరికినట్లు
పేదవాడి పెళ్ళాం వాడకెల్లా వదిన
పేదవాణ్ణి చూస్తే పేలాలు త్రుళ్ళుతాయి
పేదవాని కోపం పెదవికి చేటు
పేనుకు పెత్తనమిస్తే తలంతా తెగ గొరిగిందట
పేరు ఒకరిది - నోరు ఒకరిది
పేరు ఒకరిది - పెత్తనమొకరిది
పేరు ఒకరిది - సౌఖ్యమొకరిది
పేరుకే పెద్దరికం - బానిస బ్రతుకు
పేరు గొప్ప - ఊరు దిబ్బ
పేరు పల్లకీ మీద - కాలు నేల మీద
పేరు పెండ్లివారిది - తిండి యింటివారిది
పేరులేని వ్యాధికి పెన్నేరు మందన్నట్లు
పైన పటారం - లోన లొటారం
పైనబడ్డా నేనే గెలిచానన్నట్లు
పైపనీ, క్రింద పనీ నేను చూచుకుంటా సహకరించు అన్నాడట
పైపై పనేనా అసలు పనేమైనా వుందా అని అందిట
పైరుగాలి తగిలితే పంటకు ఏపు
పైరుకు ముదురు - పసరానికి లేత
పైసాకూ, ప్రాణానికి లంకె
పైసాలో పరమాత్ముడు
పొంకణాల పోతురెడ్డికి ముప్పై మూడు దొడ్లు - మూడు ఎడ్లు
పొంగినదంతా పొయ్యిపాలే
పొంగే పాలను వూదరాదు - వెలిగే దీపాన్ని ఆర్పరాదు
పొంగే యౌవ్వనం కౌగిళ్ళపాలు అన్నట్లు

పొగచుట్టకు, పడతి యోనికి ఎంగిలి లేదు
పొగాకు కొనుక్కోవాలి అందలం బయటపెట్టరా అన్నాడట
పొట్టకిచ్చినా, బట్టకిచ్చినా భూమాతే యివ్వాలి
పొట్టకోస్తే అక్షరం ముక్క లేదన్నట్లు
పొట్టి గట్టి
పొట్టివానికి పుట్టెడు బుద్ధులు
పొట్లచెట్టుకు పొరుగు గిట్టదు
పొడుగు లొడుగు
పొత్తుల మగడు పుచ్చిచస్తాడు
పొదుగు కోసి పాలు త్రాగినట్లు
పొదుగులేని ఆవు పాలిస్తే నాలుకలేని పిల్లి నాకి పోయిందట
పొద్దు తిరుగుడు - డొంక తిరుగుడు
పొద్దు గడిచిపోతుంది మాట నిలిచిపోతుంది
పొద్దున్నే వచ్చిన వాన - ప్రొద్దుగూకి వచ్చిన చుట్టం పోరు
పొమ్మన లేక పొగ పెట్టినట్లు
పొయ్యి ఊదిందంటే బంధువుల రాక
పొయ్యిలో పిల్లి లేవలేదు
పొర్లించి పొర్లించి కొట్టినా మీసాలకు మన్ను కాలేదు అన్నాడట
పొరుగమ్మ సరిపెట్టుకుంటే - ఇరుగమ్మ ఉరిపెట్టుకుంది
పొరుగింట చూడరా నా పెద్ద చెయ్యి
పొరుగింటి కలహం వినవేడుక
పొరుగింటి జగడం చూడవేడుక
పొరుగింటి పుల్లకూర రుచి
పొరుగింటి పొయ్యి మండితే తన పొయ్యిలో నీళ్ళు పోసుకున్నట్లు
పొరుగూరి వ్యవసాయం - ఇద్దరు భార్యల సంసారం ఒక్కటే
పోకముడి విప్పుతూ కోక వెల అడిగినట్లు
పోచికోలు వాగుడు
పోనున్నది పోకమానదు
పోయిన నీటికి కట్ట కట్టినట్లు
పోయిన మగడు పోయినా పొన్నకాయలాంటి గుండు దొరికిందన్నదట
పోయే కాలానికి కాని బుద్ధి
పోరాని చోట్లకు పోతే రారాని నిందలు వచ్చినట్లు
పోరిన పొరుగు - దాచిన కుండలు మనవు

పోరుకు సిద్ధమయితే పోటుకు సిద్ధం అన్నాడట
పోరు నష్టం -పొందులాభం
పోలీ! పోలీ! నీ భోగమెన్నాళ్ళే అంటే మాఅత్త మాలవాడనుండి వచ్చేదాకా అన్నదట
ప్రజల మాట ప్రభువుకు కోట
ప్రజలే ప్రభువుకు అండ
ప్రదక్షిణాలు చేస్తూ కడుపు చూచుకున్నదట
ప్రమిదలో వత్తేసి కళ్ళలో దీపాలు వెలిగించు అందిట
ప్రయాణం అబద్ధం - ప్రసాదం నిబద్ధం
ప్రసూతి వైరాగ్యం పురిటి పచ్చి ఆరేదాకానే
ప్రాణముంటే భయంలేదు
ప్రాణముంటే శివం - ప్రాణం పోతే శవం
ప్రాణం పోయినా మానం పోరాదు
ప్రాణం వున్నప్పుడే పంతాలు నెరవేరుతాయి
ప్రాయాన పుట్టిన కొడుకు
ప్రాస కోసమేడ్చానే కూసుముండా అన్నట్లు
ప్రియం మహాలక్ష్మి - చౌక శనేశ్వరం
ప్రీతితో పెట్టింది పట్టెడయినా చాలు
ప్రేమలో పడ్డవారు ఎంతకైనా తెగిస్తారు
ప్రేమలేని మాట పెదవి పైనే

—♦ బ ♦—

బంగారపు పళ్ళానికైనా గోడ అండ కావాలి
బంగారానికి తావి అబ్బినట్లు
బిందెడు ధనమిచ్చినా బావమరిది లేని సంబంధం వద్దు
బందరు లడ్డూలాగా
బంధువయితే మాత్రం బంధాలు తొలగిస్తాడా?
బంధువుతో అయినా పాలి వ్యవసాయం చేయరాదు
బంధువులకు దూరం - బావికి దగ్గర
బంధువులంతా ఒక దిక్కు - బావమరిది ఇంకొక దిక్కు
బక్క ప్రాణం - కుక్క చావు
బట్టతలకూ - మోకాళ్ళకూ ముడి వేసినట్లు
బట్టతలమ్మకు పాపిట తీయమన్నట్లు
బట్టలిప్పి నీళ్ళు పోసుకుంటూ బావగారు వచ్చారని సిగ్గుతో చేతులెత్తి నుంచున్నదట

బడాయి బండెడు - బ్రతుకు తట్టెడు
బతకలేక బడిపంతులు
బతకలేనమ్మ బావిలో పడి చచ్చిందట
బతికి చెడినవారితో వుండొచ్చుకానీ చెడి బతికిన వారితో వుండరాదు
బతికి చెడినవాడి బాధలు చూడు - చెడి బతికిన వాడి చేష్టలు చూడు
బతికి పట్నం - చచ్చి స్వర్గం చూడాలి
బతుకంత భయం లేదు - చావంత కష్టం లేదు
బతుకులెన్నాళ్ళు - భాగ్యాలెన్నాళ్ళు?
బద్ధకస్తుడికి పనెక్కువ - లోభికి ఖర్చెక్కువ
బయట తన్ని, యింట్లో కాళ్ళు పట్టుకున్నట్లు
బయట పులి - ఇంట్లో పిల్లి
బయటొక మాట - లోపల యింకో మాట
బరితెగించిన వాడు బజారుకు పెద్ద
బర్రె చస్తే పాడి బయటపడుతుంది
బర్రె, దూడ వుండగా గుంజకేలరా గురక రోగం?
బలం ఉడిగినా పంతం ఉడగదు
బలపం పట్టి భామవొళ్ళో ఓనమాలు దిద్దినట్లు
బలవంతపు బ్రాహ్మణార్థం
బల్ల క్రింద చేతులు
బల్లి పడిందని బావ ప్రక్కలో దూరినట్లు
బసవదేవునికి బడితె పూజ
బాదరాయణ సంబంధం
బాధకొక కాలం - భాగ్యానికొక కాలం
బాపన సేద్యం బత్తెం నష్టం
బాపన సేద్యం బత్తెం చేటు - కాపుల చదువులు కాసుల చేటు
బాపని సేద్యం బతకటానికీ రాదు - చావటానికీ రాదు
బాల జ్యోతిష్యం - వృద్ధ వైద్యం
బాలవాక్కు బ్రహ్మ వాక్కు
బాలుర దీవెనలు బ్రహ్మ దీవెనలు
బావకు మరదలు పిల్లపై ఆశ
బావా! అంటే, ప్రక్కలోకి రావా! అన్నాడట
బావా! అని చూడబోతే, రావా? అని కొంగు లాగాడుట
బావి లోతు తెలుస్తుంది గానీ మనసు లోతు తెలియదు

బాహువుల పందిరిలో అధరాల ఆరాటం అందాల విందుకోసం అన్నట్లు
బిగికౌగిలి పొదరింట పరువాల విందులన్నట్లు
బిచ్చగాణ్ణి పొమ్మన్నా, ఉండమన్నా అత్తే చెప్పాలి
బిచ్చానికి పోయినా బిగువు తగ్గలేదు, దుప్పటి పోయినా పల్లెవాటు తప్పలేదు
బిడ్డ చచ్చినా ఉయ్యాల మీద తీపి పోలేదు
బిడ్డ చచ్చినా పీతికంపు పోలేదు
బిడ్డను దించి లోతు చూచినట్లు
బిడ్డలను కన్నమ్మా - భిక్షం వేసినమ్మా చెడరు
బిడ్డ వచ్చిన వేళ - గొడ్డు వచ్చిన వేళ
బీద కూటికి గానీ గుణానికి గారు
బీదైన మాత్రాన బింకం పోతుందా?
బుట్టలో కాపురం బూడిద పాలైనట్లు
బుట్టలో పేలాలు వేయించినట్లు
బుడ్డను నమ్ముకొని ఏట్లో దిగినట్లు
బుధవారం పుట్టిన ఎద్దు భూమిని దున్నినా, త్రొక్కినా భూమి పొర్లి పొర్లి పండుతుంది
బుధవారంనాడు పులికూడా వేటకు రాదు
బుద్ధి భూమినేలుతూంటే రాత గాడిదలు కాస్తోంది
బుద్ధుంటే బువ్వ తింటావు లేకుంటే గడ్డి తింటావు
బురద గుంటలో పందిలాగా
బులుపు తీరితే గానీ బుద్ధిరాదు
బూడిదలో పోసిన పన్నీరు
బూతు లేనిదే నీతి లేదు
బెల్లం వండిన పొయ్యి - ఇంగువ కట్టిన గుడ్డ
బెల్లమున్నచోటే ఈగలు
బెల్లపు పొయ్యికి ఈగలే నిదర్శనం
బెల్లం ఉన్నంతసేపే ఈగలు - సిరి వున్నంతసేపే బలగం
బెల్లం కొట్టిన గుండ్రాయిలాగా
బేరం చేస్తూ బ్లౌజు కొలతలడిగినట్లు
బొంకు నేర్చి రంకు నేర్వాలి
బొక్కలు పూడ్చి తూపులు తెరిచినట్లు
బొగ్గుల్లో మాణిక్యంలాగా
బొమ్మకు మ్రొక్కినా నమ్మకముండాలి
బొల్లెద్దుకు ముఖమే సాక్షి

బోగందాని చళ్ళకూ, సంతలో సొరకాయలుకూ గోటిగాట్లు ఎక్కువ
బోడిగుండుకు బోడ్డుమల్లెలు
బోడినెత్తిన కొబ్బరికాయ కొట్టినట్లు
బోడి పెత్తనం
బోనులో పడ్డ సింహంలాగా
బోగందానికి ఒక మగడా?
బోడి గుండంత సుఖం లేదు - ఊరుకున్నంత ఉత్తమం లేదు
బోసి నోటికి పేలపిండి ప్రీతి
బ్రతకని బిడ్డ బారెడు
బ్రతికుంటే బలుసాకు తిని బ్రతకవచ్చు
బ్రతికితే వైద్యుడు బ్రతుకుతాడు - చస్తే బ్రాహ్మణుడు బ్రతుకుతాడు
బ్రతికిన బ్రతుకు చావులో తెలుస్తుంది
బ్రతికిన బ్రతుకు చెప్పుకుందాం, బయట ఎవ్వరూ లేకుండా చూడమన్నాడట
బ్రహ్మకైనా పుట్టు రిమ్మతెగులు
బ్రహ్మచారి ముదిరినా బెండకాయ ముదిరినా పనికిరావు
బ్రహ్మచారీ శతమర్కటః
బ్రహ్మజ్ఞానుల వారు వచ్చారు, పట్టుబట్టలు జాగ్రత్త అన్నట్లు
బ్రహ్మ తలిస్తే ఆయుష్షుకు కొదవా? మొగుడు తలిస్తే దెబ్బలకు కొదవా?
బ్రాహ్మణుడి ఆచారం నీటి కొద్దీ
బ్రాహ్మణుడి నోరు, ఏనుగు తొండం వూరుకోవు
బ్రాహ్మణుడికి పప్పాశ - అల్లుడికి అత్తాశ

—♦ భ ♦—

భంగు తాగేవారికి హంగుగాళ్ళు పదిమంది
భక్తి వచ్చినా, పగ వచ్చినా పట్టలేరు
భక్తి లేని పూజ పత్రి చేటు
భగీరథ ప్రయత్నం
భయమైనా ఉండాలి - భక్తి అయినా ఉండాలి
భరణి ఎండలకు బండలు - రోహిణి ఎండలకు రోళ్ళు పగులుతాయి
భరణి కురిస్తే ధరణి పండును
భరణిలో చల్లితే కాయకు చిప్పెడు పంట
భరణిలో పుడితే ధరణిని ఏలు
భర్త లోకం తన లోకం - కొడుకు లోకం పరలోకం

భాగ్యముంటే బంగారం తింటారా?
భాంచేత్ దేవుడికి మాదర్చేత్ పత్రి
భార్యా రూపవతీ శత్రుః
భాషకు తగిన వేషం - ఈడుకు తగిన ఆచారం
భాషలు వేరైనా భావమొక్కటే
భూదేవంత ఓర్పుండాలి
భూమినీ రాజునీ కొలిచినవాడు చెడడు
భూతాలకి చింత బరికెలు
భోజనానికి ముందు - వేడినీళ్ళకు వెనుక
భోజనానికి వచ్చి పొయ్యి త్రవ్వినట్లు
భోజనానికి వద్దంటే పట్టుచీర కట్టుకుని వస్తానన్నట్లు
భోజనానికి పిలిస్తే రాకుండా దొడ్డిదారిన వచ్చి రోలు నాకినట్లు
భోజునివంటి రాజుంటే కాళిదాసువంటి కవీ వుంటాడు

—♦ మ ♦—

మంగలంలోని పేలాల్లాగా
మంగలిని చూచి ఎద్దు కాలు కుంటినట్లు
మంగలి పనిలాగా
మంగలి వాడి దృష్టి అందరి జుట్టుమీదే
మంగలివాని యింటివెనుక దిబ్బ తవ్వినకొద్దీ వచ్చేది బొచ్చే
మంచం మీద వున్నంతసేపే మగడు - కిందికి దిగితే యముడు
మంచం వేసేంతవరకే ఇద్దరం - మంచం ఎక్కాక ఒక్కరవుదాం అందట
మంచమంతా మదన రాజ్యమే నడచిరారా ఏలుకుందాం అందట
మంచమెక్కిన తర్వాత విందు లేదన్నట్లు
మంచమెక్కిన మీదట మర్యాదలేల?
మంచమెక్కి వావి వరుస లడిగినట్లు
మంచికి పోతే చెడు ఎదురైనట్లు
మంచాల తమకాలకు ఒయ్యారాల నజరానాలన్నట్లు
మంచి ఆలి కొక మాట - మంచి ఎద్దు కొక వాత
మంచి కొంచమైనా చాలు
మంచి గొడ్డుకొక దెబ్బ - మంచి మనిషికొక మాట
మంచి చెడ్డలు పడుగు పేకలు
మంచి మరణంలో తెలుస్తుంది

మంచి మాటకు మంది అంతా మనవాళ్ళు
మంచివాడు మంచివాడు అంటే యిల్లంతా నాశనం చేశాడట
మంచివాడికి మాటే దెబ్బ
మంత్రం లేని తీర్థం మరి బక్కెడు
మంత్రం లేని సంధ్యకు మరి చెంబుడు నీళ్ళు
మంత్రంలో పస లేకపోయినా తుంపర్లకు కొదవలేదు
మంత్రసాని పనికి ఒప్పుకొన్నాక ఏది వచ్చినా పట్టాలి
మంత్రాలకు చింతకాయలు రాలుతాయా?
మందికి నీతి చెప్పాను కానీ - నీకూ నాకూ కాదు అన్నాడట
మందిని మ్రింగే యిల్లుండాలి గానీ - ఇంటిని మ్రింగే మంది ఉండరాదు
మందిని ముంచి గుడి కట్టినట్లు
మంది ఎక్కువయితే మజ్జిగ పలచన
మందుకు పథ్యం - మాటకు సత్యం
మందుకు పోయినవాడు మాసికానికి వచ్చినట్లు
మందూ, మాకూ లేదన్నట్లు
మక్కాకు పోయినా టక్కరితనం మానలేదు
మగడు విడిచిన ముండ - మబ్బు విడిచిన ఎండ
మగని చుట్టాలు చెప్పులు ముంగిట్లో విడిస్తే - ఆలి చుట్టాలు వంటింట్లో విడుస్తారు
మగనికి మాడు చెక్కలు - మిండడికి పంచభోజ్యాలు
మగువే మగవాడికి మధుర భావన
మఘ ఉరిమితే మదురు మీద కర్ర అయినా పండుతుంది
మఘ, పుబ్బలు వరుసయితే క్షామం
మఘలో మానెడు - పుబ్బలో పుట్టెడు
మట్టిపనికైనా స్వంతవాడే కావాలి
మట్టిలో మాణిక్యంలాగా
మట్టెల చప్పుడే కానీ చేసే పనేమీ లేదు
మడికి గట్టు, యింటికి గుట్టు, మాటకు మంచి కావాలి
మడి బీదకాదు - రైతే బీద
మతి ఎంతో గతి అంత
మతిలేనమ్మకు గతి లేని మగడు
మతిలేని మాటకు శృతిలేని పాట
మదిలో ఒకటి - మాటలో ఒకటి
మద్దెల పోయి రోలుతో మొర పెట్టుకున్నట్లు

మన బంగారం మంచిదయితే కంసాలిని వన్నె అడగడం దేనికి?
మన్మథ రాజ్యంలో ముద్దుల మద్దెల మోతలే వుంటాయన్నట్లు
మనసుకు మనసే సాక్షి
మనసున నాటిన మాటలు చెరుపలేరు
మనసు విరిగితే అతుక్కోదు
మనసుంటే మార్గముంటుంది
మనసు కుదిరితే మల్లి - కుదరకుంటే ఎల్లి
మనసుకు ముఖమే సాక్షి
మనసు మంచిదే - గుణమే గుడిసేటిది
మనసు మనువు కేడిస్తే - వీపు దెబ్బల కేడ్చిందట
మనసు మహామేరువు రాటుతుంది - కాలు కందకం దాటదు
మనసు లేని మనువులాగా
మనసులో ఏముంటే సోదిలో అదే వస్తుంది
మనసులో చింతకు మందులేదు
మనసైన అమ్మాయి నవ్వు మన్మథుని శరమైన పువ్వన్నట్లు
మనసైన చినదాని చూపు కోటి కోర్కెల పిలుపు
మనిషి కాటుకు మందు లేదు
మనిషికి ఉన్నది పుష్టి - గొడ్డుకు తిన్నది పుష్టి
మనిషికి ఒక మాట - గొడ్డుకు ఒక దెబ్బ
మనిషికి కాక మానులకు వస్తాయా కష్టాలు?
మనిషికి మాటే అలంకారం
మనిషికొక తెగులు మహిలో వేమా
మనిషి చస్తే మాట మిగులుతుంది
మనిషి పేదయితే మాటకు పేదా?
మనిషి సంగతి మాట చెపుతుంది
మనీకి ముందు - పనికి వెనుక అన్నట్లు
మనుగుడుపుల అల్లుడూ - చెరకు తోటలో ఏనుగూ ఒక్కటే
మనువాడిన తర్వాతే అందాల విందులు అందిట
మనువొక చోట - మనసొక చోట
మనుషులు పోయినా మాటలు వుంటాయి
మనోవ్యాధికి మందు లేదు
మన్ను తిన్న పాములవలె
మన్ను పడితే బంగారం - బంగారం పడితే మన్ను

మబ్బులో పొద్దు
మర్దనం గుణవర్ధనం
మరదలి సరసం మొగలి పువ్వుల వాసన వంటిది
మరుని విందుకు పరదా లెందుకు?
మరులున్నవాడే మగడు
మర్యాదకు పోతే మానం దక్కదు
మర్రి చెట్టుక్రింద మొక్కలు కావు
మరో లోకానికి వెళ్ళినా మారుటి తల్లి వద్దు
మలప బుద్ధులు - పిదప చేష్టలు
మలప సన్యాసి వేషాలు వేసినట్లు
మలుగులు క్రుంగితే మాపటికి ఈనుతుంది
మల్లెల జ్వరానికి అందాల గంధమే మందు అన్నట్లు
మల్లెల మంచం మీదే మన్మథ లంచం అన్నదట
మల్లెల వేళలో వయసు సొగసుల విందు లన్నట్లు
మసి పాత్రలో మాణిక్యంలాగా
మసి పూసి మారేడు కాయ చేసినట్లు
మసి మొగంగాడూ, చమురు కాళ్ళవాడూ జతకలిసినట్లు
మహాజనానికి మరదలు పిల్లన్నట్లు
మహారాజని మనవి చేసుకుంటే, మరి రెండు తగిలించమన్నాడట
మహాలక్ష్మి పండుగకు మాడెత్తు చలి
మహాభారతంలో ఆదిపర్వ మన్నట్లు
మహా వ్యసనాలుంటే గానీ మహాత్ములు కాలేదన్నట్లు
మాంసం తింటున్నామని ఎముకలు మెళ్ళో వేసుకుంటామా?
మాంసం తినేవాడు పోతే ఎముకలు కొరికే వాడు వస్తాడు
మా ఆయనే ఉంటే మంగలి వాణ్ణయినా పిలుచుకొని వచ్చేవాడు అన్నదట
మా ఇంటికొస్తే మాకేం తెస్తావ్? మీ ఇంటికొస్తే మాకేం పెడతావ్?
మాకు జయం - మీకు ఋణం
మా గేదె చస్తే చచ్చిందిగానీ ఎదురింటి గేదె పాలివ్వకపోతే చాలు
మాఘమాసపు చలి మంటలో పడ్డా తీరదు
మాఘమాసపు వాన మగడు లేని జాణ
మాఘమాసపు చలికి చెట్లుకూడా వణుకుతాయి
మాచకమ్మ సౌందర్యంలాగా
మాటకారి - నీటుగాడు

మాటకు ప్రాణంగాని మూటకు ప్రాణమా?
మాటకు మాట తెగులు - నీటికి నాచు తెగులు
మాటకు మా ఇంటికి, కూటికి మీ ఇంటికి
మాటకు ముందు ఏడ్చేవాడిని - నవ్వే ఆడదానిని నమ్మరాదు
మాటకు హరిశ్చంద్రుడి లాగా
మాట గొప్ప చెప్ప మాటలు చాలవు
మాట చుట్టమా? పెట్టు చుట్టమా?
మాట పోయాక ప్రాణం వున్నా ఒకటే పోయినా ఒకటే
మాట మంచి - చేత చెడ్డ
మాట మీకు - మూట మాకు
మాటలతో మూటలూ, మాన్యాలు సంపాదించవచ్చు
మాటల పసేగానీ చేతల పస లేదు
మాటలు కోటలు దాటుతాయ్ కాళ్ళు గడప దాటవు
మాటలు చెప్పే మొనగాళ్లేగానీ బత్తెమిచ్చే పుణ్యాత్ములు లేరు
మాటలు తల్లి మాటలు - పెట్టు సవతి తల్లి పెట్టు
మాటలు, పాటలు మాయింట్లో, మాపటి భోజనం మీ యింట్లో
మాటలు నేర్చిన కుక్కల్ని వేటకు తీసుకెళితే యిస్కో అంటే యిస్కో అన్నాయట
మాటలు నేర్చినమ్మ ఏడ్చినా అందమే
మాట లేకుంటే చోటే లేదు
మాటలే మంత్రాలు - మాకులే మందులు
మాటల్లోపడి మగణ్ణి మరచినట్లు
మాటల్లో మరులు - చేతల్లో స్వర్గాలు
మాట్లాడితే మల్లెలు - కాట్లాడితే కందిరీగలు
మా తాతలు నేతులు తాగారు, మా మూతులు వాసన చూడండి అన్నట్లు
మాదిగవాని ఆలయినా మాడే కాలికి చెప్పుండదు
మానం చూపి ప్రాణం తీసినట్లు
మానంతో మనీ - మనీతో జల్సా అన్నట్లు
మానం పోయిన తర్వాత ప్రాణం ఎందుకు?
మానవ సేవే మాధవ సేవ
మానిందే మందు - బ్రతికిందే బ్రతుకు
మానిన పుండును రేపినట్లు
మాపటికి మనసు - రేపటికి సొగసు అన్నట్లు
మాపటేళ ఆకలి, పెదవుల దాహం తీరవన్నట్లు

మామ బంతిన కూర్చుని అత్త బంతిన లేచినట్లు
మామా ఒకింటి అల్లుడే
మామిళ్ళకు మంచు చెరుపు - కొబ్బరికి కుడితి చెరుపు
మారులేని తిండి మాలతిండి
మార్గశిరలో మాట్లాడటానికి ప్రొద్దుండదు
మాలకూటికి పోయినా పప్పు నీళ్ళే
మాల పల్లెలో మంగళాష్టకాలు
మాల బడాయి పాటి మీద - మొగుడి బడాయి ఆలి మీద
మావి మాకిస్తే రాజ్యమిచ్చినట్లే
మింగ మెతుకులేదు, మీసాలకు సంపంగి నూనెట
మింగ మెతుకులేదు, లంజకు లత్తుకట
మింటికీ, మంటికీ ముడి వేసినట్లు
మిండలను మరిగినమ్మా, మీగడ తిన్నమ్మా ఊరుకోరు
మిడతంభొట్ల జోస్యంలాగా
మితం తప్పితే హితం తప్పుతుంది
మిధునంలో పుట్టిన మొక్కా, మీసకట్టుతో పుట్టినకొడుకూ అక్కర కొస్తారు
మిన్ను విరిగి మీదపడ్డట్లు
మీ ఇంట్లో తిని మా యింట్లో చేయి కడుగమన్నట్లు
మీకు మాట నాకు మూట
మీద మెరుగులు - లోన పురుగులు
మీ వూరు మావూరి కెంత దూరమో, మా వూరూ మీ వూరి కంతే దూరం
మీన మేషాలు లెక్క పెట్టినట్లు
ముంజేతి కంకణానికి అద్దమేల?
ముండకు దొరికేది మోటు మొగుడే
ముండకు దొరికేవి మొండి శిశినాలే
ముండ మొయ్యవచ్చు గానీ నింద మొయ్యరాదు
ముండ మోసినట్లుగా
ముండా కాదు, ముత్తయిదువా కాదు
ముంతపాలు కుర్రాడికి - బంతులాట మంచానికి
ముందరికాళ్ళకు బంధాలు వేసినట్లు
ముందరున్నది ముసళ్ళ పండుగ
ముందు ఆకు తెచ్చుకుంటే ఎప్పుడైనా తినవచ్చు
ముందుకు పోతే మురికి ముండ - వెనుకకు పోతే వెర్రి ముండ

ముందు నుయ్యి - వెనుక గొయ్యి

ముందూ నడిచే ముతరాచువాణ్ణీ - వెనుకనడిచే ఏనాది వాడినీ నమ్మరాదు

ముందు పెళ్ళాం బిడ్డలు మెతుకులేక ఏడుస్తుంటే ఉంచుకున్నదానికి పిల్లలులేరని పూజలు చేసాట్ట

ముందు ముచ్చట్లు -వెనుక చప్పట్లు

ముందు మురవబోకురా ముతరాచు వాడా అన్నట్లు

ముందు మురిసినమ్మకు పండుగ గుర్తుండదు

ముందు మూడుముళ్ళ ముచ్చట - తర్వాత సోయగాల జాతర అందట

ముందు వచ్చిన చెవులకంటే వెనుక వచ్చిన కొమ్ములు వాడి

ముందు వాళ్ళకు మూకుళ్ళు - వెనుక వాళ్ళకు నాకుళ్ళు

ముక్కు ఉండేంత వరకే పడిశ ముంటుంది

ముక్కు ఏదంటే తల చుట్టూ త్రిప్పి చూపినట్లు

ముక్కు కోసినా మొదటి మొగడే మేలు

ముక్కు మూరెడు సిగ బారెడు

ముక్కు మూసుకుంటే మూడు ఘడియలు

ముక్కులో ఏ వేలు పెట్టినా సరిపోతుంది

ముక్కులో చీమిడుందంటే, నీ చేత్తోనే తీయమన్నట్లు

ముక్కూ మొహం తెలీనట్లు

ముఖం అందం మానానికి చేటు

ముఖం చూచి బొట్టు పెట్టినట్లు

ముఖంలో సుఖంలేదు - మోకాళ్ళలో బిగువు లేదు

ముఖారవిందం - భజగోవిందం

ముగ్గురికి తెలిస్తే మూడు లోకాలకు ప్రాకుతుంది

ముట్టుకుంటే ముత్యం - పట్టుకుంటే బంగారం

ముడ్డిక్రిందకు నీళ్ళు వస్తే కానీ లేవరు

ముడ్డి గిల్లి జోల పాట పాడినట్లు

ముడ్డి మీద తంతే మూతిపళ్లు రాలినట్లు

ముత్యపుచిప్పలన్నీ ఒక చోట - నత్తగుల్లలన్నీ ఒకచోట

ముత్యమంత పదునుంటే మూల కార్తెలో చల్లినా ఉలవచేను పండుతుంది

ముత్యాలు, పగడాలు, ముట్టుకుంటే జగడాలు

ముదిమిన ముచ్చట్లు లావు

ముద్దంటే ఒకింత మత్తు - ఒద్దంటే మరింత కోపం

ముద్ద ముద్దకీ బిస్మిల్లానా!

ముద్దుగుమ్మ కౌగిలింత నిద్రరాని ఆవులింత అన్నట్లు

ముద్దు చేసిన కుక్క మూతి నాకితే - రంకు నేర్చిన రమణి రచ్చ కిడ్చిందట
ముద్దున పేరు, మురిపాన నడక చెడతాయి
ముద్దూ, మురిపెం మావంతు - ముడ్డీ, దొడ్డీ మీవంతు
ముద్దూ మురిపాలు కౌగిళ్ళలోనే అన్నట్లు
మునగానాం తేలానాం మూసివాయనం అన్నట్లు
మునిగితే గుండు - తేలితే బెండు
మునిగే వాడికి తెలుసు నీటి లోతు
ముప్పొద్దు తిన్నమ్మ మొగుడి ఆకలి ఎరుగదు
మురిపాలు, ముచ్చట్లు అంటే ముసుగు పెడతాడన్నట్లు
మురిపెం తిరిపెం చేటు - ముసలి మొగుడు మంచానికి చేటు
ముల్లు తీయాలంటే ముల్లే కావాలి
ముల్లు అరిటాకు మీద పడ్డా, అరిటాకు ముల్లు మీద పడ్డా అరిటాకుకే నష్టం
ముష్టికి నష్టి ఏమిటి?
ముష్టికి నష్టి వీరముష్టి
ముసలి కాలానికి ముప్పతిప్పలు
ముసలివానికి ముండ ముద్దు
ముసలి ముగ్గురిని మార్చినట్లు
ముసలివాళ్ళ మాట ముళ్ళు లేని బాట
ముసుగులో గుద్దులాట
మూగవాని ముందు ముక్కు గోక్కున్నట్లు
మూట పోతే పోయింది మాట పోరాదు
మూడు కొప్పులు కూడితే పట్టపగలే చుక్కలు పొడుస్తాయి
మూడు కొప్పులు ఏకమైతే ముల్లోకాలూ ఏకమౌతాయి
మూడు రోజులుంటే మురికి చుట్టం
మూడునాళ్ళ ముచ్చట
మూడు నెలలు సాముచేసి మూలనున్న ముసలిదాన్ని కొట్టినట్లు
మూడు మాటలు - ఆరు తప్పులు
మూడొచ్చి ముందుకొస్తే మూడంకె వేసిందట
మూతి ముద్దుల కేడిస్తే వీపు గుద్దుల కేడుస్తుంది
మూడుముళ్ళ ముచ్చట
మూర్తి చిన్నదైనా కీర్తి దొడ్డది
మూరెడు పొంగటం ఎందుకు? బారెడు క్రుంగటం ఎందుకు?
మూల కురిస్తే ముంగారు పారు

మూల ముంచు - జ్యేష్ఠ చెరచు
మూల వాన ముంచక మానదు
మూలవిరాట్లు ముష్టెత్తుకుంటూంటే ఉత్సవవిగ్రహాలకు ఊరేగింపట
మూలిగే నక్క మీద తాటికాయ పడ్డట్టు
మూలుగులు మునుపటిలాగే - భోజనాలు ఎప్పటిలాగే
మూసివాయనం ముత్తయిదువులాగా
మూసిన ముత్యం - పాసిన పగడం
మూసి పెడితే పాచిపోయిందట
ముళ్ళు వేయటం చేతగాదుగానీ కోక ముడి విప్పనా అంటాడట పాపం!
మృగశిర కార్తెలో ముంగిళ్ళు చల్లబడతాయి
మృగశిర కురిస్తే ముసలి ఎద్దు రంకె వేస్తుంది
మృగశిరలో ముల్లోకాలు చల్లబడతాయి
మృగశిరలో వేసిన పైరు, మీసాలు రావడంతో పుట్టిన కొడుకు మేలు
మృగశిర కురిస్తే మఖ గర్జిస్తుంది
మెచ్చి మేకతోలు కప్పినట్లు
మెడబట్టి నెడితే చూరుపట్టుకుని వ్రేలాడినట్లు
మెడలో రుద్రాక్షలు - మదిలో మదిరాక్షులు
మెతుకవుతే బ్రతుకవుతుంది
మెత్తగా వుంటే మొత్తబుద్ధి వేస్తుంది
మెత్తనివాళ్లను చూస్తే మొత్తబుద్ధి వేసినట్లు
మెరుపు దీపం కాదు - మబ్బు గొడుగు కాదు
మేకకు తెలిసిందంతా మేత సంగతే
మేకపోతు గాంభీర్యంలాగా
మేక వన్నె పులి
మేతకన్నా మసలితేనే బలం
మేత కరణంగానీ కూత కరణం కాదు
మేతకేగాని చేతకు కొరగాడు
మేనత్త పోలిక - మేనమామ చాలిక
మేయబోతే ఎద్దుల్లోకి దున్నపోతే దూడల్లోకి
మేలు మరువరాదు - కీడు పలుకరాదు
మేసేగాడిదను కూసేగాడిద వచ్చి చెరచినట్లు
మొండికి సిగ్గులేదు - మొరడుకు గాలి లేదు
మొండికీ, బండకూ నూరేళ్లాయుష్షు

మొండి గురువు - బండ శిష్యుడు
మొండిచేత్తో మూర వేసినట్లు
మొండిచేతి వానికి నువ్వులు తినటం నేర్పినట్లు
మొండివాడు రాజుకంటే బలవంతుడు
మొక్కబోయిన దేవర ఎదురైనట్లు
మొక్కై వంగనిది మానై వంగుతుందా?
మొగబుద్ధి మోటబుద్ధి - ఆడబుద్ధి అపర బుద్ధి
మొగమాటానికి పోతే కడుపైనట్లు
మొగుడికి దిండు - వుంచుకున్న వాడికి దేహం
మొగుడికి మొద్దులు - మిండడికి ముద్దులు
మొగుడికే మగతనం ఉంటే పొరుగింటాయనతో పనేంటి? అందిట
మొగుడి కౌగిలి మొగలి పరిమళం
మొగుడితో పెళ్ళికి, పిల్లలతో తీర్థానికీ వెళ్ళరాదు
మొగుడిని కొట్టి మొగసాల కెక్కినట్లు
మొగుడిని కొట్టి మొరపెట్టుకున్నట్లు
మొగుడిమీద కోపం ప్రొద్దుగూకేంత వరకే
మొగుడివాసన వచ్చేంతవరకూ ముసలివాసన తప్పదు
మొగుడు కొట్టినందుకు కాదుగానీ తోటికోడలు/ప్రక్కవాళ్ళు నవ్వినందు కేడ్చిందట
మొగుడు కొద్దీ వన్నెలు - సిరి కొద్దీ చిన్నెలు
మొగుడు లేనిదానికి మంత్రసానెందుకు?
మొగుడే ముండా అంటే ముష్టికి వచ్చినవాడూ ముండా అంటాడు
మొదటికే మోసమయితే, లాభాలకు గుద్దులాటా?
మొదటి దానికి మొగుడులేడు - కడదానికి శోభనమట
మొదటి ముద్దుకే మూతి పళ్ళు రాలినట్లు
మొదటే కోతి, పైగా కల్లు తాగింది, ఆపై నిప్పులు త్రొక్కింది
మొద్దు మొహానికి అలంకరణ గూడానా?
మొరిగే కుక్క కరవదు
మొలది విప్పి తలకి చుట్టుకొన్నట్లు
మోచేతి దెబ్బ - మొగుడి కాపురం ఒకటి
మోటువాడికి మొగలిపువ్విస్తే మడిచి ముడ్డిలో పెట్టుకున్నాడట
మోసేవాడికి తెలుస్తుంది బరువు
మోహం లేకపోతే మోదం లేదు
మౌనం అర్థాంగీకారం

మౌనేన కలహం నాస్తి

—♦ య ♦—

యతిమతం మొగుడికి ఎత్తుబారపు పెళ్ళాం

యదార్థవాదీ లోక విరోధీ

యథా పతీ తథా సతీ అన్నట్లు

యాదవకులంలో ముసలం పుట్టినట్లు

యిష్టమైన పియ్యి యింగువతో సమానం

యోగికీ, రోగికీ, భోగికీ నిద్ర వుండదు

—♦ ర ♦—

రంకు నేర్చినమ్మ బొంకు నేర్వదా?

రంకులాడికి నిష్ఠలు మెండు

రంకు సాగితే పెళ్ళెందుకు?

రంగడికీ లింగడికీ స్నేహం - రొట్టెకాడ గిజగిజలు

రచ్చకెక్కిన తర్వాత రాయబారమెందుకు?

రతిలో సిగ్గు - రణములో భీతి కొరగావు

రత్నాన్ని బంగారంలో పొదిగితేనే రాణింపు

రత్నాలన్నీ ఒకచోట - రాళ్ళన్నీ మరొకచోట

రవిక సవరిస్తూ కోకముడి విప్పినట్లు

రసదెబ్బ తగలినిదే రంకు పుండు మానదు

రహస్యం ఏమిటంటే, వడ్లగింజలోనిది బియ్యపుగింజ అన్నట్లు

రక్షించినవాడినే భక్షించినట్లు

రాగం తీయనివాడు, రోగం రానివాడు లేడు

రాగల శని రామేశ్వరం వెళ్ళినా తప్పదు

రాగి రా గోరును

రాచపగ - పాము పగ

రాచపీనుగు తోడు లేకుండా పోదు

రాజకీయం తీరెరుగదు - పూటకూళ్ళమ్మ పుణ్యమెరుగదు

రాజు కొడుకైనా కావాలి - సానిదాని తమ్ముడైనా కావాలి

రాజు గుర్రం గాడిదైనట్లు

రాజుగారి పెద్ద భార్య పతివ్రత అన్నట్లు

రాజు తలిస్తే దెబ్బలకు కొదువా!

రాజుగారు వస్తున్నారంటే, పెళ్ళాంవంక అనుమానంగా చూసినట్లు

రాజు తలిస్తే రాయికూడా పగులుతుంది
రాజును చూచిన కంటితో మొగుణ్ణి చూస్తే మొట్ట బుద్ధయిందిట
రాజు మెచ్చింది మాట
రాజుల సొమ్ము రాళ్ళపాలు
రాజుల హృదయం రాతితో సమం
రాజ్యం వీరభోజ్యం
రాజ్యాలు పోయినా రాజసాలు పోలేదన్నట్లు
రాతిలో కప్ప రాతిలోనే బ్రతుకుతుంది
రానప్పుడు బ్రహ్మ విద్య - వచ్చినప్పుడు కూసు విద్య
రాని అప్పు రాతితో సమానం
రాని వానిని పిలువ వేడుక
రానున్నది రాక మానదు - పోనున్నది పోకమానదు
రామ రామ అంటే రోమ రోమానికీ ఎక్కిందట
రామాయణం అంతా విని రాముడికి సీతేమవుతుంది అని అడిగినట్లు
రామాయణం రంకు - భారతం బొంకు
రామాయణంలో పిడకల వేట అన్నట్లు
రామాయణంలో పిడకల వేట - ప్రేమాయణంలో పడతుల వేట అన్నట్లు
రామాయపట్నం మధ్యస్థం అన్నట్లు
రామునివంటి రాజుంటే హనుమంతునివంటి బంటూ వుంటాడు
రామేశ్వరం పోయినా శనేశ్వరం తప్పలేదు
రావణాసురుడి కాష్టంలాగా
రావాలంటే త్రోవేలేదా, కావాలంటే కరుణే రాదా!
రాసలీల వేళలో రాయబారమన్నట్లు
రాసుకుంటే రంగూకాదు - పూసుకుంటే పుణ్యం రాదు
రాళ్ళు తిని రాళ్ళు అరిగించుకొన్నట్లు
రుచీపచీలేని కూర కంచానికి చేటు - అందం చందంలేని పెళ్లాం మంచానికి చేటు
రూక లేనివాడు పోకచేయలేడు
రూపాన గర్విష్టి - గుణాన పాపిష్టి
రెంటికి చెడ్డ రేవడిలాగా
రెండావుల దూడ
రెండు చేతులు కలిస్తేనే చప్పుడు
రెండు నాలుకలవాడిలాగా
రెండు పడవల పైన కాళ్ళు పెట్టినట్లు

రెక్కలు విరిగిన పక్షిలాగా
రెక్కాడితేగానీ డొక్కాడదు
రెడ్డొచ్చె మొదలాడమన్నట్లు
రెప్పలార్పేవాళ్ళు కొంపలార్పుతారు
రేచీకటి మొగుడికి గుడ్డి పెళ్ళాం
రేయంతా సొగసులాట - పగలంతా పరధ్యానం
రేపటి నెమలికంటే నేటి కాకి మేలు
రేపటి నొప్పుల మాటెలా వున్నా ఈ పూట ఈ నొక్కుళ్ళే బాగున్నాయి అందిట
రేపల్లెవాడలో పాలమ్మినట్లు
రేపు రేపంటే రేప్ చేసి చూపించాడట
రేవతి వర్షం రమణీయం
రైతు దున్నితేనే రాజులకు అన్నం
రైతు లెక్కచూస్తే నాగలి కూడా మిగలదు
రొక్కమిచ్చినవాడే వెలయాలికి మన్మథుడు
రొట్టెకు రేపు లేదు
రొట్టెముక్క యిస్తే పండుగ అన్నట్లు
రొట్టెలవాడి పనికంటే ముక్కలవాడి పనిమేలు
రొట్టె విరిగి నేతిలో పడినట్లు
రొయ్యకు లేదా మూరెడు మీసం?
రోగ మొకటి - మందొకటి
రోగానికి మందుందిగానీ మనోవ్యాధికి మందుందా?
రోగాలు మనుషులకు కాక మానులకు వస్తాయా?
రోగికి కోపమెక్కువ
రోగి కోరుకుందీ పాలే వైద్యుడు చెప్పిందీ పాలే
రోజూ చచ్చేవాడికి ఏడ్చేవాడెవడు?
రోటిలో తలదూర్చి రోకటి పోటుకు వెరచినట్లు
రోలుపోయి మద్దెలతో మొర పెట్టుకున్నట్లు
రోషం లేని మూతికి మీసమెందుకు?
రోషానికి రోలు మెడకు కట్టుకున్నట్లు
రోహిణి ఎండలకు రాళ్ళు పగులుతాయి
రోహిణిలో విత్తుట రోటిలో విత్తినట్లే
రోహిణిలో రోకళ్ళు చిగుర్చునన్నా చిగురిస్తాయి, రోళ్ళు పగులనన్నా పగుల్తాయి
రోహిణిలో విత్తటం రోళ్ళు నిండని పంట

రౌతుకొద్దీ గుర్రం
రౌతు మెత్తనయితే గుర్రం మూడు కాళ్ళతో నడుస్తుంది

—♦ ల ♦—

లంక మేతకు - ఏటి ఈతకు సరి
లంకలో పుట్టినవాళ్ళందరూ రాక్షసులే
లంఖణం పరమౌషధం
లంఖణానికి పెడితేగానీ పథ్యానికి రాదు
లంచం లేనిదే మంచ మెక్కనన్నట్లు
లంజకు మొగుడొకడా?
లంజకు నిక్కు - సంసారికి సిగ్గు
లంజకు పిల్ల తగలాటము
లంజకు పెట్టిన సొమ్మూ - గోడకు వేసిన సున్నం తిరిగి రావు
లంజకు సిగ్గు తెగులు
లంజ చెడి యిల్లాలయినట్లు
లంజను లంజా అంటే రచ్చకెక్కుతుంది - ఇల్లాలిని లంజా అంటే యింట్లో దూరుతుంది
లక్కవంటి తల్లి - రాయివంటి బిడ్డ
లగ్నంలో తుమ్మినట్లు
లక్షాధికారయినా కావాలి - భిక్షాధికారయినా కావాలి
లాభం గూబల్లోకి వచ్చింది
లాభంలేని శెట్టి వరదకు పోడు
లుక్కులు గాదు లిప్పులు కావాలన్నాడట
లెక్క చూస్తే బొక్క పగులుతుంది
లేడికి లేచిందే ప్రయాణం
లేడిని చూచినవాళ్ళంతా వేటగాళ్ళే
లేని త్యాగి కంటే ఉన్న లోభి మేలు
లేని దాత కన్నా ఉన్న లోభి నయం
లేనిదాని కోసం పోతే ఉన్నది కాస్తా ఊడిపోయిందట
లేనిపోని పీకులాట ఎందుకట!
లేనివాడు తిండికి ఏడిస్తే ఉన్నవాడు అరగక ఏడ్చాటట
లేనివాడి తెగింపు కంటే ఉన్నవాడి పిరికితనం మేలు
లేవలేని అత్తకు వంగలేని కోడలు
లొసుగుల బేరం కాసుల చేటు

లోకం మాయను మూకుడున్నదా?
లోకులు పలుకాకులు
లోగుట్టు పెరుమాళ్ళకెరుక
లోభికి ఖర్చెక్కువ - ఏబ్రాసికి పనెక్కువ
లోభికి నాలుగందాల నష్టం
లోభికి ధర్మచింతన మెండు
లోభి సొమ్ము దొంగపాలు

—♦ వ ♦—

వంకరో టింకరో వయసే చక్కన
వంకలేనమ్మ డొంక పట్టుకు తిరిగిందట
వంట నేర్చిన మగవాడికి సూకరాలెక్కువ
వంటింటి కుందేలు ఎక్కడికి పోతుంది?
వంటిల్లు కుందేలు చొచ్చినట్లు
వండని అన్నం - వడకని బట్ట
వండలేనమ్మకు వగపులు మెండు - తేలేనమ్మకు తిండి మెండు
వండాలేదు, వార్చాలేదు - ముక్కున మసెక్కడిది అన్నట్లు
వండుకున్నమ్మకు ఒకటే కూర - అడుక్కునే అమ్మకు ఆరు కూరలు
వంతుకు గంతేస్తే దిగింది బుడ్డ
వంద మాటలు చెప్పొచ్చు - ఒక్కనికి పెట్టేదే కష్టం
వంపూసొంపుల సేవలు వలపు పాన్పు మీదే అన్నట్లు
వంపున్న చోటకే వాగులు
వంపుసొంపులే ఫలపుష్పాలు - లేత పెదిమలే తమలపాకులు అన్నట్లు
వంశమెరిగి వనితను - వన్నెనెరిగి పశువును తెచ్చుకోవాలి
వగలమారి వంకాయ సెగలేక ఉడికిందట
వగలెందుకంటే పొగాకు కోసం అన్నట్లు
వచ్చింది కొంత - పఠించింది కొంత
వచ్చింది పాత చుట్టమే - పాత చేట గొడుగు పట్టండి అన్నట్లు
వచ్చిననాడు వరాచుట్టం - మరునాడు మాడ చుట్టం - మూడవనాడు మురికి చుట్టం
వచ్చిన పేరు చచ్చినా పోదు
వచ్చినవారికి వరాలు - రానివారికి శాపాలు
వచ్చిపోతూ వుంటే బాంధవ్యం - ఇచ్చి పుచ్చుకుంటూంటే వ్యాపారం
వచ్చీరాని మాట వరహాల మూట

వచ్చీరాని మాట ఊరీ ఊరని ఊరగాయ రుచి
వచ్చేకాలం కన్నా వచ్చిన కాలం మిన్న
వచ్చే కీడు వాక్కే చెపుతుంది
వచ్చేగండం చచ్చినా తప్పదు
వచ్చేటప్పుడు వెంట తీసుకురారు - పోయేటప్పుడు వెంట తీసుకుపోరు
వజ్రానికి సాన - బుద్ధికి చదువు
వజ్రాన్ని వజ్రంతోనే కోయాలి
వట్టి గొడ్డుకు అరుపు లెక్కువ
వట్టి చేతులతో మూర వేసినట్లు
వట్టి నిందలు వేస్తే గట్టి నిందలు వస్తాయి
వట్టి మాటలు కూటికి చేటు
వడ్డించినదంతా మేం తింటాం ఆకులు మీరు నాకండి అన్నట్లు
వడ్డించేవాడు మనవాడయితే ఎక్కడ కూర్చున్నా ఫర్వాలేదు
వడ్లగాదిలో పందికొక్కులాగా
వడ్లగింజలో బియ్యపు గింజ
వడ్లతో గూడా తట్ట ఎండినట్లు
వడ్లల్లో, రెడ్లల్లో ఎన్నో రకాలన్నట్లు
వడ్లూ గొడ్లూ ఉన్నవానిదే వ్యవసాయం
వనితకూ వయసుకూ తోడు కావాలి
వయసుకు వర్జ్యం లేదన్నట్లు
వయసుకోట వాయనం, సొగసుతోట పాయసం అన్నట్లు
వనితగానీ, కవితగానీ వలచిరావాలి
వయసు తప్పినా వయ్యారం పోలేదు
వయసుపడే ఆరాటం సోయగాల సమర్పణకే అన్నట్లు
వయసు ముసలెద్దు - మనసు కోడెదూడ
వరహాకన్నా వడ్డీ ముద్దు - కొడుకుకన్నా మనమడు ముద్దు
వరాలిచ్చాం, తన్నుకు చావండి అన్నట్లు
వరిమొలకా, మగమొలకా ఒకటి
వలచివస్తే మేనమామ కూతురు వరుస కాదన్నట్లు
వలపులు మనసుల్ని తడితే కోరికలు తనువుల్ని తడతాయట
వసుదేవుడంతటివాడే గాడిదకాళ్ళు పట్టుకున్నాడు
వస్తూ ఏమి తెస్తావు? పోతూ ఏమిస్తావు?
వస్త్రహీనం - విస్తరి హీనం పనికిరావు

వాచినమ్మకు పాచినన్నం పెడితే పరమాన్నం పెట్టారని ఇరుగుపొరుగులకు చెప్పుకొన్నదట
వాగాడంబరం - అధిక ప్రసంగం
వాతలు మానుతాయి - వాదులు పోవు
వాదులేక ప్రాణం - దాదిలేక రాణి పోరు
వానకంటే ముందు వరద వచ్చినట్లు
వానరాకడ, ప్రాణం పోకడ తెలియదు
వానలకు మఖాకార్తె - కుక్కలకు చిత్తకార్తె
వానవుంటే కరువులేదు - మగడు వుంటే దరిద్రం లేదు
వాన వెలసినా చూరునీళ్ళు పడుతున్నట్లు
వాపును చూచి బలుపనుకున్నట్లు
వాపు బలుపు కాదు - వాత అందం కాదు
వాములు తినే స్వాములవారికి పచ్చగడ్డి ఫలహారం అన్నట్లు
వాసి తరిగితే వన్నె తరుగుతుంది
విందు అయినా మూన్నాళ్ళు - మందు అయినా మూన్నాళ్ళు
విందు మర్నాడు మందు
విగ్రహపుష్టి - నైవేద్య నష్టి
విఘ్నేశ్వరుడి పెళ్ళికి వెయ్యి విఘ్నాలన్నట్లు
విడవమంటే పాముకు కోపం - పట్టమంటే కప్పకు కోపం
విడిచిన ముండకు వీరేశలింగం
విడిచినమ్మలు వియ్యమందబోతే అంతకంటే అడ్డాలమ్మ వచ్చి హారతిపట్టిందట
విడిచేసిన వాడు వీధికి పెద్ద
విత్తం కొద్దీ వైభవము
విత్తటానికి శుక్రవారం - కోయటానికి గురువారం
విత్తు ఒకటయితే చెట్టు ఒకటౌతుందా?
విత్తుకొద్దీ పంట
విత్తు ముందా? చెట్టు ముందా?
విదియనాడు రాని చంద్రుడు తదియనాడు తనకు తానై కనబడతాడు
విద్య కొద్దీ వినయము
విధం చెడ్డా ఫలం దక్కాలి
విధి వస్తే పొదలడ్డమా?
వినాయకుడి మీద భక్తా? ఉండ్రాళ్ళ మీద భక్తా?
విని రమ్మంటే తిని వచ్చినట్లు
వినేవాటికీ - కనేవాటికీ బెత్తెడే దూరం

విన్న మాట కంటే చెప్పుడు మాట చేటు
విన్నమ్మ వీపు కాలింది - కన్నమ్మ కడుపు కాలింది
వియ్యానికి కయ్యం తోబుట్టువు
వియ్యానికయినా కయ్యానికయినా సమవుజ్జీ వుండాలి
వియ్యాలందితే కయ్యాలందుతాయి
విరిగిన వేలు మీద ఉచ్చ పోయనన్నట్లు
విరుచుకుని విరుచుకుని వియ్యాలవారింటికి పోతే పలుగురాళ్ళతో నలుగు పెట్టారట
విల్లంబులు కలవారికి చల్లకుండలవారు తోడా?
విశాఖ కురిస్తే విషము పెట్టినట్లే
విశాఖ చూచి విడువర కొంప
విశాఖ పట్టితే పిశాచి పట్టినట్లే
విశాఖలో వర్షం - వ్యాధులకు హర్షం
విశాఖలో వరదలు - సంక్రాంతికి మబ్బులు
విషానికి విషమే విరుగుడు
విస్తరి కొదవా, సంసారపు కొదవా తీర్చేవారు లేరు
విస్తరి చిన్నది - చెయ్యి పెద్దది
విస్సన్న చెప్పింది వేదం
వీధిలో చెప్పుతో కొట్టి, ఇంట్లో కాళ్ళు పట్టుకున్నట్లు
వీపున కొట్టచ్చుగానీ, కడుపుమీద కొట్టరాదు
వీరభద్రపు పళ్ళెములాగా
వీలెరిగి మాట - కీలెరిగి వాత
వీసం యిచ్చి గంపెడు అడిగినట్లు
వీసంలో మానెడు తీసినట్లు
వృద్ధనారీ పతివ్రత
వృద్ధ వైద్యం - బాల జోస్యం
వృష్టికి ప్రమాణాలు - ఉత్తర, హస్త కార్తెలు
వెంకి పెండ్లి సుబ్బి చావుకొచ్చింది
వెంటపోయినా వెనుక పోరాదు
వెంట పోయైనా చూడాలి - వెంట వుండయినా చూడాలి
వెంపలి చెట్టుకు నిచ్చెన వేసినట్లు
వెక్కిరించబోయి వెల్లికిలా పడ్డట్లు
వెదకబోయిన తీగ కాలికి తగిలినట్లు
వెదకబోయిన తీర్థం ఎదురయినట్లు

వెధవముండ కాళ్ళకు మ్రొక్కితే నాలాగే వర్ధిల్లమని దీవించిందట
వెనక నొక్కుళ్ళైనా ముందు పనులున్నాయా అందిట
వెన్న అరచేతిలో పెట్టుకుంటే అడక్కుండానే కరుగుతుంది
వెన్న తిన్నవాడు వెళ్ళిపోతే చల్లత్రాగిన వాడ్ని కొట్టినట్లు
వెన్న పెడితే తినలేడు - వేలు పెడితే కొరకలేడు
వెన్ను ముదిరినట్లు
వెన్నెల వేళే విరహాలన్నట్లు
వెయ్యి అబద్ధాలు చెప్పయినా ఒక పెళ్ళి చేయాలి
వెయ్యి గుళ్ళ పూజారి
వెర్రి కుదిరింది - తలకు రోకలి చుట్టమన్నాడట
వెర్రివాడా వెర్రివాడా అంటే వెక్కెక్కి ఏడ్చాడట
వెర్రివాడి పెళ్ళాం వాడకంతటికీ లోకువ
వెర్రివాడి పెళ్ళాం వాడకంతటికీ మరదలు
వెర్రివాడి పెళ్ళాం వాడకల్లా వదినే
వెర్రివాడికి పెళ్ళిచేస్తే వేలెట్టి కెలికాడట
వెర్రివాని చేతి రాయిలాగా
వెర్రి వేయి విధాలన్నట్లు
వెల తక్కువ - ఫల మెక్కువ
వేటుకు వేటు - మాటకు మాట
వేడి నీళ్ళకు చన్నీళ్ళు తోడయినట్లు
వేడినీళ్ళకు ముందు, పంక్తి భోజనానికి వెనుక పోగూడదు
వేడుకకు వెల లేదు
వేలు మీద గోరు మొలిచింది వేరుపోదాం రారా మగడా! అన్నదట
వేలం వెర్రి - గొర్రెవాటు
వేలుకు వేలు ఎడమా?
వేలు చూసి అవలక్షణ మనిపించుకొన్నట్లు
వేలు చూపితే హస్తం మింగుతాడన్నట్లు
వేలు పెట్టేందుకు చోటిస్తే తల దూర్చినట్లు
వేలు వంక పెడితేగానీ వెన్న రాదు
వేలు వాచి రోలంతయితే, రోలు వాస్తే మరెంత కావాలి?
వేశ్య - వైశ్యుడు అబద్ధాల కోరులే
వేషాల కోసం దేశాల పాలయినట్లు
వేషాలమారికి వేవిళ్ళొస్తే, ఉన్నచోటు విడవను అన్నదట

వేషాలెన్ని వేసినా కూటి కోసమే
వేసిందే ఒక గంతు - దిగిందే ఒక బుడ్డ
వేసిందే ఒక గంతు - విరిగిందే ఒక కాలు
వేసిన వత్తికి - పోసిన చమురుకు సరి
వేసినట్టే వేస్తే వెర్రివాడైనా గెలుస్తాడు
వేసేది విషముష్ఠి విత్తనాలు - ఆశించేవి మధుర ఫలాలు
వైదీకి వైద్యంలో చచ్చినా ఒక్కటే బ్రతికినా ఒక్కటే
వైద్యం నేర్వనివాడూ - వానకి తడవనివాడూ వుండడు
వైద్యుడి పెళ్ళాంగూడా ముండ మోసేదే
వైద్యుడు రోగాలు కోరు - వైశ్యుడు కరువు కోరు
వైద్యుని భార్యకే భగంధర రోగము
వైద్యుని పేరు చెపితే రోగాలు పారిపోతాయా?
వైరాగ్యం ముదిరితే వారవనిత కూడా తల్లితో సమానం
వ్యవసాయం గుడ్డాడి చేతిరాయి
వ్యసనం ఏడూళ్ళ ప్రయాణం
వ్యాధికి రట్టు, సంసారానికి గుట్టు కావాలి
వ్యాధికి మందుకానీ విధికి మందా?
వ్యాపారం జోరుగా సాగుతోంది, రెండో బర్రెను అమ్మి డబ్బు పంపమన్నాడట
వ్యాస ప్రోక్తమా? పరాశర ప్రోక్తమా?
వ్రతం చెడ్డా ఫలం దక్కాలి
వ్రాత కరణమా? మేత కరణమా? అన్నట్లు
వ్రాత బలికోరును
వ్రాయగా వ్రాయగా కరణం - దగ్గగా దగ్గగా మరణం

—♦ శ ♦—

శంఖులో పోస్తేగానీ తీర్థం కాదు
శృంగారమంటే ఏ తీరో - ఏ విధమో చెప్పరా నా ముద్దుల ప్రియుడా అన్నదట
శృంగారానికి సమయం - సరసానికి సందర్భం అక్కరలేదన్నట్లు
శతకోటి దరిద్రాలకు అనంత కోటి ఉపాయాలు
శతకోటి లింగాల్లో నా బోడి లింగ మెక్కడ అన్నట్లు
శతమర్కటం పితలాటకం అన్నట్లు
శతాపరాధములకు సహస్ర దండనలు
శనగలుతిని చేయి కడుగుకొన్నట్లు

శనిపడితే ఏడేళ్ళు - నేను పడితే పధ్నాలుగేళ్ళు
శనిపీనుగు ఒంటరిగా పోదు
శని విరగడయితే చాలు అన్నట్లు
శనేశ్వరానికి నిద్రెక్కువ - దరిద్రానికి ఆకలెక్కువ
శల్యపరీక్ష చేసినట్లు
శల్య సారథ్యం లాగా
శవానికి చేసిన అలంకారం వలె
శాపాలకు చచ్చినవాడూ దీవెనలకు బ్రతికినవాడూ లేడు
శాస్త్రులవారింట పుట్టాను, సోమయాజుల వారింట మెట్టాను,
లవణమంటే దూడ రేణమని తెలీదా నాకు అన్నదట
శివరాత్రికి చింతాకంత చెమట
శివరాత్రికి శివ లింగాలంత మామిడికాయలు
శివరాత్రితో చలి శివ శివా అంటుంది
శివుడి ఆజ్ఞ లేనిదే చీమయినా కుట్టదు
శిష్యునికెక్కడ సందేహమో గురువుకీ అక్కడే అనుమానం
శుభం పలకరా పెళ్ళికొడకా అంటే పెళ్ళికూతురు ముండెక్కడన్నాడట
శుభస్య శీఘ్రం
శుష్క ప్రియాలు - శూన్య హస్తాలు
శూద్ర సంతర్పణ - బ్రాహ్మణ సేద్యం
శృంగారానికి సమయ సందర్భాలు అక్కరలేదన్నట్లు
శృంగారానికి సిగ్గూ - ముద్దుకు బుద్ధీ లేవన్నట్లు
శేరుకు సవాశేరు
శొంఠిలేని కషాయం ఉంటుందా?
శోభనం గదిలో తొక్కుడు బిళ్ళాట నేర్చుకున్నట్లు
శోభనం గదిలో సిగ్గు యౌవ్వనానికి ముప్పు
శోభనం నాటి ముచ్చట్లు లంఖణంనాడు గుర్తొచ్చినట్లు
శోభనాల వేళ - సురాలోక మార్గం అన్నట్లు
శోభనం రోజే శ్రీవారికి నడుం పట్టేసినట్లు
శ్మశాన వైరాగ్యం - ప్రసూతి వైరాగ్యం
శ్రాద్ధాని కంటులేదు - యజ్ఞానికి ఎంగిలిలేదు
శ్రావణంలో శనగల జోరు - భాద్రపదంలో బాధల పోరు
శ్రీరంగనీతులు చెపుతాం ఆచరించండి అన్నట్లు
శ్రీరామరక్ష నూరేళ్ళాయుష్షు

శ్రీరామరక్ష - సర్వ జగద్రక్ష
శ్రుతిమించి రాగాన పడినట్లు
శ్వాస వుండే వరకూ ఆశ ఉంటుంది

—♦ ష ♦—

షండుడికి రంభ దొరికితే ఏమవుతుంది?
షష్ఠిపూర్తినాడు పక్కింటావిడకి కన్నుకొట్టినట్లు

—♦ స ♦—

సంకటకాలే వేంకటరమణ అన్నట్లు
సంక్రాంతికి చంకలెత్తలేనంత చలి
సంక్రాంతి పండుగకు సంకెళ్ళలోనివారూ బయటకు వస్తారు
సంక్రాంతి సాలు కొకసారే
సంగీతము చేత బేర సారము లుడిగెన్
సంఘ భయం - పాప భయం
సంజయ రాయబారంలాగా
సంచిలాభం చిల్లు కూడదీసింది
సంతకు వెళ్ళొచ్చిన ముఖంలాగా
సంత మెరుగు సాని ఎరుగును
సంతలో కొడితే సాక్షులెవరు?
సంతానంకోసం సప్త సముద్రాల్లో స్నానం చేస్తే, ఉప్పునీరు తగిలి ఉన్నదికాస్తా ఊడిపోయిందట
సంతోషం సగం బలం
సంతోషానికి సాకు - ఆలోచనకు ఆకృతి లేదు
సందడిలో సడేమియా అన్నట్లు
సందడిలో సందడి - పనిలో పని
సందు దొరికితే చాలు మూడంకె వేస్తాడన్నట్లు
సందేహాలన్నీ దేహాలతో తీర్చుకున్నట్లు
సంపదలో మరుపులు - ఆపదలో అరుపులు
సంపదలో మరుపులు - ఆపదలో మ్రొక్కులు
సంపద, సాని రెండూ నిలకడగా వుండవు
సంపెంగల సంతలో ఒయ్యారాల విందులన్నట్లు
సంపాదన ఒకరిది - అనుభవం ఇంకొకరిది

సంసారం గుట్టు - జబ్బు రట్టు
సంసారం జానెడు - ఖర్చు బారెడు
సంసారం బాగాలేదని సన్యాసం పుచ్చుకుంటే బూడిద, బుర్రకాయ గాడిద బరువైనాయట
సంసారి తిరిగి, సన్యాసి తిరగక చెడతారు
సంసారి సైయ్ఁ - సన్యాసి సైయ్ఁ అన్నాడట ఆకలితో చచ్చే సన్యాసి
సంస్కారంలేని చదువు కాయగాయని చెట్టు
సకల గుణాభిరాముడు
సకల శాస్త్రాలు - నిలబడి మూత్రాలూ
సగం పెట్టి మేనత్త అన్నట్లు
సగం సాలె నేత, సగం మాలనేత
సత్యం చెప్పుల్లో కాళ్ళు పెడుతూంటే, అసత్యం ప్రపంచమంతా చుట్టి వస్తుంది
సత్యం నావద్ద దండిగా వుంది, చెప్పులు తేరా మగడా! నిప్పులో దూకుతా అందట
సత్రం కూటికి అయ్యగారి ఆజ్ఞా!
సత్రం భోజనం - మఠం నిద్ర
సన్నమో ముతకో సంతలో తేలిపోతుంది
సన్నసన్నగా కాపుతనం వచ్చింది - సన్న బియ్యం వండవే పెళ్ళామా అన్నాట్ట
సన్నెకల్లు దాస్తే పెళ్ళాగుతుందా?
సన్యాసం పుచ్చుకున్నా కావడి బరువు తప్పలేదు
సన్యాసికి దొంగల భయమేమి?
సన్యాసి పెళ్ళాం విధవా కాదు పునిస్త్రీ కాదు
సన్యాసి పెళ్ళికి జుట్టునుంచీ అరువే
సన్యాసీ సన్యాసీ రాసుకుంటే బూడిద రాలుతుంది
సన్యాసుల మధ్య కల్లుముంతలు మాయమైనట్లు
సభా పిరికిదానా! ఇంటిలో లేడని చెప్పవే అని అన్నాడట
సమయం తప్పితే కాళ్ళు - సమయం వస్తే రాళ్ళు
సమయానికి రానిది చంక నాకనా?
సముద్రం మధ్యన వున్నా మంచినీళ్ళు కరువే
సముద్రమైనా ఈదవచ్చు గానీ సంసారం ఈదలేరు
సముద్రంలో కాకి రెట్టలాగా
సముద్రంలో నీటి బొట్టులాగా
సముద్రంలో వానపడినట్లు
సముద్రానికి ఏతాము వేసినట్లు
సరదాకి సమర్తాడితే చాకలిది చీర, రవిక లాక్కున్నదట

సరసము విరసము కొరకే
సరసానికి వస్తావా సొగసుల మధురిమ చూపిస్తా అందిట
సరసానికి రారా మగడా అంటే మూడంకె వేస్తాడన్నట్లు
సరసానికైనా సమయం వుండాలి
సరాగాలకు సై అంటే తీగలా నన్ను చుట్టుకుని అందాలన్నిటినీ ఆరేసుకుంటా అందిట
సరిపడనివారు చచ్చినవారితో సమానం
సర్వేజనా స్సుఖినో భవన్తు
సవతులున్న ఇల్లు నరక సమానం
సవాశేరులో బోడి పరాచకమా?
సర్కారుకు చాటుగానూ, షావుకారికి ఎదురుగానూ వుండాలి
సహనం కంటే సముద్రం చిన్నది
సహనం ముందు లోకం గుప్పెడే
సహనం కలవాడికి ఎదురే లేదు
సహనముంటే పశ్చాత్తాపానికి చోటేలేదు
సాగితే రంకు - సాగకపోతే బొంకు
సాగితే సాగించుకోమన్నారు
సాగినమ్మ చాకలాడితో పోతే అదొక వ్రతమనుకొన్నారట
సాతాని జుట్టుకు, సన్నాసి పిలక్కు ముడివేసినట్లు
సాతాని పీకులాటలాగా
సానికి రంకులు నేర్పాలా?
సాని నీతి, సన్యాసి జాతి తెలియవు
సాము నేర్చినవానికే చావు గండం
సామెతలేని మాట - ఆమెత లేని ఇల్లు
సామెతల మాట - విందు వినోదాల పొందు
సాయిబు గడ్డంకాలి ఏడుస్తుంటే చుట్ట అంటించుకోను నిప్పు అడిగినట్లు
సాయిబు సంపాదన బూబు కుట్టుకూలికే సరి
సాలెవాడి భార్య సరి మీద పడింది
సాలెవాని ఎంగిలి ముప్పై కోట్ల దేవతలు మెచ్చారు
సాలెవానికీ కోతిపిల్లకూ తగులాటమైనట్లు
సాక్షికాళ్ళు పట్టుకోవడంకన్నా వాదికాళ్ళు పట్టుకోవడం మేలు
సింగారం చూడరా నా బంగారు మగడా అన్నట్లు
సిగ్గు చాటెడు - చెప్పులు మూటెడు
సిగ్గు చెడ్డా ఫలితం దక్కాలి

సిగ్గు మొగ్గ వేస్తే శృంగారం - మొగ్గ సిగ్గు విడిస్తే మందారం అన్నట్లు
సిగ్గు సుకుమారమైంది
సిగ్గుల పరిధికి అంతం - అందాల రక్తికి ఆరంభం పడకటింటిపడకే అన్నట్లు
సిగ్గులేని ముఖానికి చిరునవ్వే అలంకారం
సిగ్గు విడిస్తే చింతెందుకు?
సిగ్గు విడిస్తే శ్రీరంగం అన్నట్లు
సిగ్గే స్త్రీకి అలంకారం
సిరికొద్దీ చిన్నెలు - మగనికొద్దీ వన్నెలు
సిరిపోయినా చిన్నెలు పోలేదు
సిరిమల్లె పూలెట్టి గదిలో కొస్తే సిగ్గెంతో కొలవాల్సిందే అన్నాడట
సిరిరా మోకాలొడ్డు వారుంటారా?
సీత పుట్టుక లంకకు చేటు
సీతాపతీ! నీకు చాపేగతి
సుందరాంగి చూపుకన్నా సోకు లేదన్నట్లు
సుఖం మరిగినమ్మకు మొగుడి కష్టమేం తెలుస్తుంది?
సుఖం మరిగిన దాసరి పదం మరిచాడట
సుతారం - సువ్వారం బొగ్గులు గానూ
సుతులు లేనివారికి గతులు లేవు
సున్నం కొడితేగానీ శుద్ధిగాదు
సున్నకి సున్న - హళ్ళికి హళ్ళి
సుపుత్రా కొంప పీకరా!
సుబ్బలక్ష్మి మొగుడు సుందరాంగుడు - అమ్మణ్ణి మొగుడు అనాకారుడు అన్నట్లు
సూడిద బూడిదపాలు - ఇల్లాలు యితరుల పాలు
సూదిని తీసుకెళ్ళి దూలానికి గ్రుచ్చినట్లు
సూది పోయిందని సోదెకు వెడితే పాతరంకులు బయట పడ్డాయట
సూది గొంతు - బాన కడుపు
సూదిలా వచ్చి పలుగులా తయారైనట్లు
సూర్యుని మీద ఉమ్మేస్తే నీ ముఖానే పడుతుంది
సూర్యుని ముందు దివిటీలాగా
సూక్ష్మంలో మోక్షం అన్నట్లు
సృష్టి రహస్యం శోభనం గదిలో తెలిసినట్లు
సెగ లేనిదే పొగరాదు
సెట్టిగారి బ్రతుకు చచ్చిన తరువాత తెలుస్తుంది

సెట్టి విసెడు - లింగం మణుగు
సేవలు పూజ్యం - మాటలు బహుళం
సైంధవుడిలాగా అడ్డుపడినట్లు
సొంతానికి ఏనుగు - ఉమ్మడికి పీనుగు
సొగసుల తాయిలం పెదాలతో అందించినట్లు
సొగసుల నైవేద్యం - పెదవుల తాంబూలం
సొమ్ము పోయేటప్పుడు, దెబ్బ తగిలినప్పుడూ మతి ఉండదు
సొమ్మొక చోట - అనుమాన మొకచోట
సొమ్మొకడిది - సోకొకడిది
సొమ్ము సొమ్ముగా వుండాలి - బిడ్డలు గుండ్రాళ్ళలాగా వుండాలి
సొమ్మేమి సాక్ష్యం - మనిషేమి పావనం?
సోకుమొక్కు సందకాడ తీర్చుమన్నట్లు
సోమరి సమాజానికి బరువు
సోమరికి షోకులెక్కువ
సోయగాల విందుకు వేళాపాళాలేదు రమ్మందట
సౌందర్యం నశ్వరం - సౌశీల్యం శాశ్వతం
స్త్రీ చిత్తం - పురుషుడి భాగ్యం
స్థాన బలిమి కాని తన బలిమి కాదు
స్నానానికి ముందుండకూడదు, సంభావనకు వెనకుండకూడదు
స్వకార్య ధురంధరుడు - స్వామికార్య వంచకుడు
స్వకుచ మర్దనం
స్వగృహే పూర్ణమాచారం
స్వయంరాజా - స్వయం మంత్రీ
స్వర్గానికి పోయినా సవతి పోరు తప్పలేదన్నట్లు
స్వర్గారోహణపర్వం చదువుతున్నట్లు
స్వాతి కురిస్తే చట్రాయికూడా పండుతుంది
స్వాతి కురిస్తే భీతి
స్వాతి కురిస్తే మూడు కార్తెలు కురుస్తాయి
స్వాతివాన ముత్యపువాన
స్వాతివానకు సముద్రాలు నిండుతాయి
స్వాతీ నేను జరుపుకు వస్తాను, విశాఖా నీవు విసురుకురా!
స్వామికార్యం, స్వకార్యం కలిసి వచ్చినట్లు

—♦ ష ♦—

షష్టినాడు చాకలివాడైనా ప్రయాణం చేయడు
హంగామాల పెళ్ళాం - ఆర్భాటాల మొగుడు
హంస నడకలు రాకపోయే - ఉన్న నడకలు మరిచిపోయే
హద్దుల్లో వుంటేనే ముద్దూ ముచ్చటా
హద్దుల్లో వుంటేనే ఆడది - హద్దు దాటితే గాడిద
హనుమంతుని ముందు కుప్పిగంతులా?
హరిదాసుకందరూ తనవారే
హరిశ్చంద్రుని నోట అబద్ధం రాదు - నా నోట నిజం రాదు
హరిశ్చంద్రునికి వారసుడన్నట్లు
హస్త ఆదివారం వస్తే చచ్చేటంత వాన
హస్తకు ఆదిపంట - చిత్తకు చివరి పంట
హస్తకు ఆరుపాళ్ళు - చిత్తకు మూడుపాళ్ళు
హస్త, చిత్తలు వరుపయితే అందరి సేద్యం ఒక్కటే
హస్తలో అడ్డెడు చల్లేకంటే చిత్తలో చిటికెడు చల్లటం మేలు
హస్తలో ఆకులాడితే చిత్తలో చినుకు పడదు
హస్తలో చల్లితే హస్తంలోకి రావు
హాజరు జవాబు - అదే పోతే
హాస్యగానికి తేలు కుట్టినట్లు
హీనకాంతి దీపం యింటికి చేటు - మొగమాటపు పెళ్ళాం మొగుడికి చేటు
హేతువు లేకుండా తీతువు కూయదు
హేమా హేమీల్లాగా
హేమా హేమీలు ఏట్లో కొట్టుకుపోతుంటే, నక్క పాటిరేవడిగిందట

—♦ క్ష ♦—

క్షణం చిత్తం - క్షణం మాయ
క్షవర కళ్యాణంలాగా
క్షణం తీరిక లేదు - దమ్మిడీ ఆదా లేదు
క్షామానికి జొన్న - వర్షానికి వరి పండుతాయి
క్షేత్రమెరిగి విత్తనం వేయాలి
క్షేమంగా పోయి లాభంగా రా!
క్షేమం కోరితే క్షామం లేదు
క్షేమ సమాచారాలడిగినట్లు

జాతీయములు

—♦ అ ♦—

అక్కన్న మాదన్నలు
అక్షింతలు
అగస్త్య భ్రాత
అగస్త్య మంత్రం
అగ్ర తాంబూలం
అంకురార్పణం
అంగారక జపం
అచ్చుబోసిన ఆంబోతు
అజగరోపవాసం
అజాగళస్తనం
అజాయుద్ధం
అడకత్తెర / అడకొత్తు
అడుగులకు మడుగులు
అతలాకుతలం
అతిపరిచయం
అతిరథ మహారథులు
అత్తరు సాహెబు
అద్దంలో ముడుపు
అద్వైతం
అనంతశయనం
అందెవేసిన చేయి
అన్నదీక్ష - అక్షరదీక్ష
అన్నమో రామచంద్రా!
అప్పారావు హర్కారాలు
అభావ ప్రత్యామ్నాయం
అభావవిరక్తి
అమావాస్య మరణం
అమీతుమీ
అంజాజీపేట ఆముదం

అయితంపూడి ఉద్యోగం
అయిదు పది
అయోధ్య, సయోధ్య
అరణ్యరోదనం
అరవ ఏకాంతం
అరవ ఏడుపు
అరవ గోల
అరవ చాకిరి
అరుంధతీ దర్శనం
అర్క వివాహం
అలంకరణ విద్యార్థి
అలంకృతశిరచ్ఛేదం
అలాత పిశాచం
అవటకచ్ఛపం
అవినాభావం
అశ్వత్థ ప్రదక్షిణం
అష్టావక్రుడు
అహినకులికం
అసిధారావ్రతం

—♦ ఆ ♦—

ఆకాశరామన్న
ఆటవిడుపు
ఆత్మారాముడు
ఆముదపాకు
ఆముదపు చెట్టు
ఆముదాలు
ఆరుద్ర వాన
ఆర్బుత్‌నాట్ క్షౌరం
ఆవంలో రాగిముంత
ఆశ్లేష వాన
ఆషాఢ భూతి
ఆషామాషీ (కబుర్లు)

ఆసులో కండె

—♦ ఇ ♦—

ఇక్ష్వాకుల బారసాల

ఇంగువ కట్టిన గుడ్డ

ఇత్యపులు

ఇనుపకచ్చడాలు

ఇల్లో నారాయణమ్మ

ఇసక తక్కెడ, పేడ తక్కెడ

ఇసక పాతర

—♦ ఈ ♦—

ఈశ్వరవేరు

—♦ ఉ ♦—

ఉంగరాలచేయి

ఉట్టిలోగుమ్మడికాయ

ఉడతలు పట్టేవాడు

ఉడుంపట్టు

ఉత్తరాషాఢ పూర్వాషాఢ

ఉత్తడుజ్జులు

ఉత్సవవిగ్రహం

ఉద్యోగ రాఘవుడు

ఉప్పుతో తొమ్మిది

ఉప్పు పిరికి

ఉమ్మయ జగ్గాయలు

ఉవాచ

—♦ ఋ ♦—

ఋష్యశృంగుడు

—♦ ఎ ♦—

ఎండగట్టు

ఎంబెన్న
ఎదురుచుక్క
ఎదురుపెట్టి చదరంగ మాడటం
ఎనిమిదో అట్ఠం
ఎమ్డైన్
ఎలుగు తంటసం
ఎల్లమ్మ

—♦ ఏ ♦—

ఏటావలి గిలిగింతలు
ఏడుకట్ల సవారీ
ఏనుగుదాహం
ఏనుగుపాడి
ఏలేశ్వరోపాధ్యాయుడు

—♦ ఒ ♦—

ఒజ్జల పుచ్చకాయ
ఒంటికంటి రామలింగం
ఒంటుపక్క సున్న
ఒంటెద్దు పోకడ

—♦ ఓ ♦—

ఓమను

—♦ క ♦—

కంచంత కాపరం
కంచిగరుడ సేవ
కంచిమేక
కట్టు బానిస
కత్తిమీద సాము
కత్తుల బోను
కథల కామరాజు
కందవిత్తు

కందాలరాజు
కన్నాకు
కప్పగంతుల
కంబళ పురోరీషం
కంభం చెరువు
కరటక దమనకులు
కరణం దస్త్రం
కరతలామలకం
కరెళ్ళ కామక్క
కలగూర గంప
కవలవాడి తలనొప్పి
కళ్ళన్న
కాకదంత పరీక్ష
కాకతాళీయం
కాటికాపరి యేడ్పు
కామారపు జీడి
కాలనేమి జపం
కాలుగాలిన పిల్లి
కావేరిగుర్రం
కీలుబొమ్మ
కుంభకోణం
కుక్క బలుపు
కుక్క చావు
కుక్క తోక
కుచేలుడు
కుటుంబరావు
కుండమార్పిడి
కుండల్లో గుర్రాలు
కుండోదరుడు
కూనలమ్మ పదాలు
కూపస్థమండూకం
కూరగాయ కవి(త)
కృత్యాదవస్థ

కెరటాల కరణం
కేతిగాడు
కొంగుబంగారం
కొంగుముడి
కొండ తిమ్మిరి
కొండవీటి చేంతాడు
కొండుభట్లు / పెద్దిభట్లు
కోటికి పడగెత్తటం
కోడిగుడ్డు తంటసం

—♦ ఖ ♦—

ఖండవల్లి మడుగు

—♦ గ ♦—

గంగాభాగీరథీ సమానురాలు
గచ్చుపొద
గజకచ్ఛపాలు
గజగర్భం - గాంధారిగర్భం
గజ్జెలగుర్రం
గణపతి పూజ
గణానాం త్వా చేయు
గణికా శ్రాద్ధం
గంట వాయించు
గండగత్తెర (పని)
గండభేరుండం
గతజల సేతుబంధం
గన్నిలాయి
గంపశ్రాద్ధం
గర్భం
గాజుల మల్లారం
గాడిద గత్తర
గాడిద గుడ్డు
గాడిదపిల్ల కోమలం

గానుగెద్దు

గుగ్గిళ్ళ వ్యాపారం

గుడ్డి గుర్రం

గుడ్లగూబ

గుంట ఓనమాలు

గుంట బెట్టు

గుర్రం చెవులు కడగటం

గువ్వకుత్తుక

గొడారి బేరం

గొడ్రాలు, గొడ్డుమోతు

గొంతుసన్నం గోవిందరాజులు

గొంతులో (పచ్చి) వెలక్కాయ

గొంతెమ్మ కోరిక

గోడచేర్పు

గోముఖ వ్యాఘ్రం

గోరోజనం

గోవత్సం

గోవింద కొట్టటం

గౌతముడి గోవు

గౌరీ కల్యాణం

గ్రంథసాంగుడు

—♦ ఘ ♦—

ఘటశ్రాద్ధం

ఘటకుటీ ప్రభాతం

ఘుణాక్షరం

ఘోటక బ్రహ్మచర్యం

—♦ చ ♦—

చండామార్కులు

చండి

చందమామ ఘుటిక

చకార గుడులు

చంకదుడ్డు శరణార్థి
చతుర్ముఖ పారాయణం
చర్వితచర్వణం
చాంద్రాయణ(వ్రత)ం
చిదంబర రహస్యం
చిల్లర శ్రీమహాలక్ష్మి
చీకటి మడి
చీము పట్టినవాడు
చుక్కవాలు
చుక్కెదురు
చుట్టాల సురభి
చూపులగుర్రం
చేటభారతం
చేతిచమురు భాగవతం

—♦ జ ♦—

జమాబందీ సిరాబుడ్డీ
జైనుడి చేతిలో పేను
జోడుగుర్రాల స్వారీ

—♦ డ ♦—

డోకిపర్రు కాపురం

—♦ త ♦—

తంజావూరి సత్రం
తథాస్తు దేవతలు
తద్దినం నాటి జంధ్యం
తద్దినం పెట్టేవాడి తమ్ముడు
తలారి పగ
తాతాచార్యులవారి ముద్ర
తాపత్రయం
తామరతంపర
తాళం పట్టటం

తాళాధ్యాయం

తిక్క శంకరయ్య

తిత్తిగాడు

తిమ్మరాజు - పోతురాజు

తిరుపతి క్షౌరం

తిలతండులాలు

తిలోదకాలు

తీతువు పిట్ట రాయబారం

తీర్థకాకం

తుని తగవు

తూర్పారబట్టు

తృతీయ హస్తం

తృతీయ ప్రకృతి

తెగితే లింగడు రాయి

తెరచి రాజు

తెల్లగుర్రం కొలువు

తేరగుర్రం

తేరసొమ్ము

తోకపద్యం

తోలుబొమ్మలాట

త్రిశంకుస్వర్గం

త్వాష్ట్రం

—♦ ద ♦—

దత్తపుత్రశోకం

దంపతి కలహం

దరిద్రనారాయణుడు

దశమగ్రహం

దారినబోయే దానయ్య

దింపుడు కళ్ళం ఆశ

దుక్కిటెద్దు

దేవతా వస్త్రాలు

దోమాడ కరణం

దోస తిన్న కడుపు
దోసతోట
దౌర్భాగ్యదామోదరుడు
ద్రావిడ ప్రాణాయామం
ద్వితీయ బాల్యం

—♦ ధ ♦—

ధనియాల జాతి
ధర్మకన్నం
ధర్మవడ్డీ

—♦ న ♦—

నకరాలు పోవడం
నకార ప్రయోగం
నక్కను తొక్కటం
నక్షత్రకుడు
నంగనాచి తుంగబుర్ర
నమ శ్శమనాయ
నలభీమపాకం
నలభై
నలుగురితో నారాయణ
నల్లమేక తప్పు
నల్లేరుపై బండి
నాగవల్లి నిష్ఠురం
నాగులేటు నీళ్ళు
నాంచారమ్మ
నాపసన్నాసి
నాపసాని
నాభిలో పురుగు
నారాయణ జపం
నారాయణ మంత్రం
నారాయణాస్త్రం
నాలుగాకులు

నాలుగు కాయలు

నిక్షేపరాయడు

నిప్పులాంటి మనిషి

నిమ్మకాయ వాటం

నిమ్మగడ్డ భానుమూర్తి

నిర్ధూమధామం

నీటిమీద రాత

నీటిమూట

నీలిబేరం

నూజివీడు జమీందారీ

నూటికి సర్దారు

నూతిలోపడ్డ గొర్రె

నెల్లూరి నెరజాణ

నేతి బీరకాయ

—♦ ప ♦—

పంచాగ్ని మధ్యం

పయోముఖ విషకుంభం

పరంధామయ్య

పరమానందయ్య శిష్యులు

పరశురామక్షేత్రం

పరశురామప్రీతి

పాకాల దున్న

పాడూరి సంత

పాండవ బీడు

పాతాళప్రశ్న

పానకాలరాయుడు

పాముకాళ్ళు

పాము పొట్ట

పాలి భారతం - ఆలి రామాయణం

పాలెపు వెంకన్న పెంపకం

పింగళాజపం

పిడిగంట (భీమ) లింగయ్య

పిపిలికా మార్గం

పిల్లినడక

పిల్లిశీలం

పిష్టపేషణం

పీనుగమీది పీతిరిగడ్డ

పుక్కిటి పురాణం

పుంగనూరు సంస్థానం

పుట్టి మునగటం

పురాణ వైరాగ్యం

పులికాపు

పులినాకినవాడు

పులినోటి కండ

పూచిన తంగేడు

పూల రంగడు

పెట్టు శాస్త్రి, పుట్టు శాస్త్రి

పెదాలవలపాటి బేరం

పెదగంగ ఉదకం

పెదబావగారి లెక్క

పెదరావూరు ఖాతా

పెద్దపులి చూపు

పెద్దపులి పాలు

పెన్నేరు గడ్డ

పెళ్ళి నడకలు

పేగు మెలిక

పేదరాశి పెద్దమ్మ

పేరిగాడిరాజ్యం

పేరిగాడిసంగీతం

పైన పటారం

పైలా పచ్చీస్

పొయ్యిలో పిల్లి

పొరుగూరి సేద్యం

ప్రసూతి వైరాగ్యం

—♦ బ ♦—

బకబంధనం

బంగనపల్లి నవాబు

బంగారక్క

బంగారు కాళ్ళయ్య

బంతిలో వలపక్షం

బాదర బందీ

బాదరాయణ సంబంధం

బాదరాయణుడు

బిభీషికలు

బీరకాయ పీచు

బూచి(గాడు)

బెల్లం కొట్టిన రాయి

బేగీరావు టపా

బేవార్సు

బొబ్బిలి చిల్లపెంకులు

బొమ్మలాట రామాయణం

బోళా శంకరుడు

బ్రహ్మకాయ

బ్రహ్మచెముడు

బ్రహ్మబంధువు

బ్రహ్మముడి

బ్రహ్మరథం

బ్రహ్మరాత

బ్రహ్మవిద్య

బ్రహ్మహత్య

బ్రహ్మాండం

—♦ భ ♦—

భగీరథ ప్రయత్నం

భరతం పట్టటం

భరతవాక్యం

భల్లూకపట్టు

భ్రమరకీటం

—♦ మ ♦—

మకార పంచకం
మచ్చు నాలుక
మధ్వవైష్ణవం
మరు మరీచిక
మర్కటముష్టి
మర్యాదరామన్న
మర్రిచెట్టి
మాఘమాసపు వాన
మాధవ కబళం
మాంధాతకాలం
మామిడికింది సోమరి
మార్జాల దాంపత్యం
మిట్ట పెత్తనం
మిడతంభొట్లు
మింతిదీపం
ముకుర దీక్ష
ముగ్గులోకి దింపటం
మునిపల్లె వినాయకుడు
మూడు - ఆరు
మూడో కన్ను
మూడోకాలు
మేకపోతు గాంభీర్యం
మేడికాయ బోనం
మేనమామ పోలిక
మేషపుచ్ఛం
మొగలిపొద
మొసలి కన్నీళ్ళు
మోచేతి బెల్లం

—♦ య ♦—

యంబ్రహ్మ
యాతాం తర్పణం

యుగంధరుడు

—♦ ర ♦—

రామదండు రామబాణం
రామరాజ్యం
రామలింగడి పిల్లి
రామాయ స్వస్తి
రావణ కాష్ఠం
రుద్రాక్షపిల్లి
రెట్టమతం
రెంటికీ చెడ్డ రేవడు
రెండు నాలుకలు
రేచుక్క పగటిచుక్క
రేవతి వర్షం
రోకటిపాట

—♦ ల ♦—

లకోటాప్రశ్న
లక్క గేదె
లంకమేత
లంకెబిందెలు
లంగూడి
లింగపోటు
లింగంమీది ఎలుక
లుబ్ధావధానులు
లొట్టా భట్టీయం

—♦ వ ♦—

వంటింటి కుందేలు
వకార పంచకం
వట్టిగొడ్డు తాకట్టు
వల్లకాట్లో రామనాథయ్య
వశిష్ఠ వాక్యం

విడుపు శృంగారం, ముడుపు శృంగారం
విద్దికంచి రామాయణం
విస్సన్న
వృద్ధవైద్యం
వెన్ను చలవ
వెంబడి లేని సేద్యం
వేలంవెర్రి
వ్యాసఘట్టం
వ్యాసప్రోక్తం

—♦ శ ♦—

శకారుడు
శనివారపుజడి
శశవిషాణం
శషభిషలు
శాఖాచంక్రమణం
శుద్ధబుద్ధావతారం
శ్మశానవైరాగ్యం
శ్రావణభాద్రపదాలు
శ్రీరంగం రోకలి
శ్రీరంగనీతులు
శ్రీవత్సగోత్రంవారి సింహం
శ్రీవారు, శ్రీమతి

—♦ ష ♦—

షష్ఠాష్టకం

—♦ స ♦—

సత్యహరిశ్చంద్రుడు
సంతాన గోపాలుడు
సన్యాసి పళ్ళు
సప్తమీ విభక్తి
సంపతి కుంటు

సంపాతి జటాయువులు

సర్వం జగన్నాథం

సర్వభక్షకుడు

సర్వమంగళం

ససేమిరా

సారస్యపుతాడు

సింగడుబూరడు

సింగన్న ప్రయాణం

సింగరాజు లింగరాజు

సింగినాదం - జీలకర్ర

సిడిపోతు

సుగ్రీవాజ్ఞ

సుందోపసుందులు

సుబ్బారాయుడు

సుబ్బారావు

సొరకాయ కోత

స్తన - శల్య పరీక్ష

స్థాలీపులాకం

స్థూలారుంధతి

స్నానం

స్వయంపాకం

—♦ హ ♦—

హంసపాకం

హంసపాదు

హరిదాసు, ఉల్లిపాయ

హేమాహేమీలు

——♦——♦——